V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

శనివారం
08-02-2025

సంపుటి : 01 | సంచిక : 277 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ
CMD



## కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసులు

- 16 మంది ఆప్ అభ్యర్థులను కొనుగోలు చేసేందుకు.. బీజేపీ ఆఫర్ చేసిందన్న కేజ్రీవాల్
- ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు
- ఫలితాలకు ముందు దేశ రాజధానిలో హైడ్రామా!

**ఢిల్లీ:** దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ముందు నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీజేపీ ఎరవేస్తోందని కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై విచారణ చేపట్టాలని లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు. దీంతో తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ బృందం ఆప్ అధినేతకు లీగల్ నోటీసు పంపించింది. ఈ ఆరోపణలకు సంబంధించి ఆధారాలు చూపాలని అందులో పేర్కొంది. ఎన్నికల ఫలితాలకు ముందు రోజే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. పార్టీ మారేందుకు 16 మంది ఆప్ అభ్యర్థులకు బీజేపీ లంచాలు ఇవ్వజూపిందంటూ కేజ్రీవాల్ ఎక్స్‌లో చేసిన పోస్టును ప్రస్తావిస్తూ.. ఆ ట్వీట్ చేసింది మీరేనా? అని నిర్ధరించాలని ఏసీబీ పేర్కొంది. ఆ ఆరోపణలకు సంబంధించి పూర్తి సమాచారం ఇవ్వాలని కోరింది. ఫోన్ కాల్ అందుకున్న మిగతా2లో...

## పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నిర్ణయాలు

- ద్వితీయ.. తృతీయ శ్రేణి నగరాలకు పరిశ్రమలు విస్తరించాలి
- తెలంగాణలో డ్రోన్ టెక్నాలజీ విస్తరణకు ముందుకొస్తున్న పలు సంస్థలు
- మంత్రి శ్రీధర్‌బాబు



2

# తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

## మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం

- ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం
- సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం
- అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం
- కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు
- లెక్కలతో సహా చూశాక బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అసెంబ్లీలో అంగీకరించారు
- నాకు రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదు
- పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం
- ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు
- ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:**

తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలో తీసివేతలు,కూడికలపై అధిష్ఠానానిదే తుది నిర్ణయమని,.నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదని స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారం అక్కడ మీడియాతో చిట్‌చాట్ నిర్వహించి పలు అంశాలపై మాట్లాడారు. ప్రతిపక్ష నేతల కేసుల విషయంలో చట్ట ప్రకారం ముందుకు వెళతామని అన్నారు. తనకు ఉన్న అవకాశం మేరకు అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నానని చెప్పారు. కులగణన ఆశామాషీగా చేసింది కాదు.. ఎంతో పకడ్బందీగా చేశామన్నారు ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని మిగతా2లో...

## ప్రధాని ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

- ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో 12, 13 తేదీల్లో అమెరికాలో పర్యటించనున్న మోడీ
- వెల్లడించిన కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ



2

## అయోధ్య రాముడి దర్శన సమయంలో స్వల్ప మార్పులు!

- ఇకపై ఉదయం 6గంటల నుంచే బాల రాముడి దర్శనం
- శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం



2

## ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?

### ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

- దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలి
- అసలు కులగణన జరిపిన విధానమే సరిగా లేదు
- కాంగ్రెస్ పై కిషన్ రెడ్డి ఫైర్.. ఢిల్లీలో మీడియాతో కిషన్‌రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని ఏ చట్టంలో ఉందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ముస్లింలను బీసీల్లో ఎలా కలుపుతారని నిలదీశారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. దీనిపై రాహుల్‌గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇవాళ ఢిల్లీలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అసలు కులగణన జరిపిన విధానమే సరిగా లేదని, 50 శాతం ఇళ్లకు సర్వే సిబ్బంది వెళ్లనేలేదని ఆరోపించారు. తెలంగాణలో కులగణన పేరుతో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరపాటు చర్య వల్ల బీసీల సంఖ్య తగ్గిందన్నారు. ఇది చాలా విచారకరం అని చెప్పారు. తూతూమంత్రంగా సర్వే చేశారని విమర్శించారు. ఈ సర్వేపై అనేక బీసీ సంఘాలు అభ్యంతరం మిగతా2లో...

## మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**మీ సేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాలశాఖ**



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించాలని మీ సేవ కమిషనర్‌ను పౌరసరఫరాలశాఖ కోరింది. రేషన్ కార్డుల మిగతా2లో...

## టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు


- మంత్రులకు ర్యాంకులు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాలి
- ఏపీ సీఎం చంద్రబాబు



**విశ్వంభర, అమరావతి:** ప్రజలు చరిత్రాత్మక తీర్పుతో గెలిపించారని.. వారి ఆశలు, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు నుంచే ప్రయత్నిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని చెప్పారు. టీమ్ వర్క్‌గా పనిచేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమనే విషయాన్ని తాను విశ్వసిస్తానన్నారు. మంత్రులకు ర్యాంకుల కేటాయింపు ఎవరినీ తక్కువ చేయడానికి కాదని పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. ''పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి

## అంతేగా!






## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 93 | ₹ 115 |
| **స్కిన్** | **స్కిన్ లెస్** |
| ₹ 167 | ₹ 190 |



## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

- ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ నుంచి ప్రత్యేక ఆహ్వానం
- ఐబీసీ 2025 సదస్సులో ప్రసంగించాలని విజ్ఞప్తి

**విశ్వంభర, హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరోసారి అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ప్రతిష్ఠాత్మక మిగతా2లో...

## నిర్ణయం నుంచి నివేదిక వరకు కుల గణనలో పారదర్శకత

- తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక మార్గదర్శకంగా ఉండే విధంగా సర్వే
- సమగ్రంగా అంకెలు వచ్చాయి.. 56% బీసీల లెక్క తేలింది
- కుల సర్వే పై సమాచారం ఇవ్వనివారు.. ఏం హక్కుందని మాట్లాడుతున్నారు
- రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకున్న బీజేపీకి బలహీన వర్గాల గురించి మాట్లాడే అర్హత లేదు
- మంత్రి పొన్నం ప్రభాకర్

2



## ఈనెల 10న చర్చలకు రావాలి

తెలంగాణలో ఆర్టీసీ కార్మికులను చర్చలకు ఆహ్వానించిన ప్రభుత్వం

ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు

2

## మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

**మొదటిపేజీ తరువాయి**

మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది.

## ప్రధాని ఫ్రాన్స్, అమెరికా పర్యటన షెడ్యూల్ ఖరారు

**ఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోడీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించనున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

## అయోధ్య రాముడి దర్శన సమయంలో స్వల్ప మార్పులు!

**అయోధ్య:** అయోధ్యలోని రామ మందిరానికి భక్తుల తాకిడి భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు కీలక నిర్ణయం తీసుకుంది. బాల రాముడి ఆలయ దర్శనం వేళల్లో స్వల్ప మార్పు చేసింది. ఇకపై ఉదయం 6గంటల నుంచే భక్తులకు బాల రాముడి దర్శన భాగ్యాన్ని కల్పించనున్నారు. ప్రస్తుతం ఉదయం 7గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తుండగా.. దీన్ని గంట ముందుకు జరపడం ద్వారా ఇక నుంచి ప్రతిరోజు ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గటల వరకు భక్తులను అనుమతిస్తారు. తెల్లవారుజామున 4గంటలకు మంగళ హారతి (మేలుకొలుపు హారతి) ఇచ్చి.. ఆ తర్వాత కాసేపు ద్వారాలు మూసివేస్తారు. ప్రజల కోసం ఆలయాన్ని తెరిచేందుకు గుర్తుగా ఉదయం 6గంటలకు శ్రింగార్ హారతి ఇస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు 'రాజ్‌భోగ్' నైవేద్య సమర్పణ ఉంటుంది. ఆ సమయంలోనూ భక్తులను దర్శనానికి అనుమతించాలని నిర్ణయించారు. అలాగే, సాయంత్రం 7గంటలకు సంధ్యా హారతి ఇస్తారు. ఈ సమయంలో ఆలయ ద్వారాలు 15 నిమిషాల పాటు మూసివేసి తిరిగి భక్తుల దర్శనార్థం తెరుస్తారు. అలాగే, ప్రస్తుతం రాత్రి 9.30 గంటలకు ఇచ్చే శయన హారతిని ఇకపై రాత్రి 10 గంటలకు నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆలయ తలుపులు మూసివేస్తారు. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఈ మార్పులు చేసినట్లు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు తెలిపింది. మరోవైపు, జనవరి 26 నుంచి వసంత పంచమి (ఫిబ్రవరి 3)వరకు కోటి మందికి పైగా భక్తులు అయోధ్య నగరాన్ని సందర్శించారని.. ఇదో సరికొత్త రికార్డు అని ఇటీవల యూపీ ప్రభుత్వం పేర్కొంది. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహా కుంభమేళాకు ప్రపంచ నలుమూలల నుంచి తరలి వస్తోన్న భక్తులు.. అక్కడి నుంచి అయోధ్య రాముడిని దర్శించుకొనేందుకు వెళ్తుండటంతో రద్దీ పెరుగుతున్న విషయం తెలిసిందే.

## ముస్లింలను బీసీల్లో ఎలా చేరుస్తారు?

**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.

**ఈ విధానం దేశంలో ఎక్కడా లేదు..**

తెలంగాణలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్.. ముస్లిం బీసీ, హిందూ బీసీలు అని కొత్త పాలసీ తెచ్చిందని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి విధానం దేశంలో మరెక్కడా లేదని స్పష్టంచేశారు. ప్రజలను కులం, మతం పేరుతో విభజించడం కాంగ్రెస్ పార్టీకి, రాహుల్‌గాంధీకి అలవాటేనని దుయ్యబట్టారు. తమకు న్యాయం కావాలని ఓ వైపు బీసీలు కొట్లాడుతుంటే ముస్లింలను తీసుకొచ్చి బీసీల్లో కలపడం ద్వారా వారికి కాంగ్రెస్ పార్టీ మరింత అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఇది పూర్తిగా బీసీ వ్యతిరేక విధానం అని తేల్చి చెప్పారు.

## కేటీఆర్‌కు అరుదైన గౌరవం

**మొదటిపేజీ తరువాయి**

నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ నుంచి కేటీఆర్‌కు ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఏప్రిల్ 19న జరిగే ఐబీసీ 2025 సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించాలని విజ్ఞప్తి చేసింది. గత ప్రభుత్వంలో కేటీఆర్ తెలంగాణకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా పని చేసినపుడు దిగ్గజ కంపెనీల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో పదేళ్లలో చేసిన కృషి అద్భుతమని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఈ సందర్భంగా కొనియాడింది. హైదరాబాద్(Hyderabad) ను యువతకు ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దారని ప్రశంసించింది. తెలంగాణ పదేళ్ల పారిశ్రామిక ప్రగతి ప్రస్థానం స్ఫూర్తిదాయకమని అభినందనలు తెలిపింది.

## రాంగోపాల్‌వర్మను 9 గంటలపాటు ప్రశ్నించిన పోలీసులు

**విశ్వంభర, ఒంగోలు:** తన సినిమా ప్రచారం కోసం చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి.. ఫొటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ను ప్రకాశం పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఒంగోలు రూరల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఆర్జీవీని.. సీఐ శ్రీకాంత్ బాబు 9 గంటల పాటు విచారించారు.సోషల్ మీడియాలో చంద్రబాబు, లోకేశ్, పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసి, మార్ఫింగ్ ఫోటోలు పెట్టడానికి కారణమేంటి? దీని వెనుక ఎవరున్నారు? ఎవరు సహకరించారు? వంటి విషయాలతో పాటు.. వ్యూహం సినిమా ఫైబర్ నెట్ లో ప్రసారం అనంతరం దాదాపు రూ.2కోట్లు రాయల్టీ పొందడంపై కూడా ప్రశ్నించినట్టు సమాచారం.

**10న విచారణకు రావాలని ఆర్జీవీకి సీఐడీ నోటీసులు**

ఒంగోలు వచ్చిన ఆర్జీవీకి సీఐడీ పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈనెల 10న గుంటూరు సీఐడీ కార్యాలయానికి రావాలని నోటీసులో పేర్కొన్నారు. కులాలను రెచ్చగొట్టే విధంగా ఆర్జీవీ పోస్టులు పెట్టారని, ఆయన వల్ల తమ మనోభావాలు దెబ్బతిన్నాయని తెలుగు యువత ప్రతినిధి బండారు వంశీకృష్ణ ఫిర్యాదు మేరకు గతేడాది నవంబరు 29న సీఐడీ కేసు నమోదు చేసింది. తాజాగా ఈ కేసులో పోలీసులు నోటీసులు జారీ చేశారు.

# ఈనెల 10న చర్చలకు రావాలి

**విశ్వంభర, హైదరాబాద్:**

ఫిబ్రవరి 9లేదా ఆ తర్వాత ఎప్పుడైనా సమ్మెకు దిగడానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ సిద్ధమవుతోంది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో ఆపరేషన్స్ ఈడీ మునిశేఖర్‌కు జనవరి 27న సమ్మె నోటీసుతోపాటు 21 డిమాండ్ల పత్రాన్ని కార్మిక సంఘాల నేతలు అందించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మిక సంఘాలను చర్చలకు ఆహ్వానించింది. ఈనెల 10న సాయంత్రం 4గంటలకు చర్చలకు రావాలని ఆర్టీసీ యాజమాన్యం, ఆర్టీసీ జేఏసీకి కార్మికశాఖ కమిషనర్ నోటీసులు జారీ చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలకు ఆహ్వానించినట్టు కార్మికశాఖ పేర్కొంది.

**కార్మికుల ప్రధాన డిమాండ్లు ఇవీ..**

ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం. రెండు పీఆర్సీల అమలు. 2021 వేతన సవరణ అమలుచేస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు. కండక్టర్లు, డ్రైవర్ల ఉద్యోగభద్రతపై మార్గదర్శకత్వం. పీఎఫ్, సీసీఎస్ బకాయిల చెల్లింపు. ఆర్టీసీ ఉద్యోగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలు చేయాలి. ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వమే ఆర్టీసీకి కొనుగోలు చేసి ఇవ్వాలి. ఈ-బస్సుల పేరుతో అద్దె వాహనాలను తీసుకొస్తున్నారు. వీటిపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ ప్రైవేటు వ్యక్తులకే చెందుతుంది. వీటిని ఆర్టీసీయే తీసుకుని నడపడం వల్ల సబ్సిడీ కూడా ఆర్టీసీకి వస్తుంది.ఆర్టీసీ అభివృద్ధికి బడ్జెట్‌లో 3% నిధుల కేటాయించాలి. సంస్థ అప్పులను టేకోవర్ చేయాలి.మహాలక్ష్మి పథకంలో జీరో టికెట్‌కు బదులు మహిళలకు స్మార్ట్ కార్డుల పంపిణీ. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలి. ఆర్టీసీలో ఖాళీలను భర్తీచేయాలి. పదేళ్లుగా ఆర్టీసీలో నియామకాలు లేకపోవడంలో ఉద్యోగులపై పనిభారం పెరిగింది. సుమారు 16వేల మంది ఉద్యోగులు పదవీ విరమణ చేయగా.. వారి పనిని సర్వీసులో ఉన్న ఉద్యోగులే చేయాల్సి వస్తోంది.పొరుగుసేవల కింద పనిచేస్తున్న విశ్రాంత అధికారులు, సూపర్‌వైజర్లను తొలగించి పదోన్నతుల ద్వారా ఆయా పోస్టులు భర్తీ చేయాలి. కార్మికులకు 8 గంటల పనిదినాల అమలు,



మహిళా కండక్టర్లకు రాత్రి 8 గంటల్లోపు విధులు ముగిసేలా చూడాలి. పీఎఫ్‌కు సంబంధించి ఉద్యోగుల నుంచి రికవరీ చేసిన సుమారు రూ.12 వేల కోట్లను యాజమాన్యం ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్‌కు పంపించలేదు. వెంటనే ఈ అంశాన్ని పరిష్కరించాలి.

## టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు

**మొదటిపేజీ తరువాయి**

వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే.. మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాం. ఎదురవుతున్న సవాళ్లను సమర్థంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తాం. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం. ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలి. టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప.. విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే



ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో గురువారం విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా ఒకరితో మరొకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది.ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా క్యాబినెట్ సహచర మంత్రులమంతా పనిచేస్తున్నాం. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాం. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి.. సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను'' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం నిర్ణయాలు

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించి తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరో రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు సెంటిలియాన్ నెట్ వర్క్స్ కు చెందిన హెచ్ సీ రోబోటిక్స్ ముందుకొచ్చినట్లు వివరించారు. ఆ వివరాలను శుక్రవారం కంపెనీ ప్రతినిధులతో కలిసి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా సెంటిలియాన్ నెట్ వర్క్స్, హెచ్ సీ రోబోటిక్స్ తొమ్మిది దేశాల్లో డ్రోన్ టెక్నాలజీ, డ్రోన్ సాఫ్ట్ వేర్, టెలి కమ్యూనికేషన్, రోబోటిక్స్, విమాన రక్షణకు సంబంధించిన సాఫ్ట్ వేర్ అభివృద్ధితో పాటు పలు రంగాల్లో సేవలు అందిస్తూ.. 2వేల మందికి ఉపాధి కల్పిస్తుందని తెలిపారు.




తాజాగా మరో రూ.500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చారన్నారు. ఫలితంగా ఈ ఏడాది 500 మందికి ఉద్యోగావకాశాలు దక్కుతాయనీ ఈ సంఖ్య మూడేళ్ల లో 2 వేలకు చేరుతుందని అన్నారు. ఇప్పటి వరకు ఐటీ రంగంలో పెట్టుబడులన్నీ హైదరాబాద్ కే పరిమితమయ్యాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల యువతకు ఉద్యోగాలను కల్పించాలనే సంకల్పంతో ద్వితీయ, తృతీయ శ్రేణి ( టైర్1, టైర్2 ) నగరాలకు ఐటీ రంగాన్ని విస్తరించాలని సంకల్పించినట్లు వెల్లడించారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఆ దిశగా పారిశ్రామిక వేత్తల ను ప్రోత్సహిస్తున్నామన్నారు. సెంటిలియాన్ నెట్ వర్క్స్ సంస్థ ఇప్పటికే తమ కార్యకలాపాలను కరీంనగర్ లో ప్రారంభించిందని, దీంతో మరికొన్ని సంస్థలు కూడా ముందుకొచ్చాయని శ్రీధర్‌బాబు వివరించారు. రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అండగా ఉంటామని, వీరికి రావాల్సిన ప్రోత్సాహకాలు రూ.4, 500 కోట్లు గత 2016 నుంచి పెండింగ్లో ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి రాగానే ఈ బకాయిలను చెల్లించేందుకు చొరవ తీసుకున్నామన్నారు. సహేతుక కారణాలు చూపకపోతే గతంలో పరిశ్రమల ఏర్పాటుకు గతంలో కేటాయించిన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు హెచ్చరించారు. ఇతర అవసరాలకు భూములను వినియోగిస్తున్న వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల పునరుద్ధరణకు గతంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్లినిక్ పై ప్రత్యేక అధ్యయనం చేస్తున్నామన్నారు. దీని వల్ల పరిశ్రమలకు మేలు జరుగుతుందని భావిస్తే అధిక నిధులు కేటాయించి యథావిధిగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఉందని, గతేడాది దావోస్ లో చేసుకున్న 18 ఒప్పందాల్లో 17 పట్టాలెక్కాయన్నారు. 10 ఒప్పందాల పురోగతి 50 శాతం కంటే ఎక్కువగా ఉందన్నారు. కేవలం ఒప్పందాలు చేసుకుని రావడమే కాదు.. వాటిని కార్యరూపంలోకి తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది కూడా దావోస్ తదితర ప్రాంతాల్లో తాము రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు చేసుకున్నామన్నారు. కాంగ్రెస్‌పార్టీగా తాము ఉద్యోగాలను కల్పించేందుకు పాటు పడుతుంటే.. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తూ పారిశ్రామికవేత్తలను భయ భ్రాంతులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. తాము ప్రతిపక్షంలో ఉండగా ఎన్నడూ భూసేకరణ పనులను అడ్డుకోలేదన్నారు. రాష్ట్రం అభివృద్ధి గురించి ఆలోచించామని, ప్రతిపక్షాలు ప్రజలను రెచ్చగొడుతూ అభివృద్ధికి అడ్డుపడే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయన విమర్శించారు. తమకు రాజకీయాలు కాదు..రాష్ట్రాభివృద్ధే ముఖ్యం... పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వం తీసుకున్న పాలసీలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ సెంటిలియాన్ నెట్ వర్క్స్ ఛైర్మన్ , ఎండీ వెంకట్, డైరెక్టర్ రాధా కిషోర్, ఆ సంస్థ ఇండియా ఆపరేషన్స్ హెడ్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే

**మొదటిపేజీ తరువాయి**

కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, ఈ విషయంలో ఈ రోజు లేదా రేపు ప్రకటన ఉంటుందన్నారు. నాకు రాహుల్‌గాంధీకి మధ్య గ్యాప్ లేదని, మా ఇద్దరి మధ్య సాన్నిహిత్యం ఉందన్నారు. రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదన్నారు.రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు. బీసీలు పెరిగిన విషయాన్ని లెక్కలతో సహా చూశాక బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్



అసెంబ్లీలో అంగీకరించారు'' అని సీఎం వివరించారన్నారు.

**ఖర్గేతో ముఖ్యమంత్రి భేటీ..**

అంతకు ముందు పార్లమెంట్‌లో ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేను రేవంత్ రెడ్డి కలిశారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం, పార్టీ పని తీరు, తాజా రాజకీయ పరిస్థితులపై ముఖ్యమంత్రి ఖర్గేకు వివరించినట్లు సమాచారం. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు. అనంతరం పీసీసీ మాజీ అధ్యక్షుడు మల్లు అనంతరాములు వర్ధంతిని పురస్కరించుకుని రేవంత్ ఢిల్లీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాగర్‌కర్నూల్ ఎంపీగా రెండు సార్లు ఎన్నికైన మల్లు అనంతరాములు ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు.

**టీ కాంగ్రెస్ నేతలతో కేసీ వేణుగోపాల్ చర్చలు..**

తెలంగాణ ముఖ్యనేతలతో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీతో చర్చించారు. పీసీసీ కార్యవర్గం కూర్పు, మంత్రివర్గ విస్తరణపై నేతల అభిప్రాయాలను సేకరించారు.

## కేజ్రీవాల్‌కు ఏసీబీ నోటీసులు..

**మొదటిపేజీ తరువాయి**

ఆ 16మంది అభ్యర్థులు ఎవరు? వారికి వచ్చిన నంబర్లు, సంబంధిత సమాచారాన్ని అందించాలని తెలిపింది. దీంతోపాటు ఢిల్లీ ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేలా ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోకూడదో వివరించాలని హెచ్చరించింది.

**ఇంటిముందు హైడ్రామా..**

ఆప్ ఎమ్మెల్యే అభ్యర్థులకు ఎరవేసి, తమ పార్టీని అస్థిరపరచేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందని అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల ఆరోపించారు. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా.. ఏసీబీ విచారణకు ఆదేశించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన అవినీతి నిరోధక శాఖ అధికారుల బృందం.. ఫిరోజ్‌షా రోడ్డులో ఉన్న కేజ్రీవాల్ నివాసానికి వెళ్లింది. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆప్ నేతలు.. ఏసీబీ అధికారులను లోపలకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఎటువంటి లీగల్ నోటీసులు లేకుండా అధికారులు వచ్చారని, గంటన్నర తర్వాత నోటీసులు అందించారని ఆప్ లీగల్ సెల్ అధ్యక్షుడు సంజీవ్ నాసియార్ పేర్కొన్నారు. భాజపాతో కలిసి ఎల్జీ ఈ డ్రామా నడిపిస్తున్నారని ఆరోపించారు. మరోవైపు, కేజ్రీవాల్ ఆరోపణలు సరైనవేనని ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ స్పష్టం చేశారు. 16మంది కంటే ఎక్కువ మందిని ఆప్ నుంచి దూరం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.


## నిర్ణయం నుంచి నివేదిక వరకు కుల గణనలో పారదర్శకత



**విశ్వంభర, హుస్నాబాద్:** నిర్ణయం నుంచి నివేదిక వరకు తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఒక మార్గదర్శకంగా ఉండే విధంగా కుల గణన సర్వే చేపడితే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులు సమాచార సేకరణ చేసి కోటి 12 లక్షల ఇల్లు తిరిగి సర్వే నిర్వహించి శాసనసభలో చర్చకు పెడితే కుల సర్వే పై సమాచారం ఇవ్వనివారు, సభ నుంచి నిరసన తెలిపి వాకౌట్ చేసిన వారు కూడా బలహీనవర్గాల మీద ఏం హక్కు ఉందని మాట్లాడుతున్నారని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిపక్ష నేత కేసీఆర్ ఉప పక్ష నాయకులు హరీష్ రావు ఒక్క పదవి అయినా బీసీలకు, ఎస్సీలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. బిజెపి బీసీని ముఖ్యమంత్రి చేస్తానని చివరికి శాసనసభ పక్ష నాయకుడిని కూడా రెడ్డిని చేశారని ఎద్దేవా చేశారు. దేశంలో మతం పేరు మీద విధ్వంసం సృష్టించి ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రామాలయాన్ని ఎన్నికల కోసం వాడుకున్న బీజేపీకి బలహీన వర్గాల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. 1931లో కుల సర్వే జరిగింది అని గుర్తు చేస్తూ 2011లో జనాభా లెక్కలు జరిగాయని 2021లో కరోనా వల్ల జరగాల్సింది ఇప్పుడు జరిగాయన్నారు. ఎవరు ఎంతో వారికంత అనే విధంగా చేస్తామని మొన్నటి వరకు కుల సర్వే కు అంకెలు లేవని ఇప్పుడు సమగ్రంగా అంకెలు వచ్చాయని 56% బీసీల లెక్క తేలిందని అన్నారు. శాస్త్రీయంగా చట్టబద్ధంగా నిర్ణయం నుంచి నివేదిక వరకు కాంగ్రెస్ ప్రభుత్వం కుల సర్వేలో పారదర్శకత పాటించిందని ఇందులో ఎలాంటి అనుమానాలకు తావు లేదని పేర్కొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

**విశ్వంభర, హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న న్యూస్ ఛానల్ ఎండీ శ్రవణ్‌కుమార్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. చాలా మంది ముఖ్యమైన వ్యక్తుల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్‌కుమార్ హస్తం ఉందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టు దృష్టికి తెచ్చారు.ఫోన్ ట్యాపింగ్‌లో అతని పాత్రపై ఎఫ్ఎస్ఎల్ నివేదికలో అనేక విషయాలు ఉన్నాయన్నారు. శ్రవణ్‌కుమార్‌ను ప్రకటించబడ్డ నేరస్తుడిగా పరిగణించాలని, ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని పీపీ కోరారు. ఫోన్ ట్యాపింగ్‌తో శ్రవణ్‌కుమార్‌కు సంబంధం లేదని అతని తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై వాదనలు పూర్తికాగా, తీర్పును హైకోర్టు రిజర్వు చేసింది.



## 'యూజీసీ ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం'..

### మంత్రి శ్రీధర్ బాబు సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్:** ఉన్నత విద్య పై రాష్ట్ర అధికారాలను నియంత్రించే యూజీసీ నిబంధనల ముసాయిదా 2025 ను ఉపసంహరించుకునేంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పోరాడుతుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఈ నెల 5 న బెంగళూరులో 6 రాష్ట్రాల విద్యా మంత్రుల సమావేశం జరిగిందని, ఈ క్రమంలో దీనిపై సంయుక్త తీర్మానం చేసి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు పంపించిందన్నారు. ఈ అంశంపై త్వరలో కేరళలో మరో సారి సమావేశం కానున్నట్లు శుక్రవారం నాడు సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీధర్ బాబు తెలిపారు. రాహుల్ గాంధీ గురువారం నాడు ఢిల్లీలో డీఎంకే నేతలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.


రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి ముసాయిదాలో మార్పులు చేయడం లేదా ఉపసంహరించుకునేంత వరకూ తాము ఉద్యమిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్య పై రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.4 వేల కోట్లు ఖర్చు చేస్తోందని, అయినా కేంద్రం తమ అధికారాలను లాక్కోవాలని చూడడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని శ్రీధర్ బాబు ఆక్షేపించారు. జమ్మూ కాశ్మీర్ కూడా తమతో కలిసి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేసినట్లు ఆయన వివరించారు. డిగ్రీ ప్రవేశాలకు జాతీయ స్థాయిలో ఎంట్రన్స్ నిర్వహించాలనుకోవడం విద్యార్థులను కళాశాల విద్యకు దూరం చేసే ప్రయత్నమని మంత్రి శ్రీధర్‌బాబు దుయ్యబట్టారు.

డిగ్రీ చదివే వయసున్న యువతలో జాతీయ సరాసరి ప్రకారం నూటికి 28 మంది మాత్రమే కళాశాలల్లో చేరుతున్నారని, రాష్ట్రంలో ఇది 40 శాతం ఉందని తెలిపారు. ఎంట్రెన్స్ లాంటి నిబంధన వల్ల ఉత్తీర్ణులు కాలేమన్న ఆందోళనతో మరింత ఎక్కువ మంది ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్రాల ప్రాతినిధ్యం లేకుండా అధికారాలను పూర్తిగా తన చేతుల్లోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దారుణమని శ్రీధర్ బాబు అన్నారు. ఈ అంశంపై రాష్ట్రం నిరసన తెలియజేస్తూ ముసాయిదాను ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కేంద్ర విద్యామంత్రికి లేఖ రాసారని తెలిపారు. రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపి, తమ అభిప్రాయాల ప్రకారం ముసాయిదాలో మార్పులు చేసేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని ఆయన వెల్లడించారు.

## స్ఫూర్తిదాయకుడు సమ్మెట కాశీ విశ్వేశ్వరరావు

**విశ్వంభర, మల్కాజ్‌గిరి :** స్వర్గీయ సమ్మెట కాశీ విశ్వేశ్వరరావు గీతా నగర్ ప్రాంతంలోని సీనియర్ సిటిజన్లకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆధ్యాత్మిక జీవితానికి ఉదాహరణగా నిలిచారు. అతను తమ సమయాన్ని దైవిక విషయాలను అన్వేషించడానికి అంకితం చేసిన రిటైర్డ్ ఉద్యోగుల పెద్ద సమూహంలో భాగం. ఉత్తరాఖండ్‌లోని హృషీకేశ్‌లో డివైన్ లైఫ్ సొసైటీలో చురుకైన సభ్యుడు, అతను స్వామి శివానంద యొక్క సరళమైన ఇంకా లోతైన సూత్రానికి కట్టుబడి ఉన్నాడు. "మంచిగా ఉండండి, మంచి చేయండి." దాతృత్వం యొక్క చివరి చర్యలో, అతను తన మరణంపై తన కళ్లను దానం చేశాడు, అంధులైన ఇద్దరు వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చాడు.

## అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్



**విశ్వంభర, సంగారెడ్డి :** హైడ్రా కమిషనర్ రంగనాథ్ అమీన్‌పూర్ మున్సిపాలిటీలో పర్యటించారు. మున్సిపాలిటీలోని ఐలాపూర్ రాజగోపాల్ నగర్, చక్రపురి కాలనీ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ప్లాట్ల వద్దకు వచ్చి బాధితులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి ప్లాట్ల ఫిజికల్ పొజిషన్ పరిశీలించి వారి సమస్యను కులంకషంగా అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతానని బాధితులకు భరోసా ఇచ్చారు.కాగా, ఐలాపూర్ గ్రామ వాసి, సుప్రీం కోర్టు న్యాయవాది ముఖీం హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతుండగా ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. మీకు తెలుగు వచ్చా అంటూ ముఖీం రంగనాథ్‌ను ప్రశ్నించారు. మీరు చెప్పేది మీరు చెప్పండి.. ఓవర్ యాక్షన్ చెయొద్దంటూ రంగనాథ్ అతడిని హెచ్చరించారు.

## కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ: హరీశ్‌రావు

**విశ్వంభర, హైదరాబాద్:** కల్తీ ఆహార ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. గురుకులాల్లో వందల సంఖ్యలో ఫుడ్ పాయిజన్ ఘటనలు జరిగాయని విమర్శించారు. కల్తీ ఆహారం పెడితే అరెస్టు చేస్తామని గతంలో సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారని గుర్తుచేశారు. ఆయన హెచ్చరించినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని చెప్పారు. "రేవంత్ రెడ్డి .. మీ మాటలు ఆచరణలో జరగలేదనడానికి గురుకులాల దీనస్థితే నిదర్శనం. ఆహార కల్తీ ఘటనల్లో వందల మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలు కాగా, పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారు. ఆసుపత్రి పాలైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి. ఫుడ్ పాయిజన్ కేసులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం" అని హరీశ్‌రావు అన్నారు.



# 50 ఏళ్లపాలనలో అభివృద్ధి శూన్యం

### పార్లమెంటులో ఎంపీ ఈటల ఆగ్రహం



**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్‌ఈ దేశాన్ని 50 సంవత్సరాల కంటే ఎక్కువ పరిపాలన చేసిందని, ఆపార్టీ నేతలు పదేపదే రాజ్యాంగాన్ని పట్టుకొని వస్తున్నారని, అందులో అభివృద్ధి ఫలాలు అందరికి అందాలి అనే విషయం కనిపించడం లేదని అని ఎంపీ ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. ఇంత కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందో ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. శుక్రవారం ఆయన పార్లమెంటులో ప్రసంగిస్తూ దేశంలోనే కాదు వివిధ రాష్ట్రాల్లో కూడా పరిపాలన చేసిందని, రాష్ట్రాల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టేటప్పుడు జిల్లాల వారీగా కేటాయింపులు ఉండవనే సంగతి వారికి తెలియదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం బడ్జెట్ కూడా రాష్ట్రాల వారీగా కేటాయింపులు ఉండవని, దేశంలో ఉన్న రైతులు, యువకుల అందరి కోసం పథకాలు కేంద్రం తీసుకువస్తోందని గుర్తు చేశారు. కేటాయింపుల విషయంలో కొత్తగా గెలిచి వచ్చిన పార్టీ తరహాలో కాంగ్రెస్ నేతలు మాట్లాడటం ఈ ప్రజాస్వామ్యంలో అత్యంత బాధాకరమన్నారు. 2014లో ప్రధాని మోడీ రాష్ట్రాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుంది అనే మూల సూత్రాన్ని చెప్పారు. అందుకే రాష్ట్రాలకు నిధుల కేటాయింపు పెంచారని, ఒక్కో రాష్ట్రం ప్రభుత్వం వారి వారి ప్రాధాన్యతో ముందుకు పోతున్నాయని తెలిపారు. 2014 వరకు టాక్స్ విషయంలో రాష్ట్రాలకు కేటాయింపులు 32 శాతం ఉండేదని, మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత.. రాష్ట్రాలలో అభివృద్ధి జరగాలని 42 శాతానికి పెంచి విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారని పేర్కొన్నారు.

**గ్రామాలకు నిధులు ఇచ్చేంది కేంద్ర ప్రభుత్వమే..**

తెలంగాణలో గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు జీతాలు ఇవ్వటాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవన్నారు. కానీ గ్రామాల్లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు, చెట్లు పెంచడానికి, కరెంటుకు, రోడ్లకు, చివరికి గ్రామాల్లో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు కూడా డబ్బులు ఇస్తున్నది కేంద్రమే అనే విషయం మర్చిపోవద్దని సూచించారు. తెలంగాణలో రైల్వే లైన్లను సింగిల్ లైన్లను, డబుల్ లైన్లు ఢిల్లీకి 4వే లైన్లను తయారు చేస్తున్నారని, వేల కోట్ల రూపాయలు రైళ్ల కోసం ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. స్మార్ట్ సిటీలు, అమృత్ నగర్ల పేరుతో వేలకోట్ల రూపాయలు అర్బన్ ఏరియాలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అంటే అది కేవలం కేంద్ర ప్రభుత్వం నిధులు మాత్రమేనన్నారు. వ్యవసాయం మీద వచ్చే ఆదాయం ఎక్కువ రాకపోవచ్చు కానీ 50 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారని, అందుకే మొదటిసారి రైతులకు మోడీ సర్కార్ 11కోట్ల మంది రైతులకు రూ. 10 వేల రూపాయల చొప్పున ఇస్తున్నారని తెలిపారు. మొదటిసారిగా మత్స్యకారుల కోసం మంత్రిత్వ శాఖ వచ్చిందని, గొర్రెల పథకం తెచ్చి కోటి రూపాయలలో రూ. 50 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. ఈ స్కీం ద్వారా 200 మందికి తెలంగాణలో నిధులు వచ్చినా ఇప్పటివరకు కమిటీ మీటింగ్ లబ్ధిదారులను ఎంపిక చేయలేదని మండిపడ్డారు. మన విద్యార్థులు అమెరికాకు వెళ్లి పెట్రోల్ బంకులలో, సూపర్ మార్కెట్లో పని చేసి చదువుకుంటున్నారు. ప్రస్తుతం అమెరికా తీసుకున్న నిర్ణయం అందరికి తెలుసునని, అందుకే నిరుద్యోగుల కోసమే మోడీ నాలుగు లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించిన సంగతి కాంగ్రెస్‌నేతలకు కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు. జాతీయ రహదారులు నిర్మాణం పెద్ద ఎత్తును జరుగుతున్నట్లు, కొన్ని చోట్ల ఎకరానికి కోటి రూపాయల మార్కెట్ విలువ ఉండగా రిజిస్ట్రేషన్ విలువ మాత్రం రెండు లక్షల రూపాయలే ఉంటోందన్నారు. జాతీయ రహదారులు, రైల్వే లైన్ల కోసం తీసుకుంటున్న భూములకు మార్కెట్ రేటును అంచనా వేసి దానికి అనుగుణంగా నష్టపరిహారం అందిస్తే రైతులు సంతోషంగా ఉంటారని తెలిపారు.



ఏఐటీయూసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి. వేణు కుమార్, ప్రసన్నలక్ష్మి కుమారుడు పృథ్వితో పోల పద్మ, విష్ణుల కనిష్ట పుత్రిక దివ్య వివాహం మన్నెగూడలోని వేద ఫంక్షన్ హాల్‌లో జరిగింది.ఈ కార్యక్రమానికి వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రిక సీఎండీ డా.కాచం సత్యనారాయణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు మిరుదొడ్డి శ్యాంసుందర్, బచ్చు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, హైదరాబాద్



హైదరాబాద్ మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్‌లో ఏఐటీయూసి అనుబంధ తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి.వేణు కుమార్, ప్రసన్న కుమారుడు పృథ్వితో పోల పద్మ, విష్ణుల కనిష్ట పుత్రిక దివ్య వివాహం జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి వేణుకుమార్ చిన్ననాటి మిత్రులు వీ3 న్యూస్ ఛానల్, విశ్వంభర దినపత్రిక సీఎండీ డా.కాచం సత్యనారాయణ, కాచం నర్సింహులు, కొత్తూరి వీరేందర్, ఉపాధ్యాయుడు ఆల్వాల్ రెడ్డి, గుమ్మకొండ వేణుగోపాల్ రెడ్డి, ప్రకాశ్ రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు వెంకటేశ్వర్ రెడ్డి, కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

- విశ్వంభర, హైదరాబాద్

# ఆ విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది

### షబ్బీర్‌అలీ సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, హైదరాబాద్:** అమెరికాలో భారతీయుల బహిష్కరణ పై ఏఐసీసీ పిలుపు మేరకు శుక్రవారం టీపీసీసీ నిరసనలు చేపట్టింది. ట్రంప్ ప్రభుత్వం అమానవీయంగా, అవమానకరంగా కాళ్లకు, చేతులకు బేడీలు వేసి ఇండియా పంపిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిలో భాగంగా ఫిరోజ్ ఖాన్ నేతృత్వంలో గాంధీ భవన్ వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు, నాయకులు చేతులకు బేడీలు వేసుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, టీపీసీసీ. సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్‌ప్రభుత్వం అమెరికా నుంచి భారతీయులను అత్యంత అమానవీయంగా, అవమానకరంగా కాళ్లకు, చేతులకు బేడీలు వేసి ఇండియా పంపిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. గాంధీ భవన్‌లో నిరసన ప్రదర్శన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో షబ్బీర్‌అలీ కేంద్రంలోని బీజేపీ సర్కారుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అమెరికాలో ఇండియన్స్ విషయంలో కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్‌పూర్తిగా విఫలమయ్యారని, ఆయన ధైర్యం లేదని దుయ్యబట్టారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కి ప్ర ధాని మోదీ భయపడుతున్నారని పేర్కొన్నారు. విశ్వ గురువులు భయపడతారా?, రష్యా, ఉక్రెయిన్ దాడులు ఆపాలి వాళ్ళు అమెరికాలో ఉన్న మనవాళ్ళని తీసుకురాలేరా? సెటైర్లు విసిరారు. అమెరికాకు ట్రంప్ ప్రెసిడెంట్ అయ్యాక.. ఇండియాకి ఇబ్బంది ఉండదని ప్రచారం చేశారన్నారు.

సరైన పత్రాలు లేని 104 మంది భారతీయులను అమెరికా ప్రభుత్వం గుర్తించి ఇండియాకు పంపించిందని, ఛార్జ్ తీసుకున్నాక ట్రంప్ ఆయన ఫారిన్ పాలసీ క్లియర్ గా చెప్పాడని, 104 మందిని టెర్రరిస్టుల లాగా తీసుకువచ్చిందని తెలిపారు. కుంభమేళాను చూపిస్తున్న మోదీ మీడియా 104 మంది పరిస్థితి పై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మోదీకి ప్రపంచమంతా భయపడుతుందని బీజేపీ వాళ్లు డబ్బా కొడతారని, ఇజ్రాయెల్ యుద్ధం ఆపగలిగిన మోదీ అమెరికాలో ఇబ్బంది పడుతున్న వాళ్ళని క్షేమంగా తీసుకోలేకపోతున్నారు అని విమర్శించారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు విదేశాల్లో ఉన్న జైళ్ల నుంచి 44,000 మందిని తెలుగు రాష్ట్రానికి తీసుకువచ్చామని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితి వస్తే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూశామన్నారు. కాంగ్రెస్‌హిస్టరీ చూసి కేంద్ర ప్రభుత్వం నేర్చుకోవాలని హితవు పలికారు.

## విద్యార్థుల ఆందోళన..

### ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్రిక్తత



**విశ్వంభర, హైదరాబాద్:** విద్యార్థుల ఆందోళనతో ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓయూ)లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మధ్యాహ్నం నుంచి భోజనం చేయకుండా విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి వర్సిటీ పరిపాలనా భవనాన్ని ముట్టడించారు. పీజీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు. నెట్ పరీక్ష పూర్తయ్యే వరకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## తల్లి, కుమారుడికి కత్తిపోట్లు.. మెట్టుగూడ కేసులో కొత్త మలుపు





**విశ్వంభర, హైదరాబాద్:** సికింద్రాబాద్ పరిధిలోని మెట్టుగూడలో కలకలం రేపిన కత్తిపోట్ల కేసు కీలక మలుపు తిరిగింది. బాధితుడు ఇచ్చిన వాంగ్మూలంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. చిలకలగూడ ఠాణా పరిధి మెట్టుగూడలోని ఓ ఇంట్లో పట్టపగలు రేణుక(55), ఆమె కుమారుడు యశ్వంత్ (31) తీవ్ర గాయాలతో అపస్మారకస్థితిలో ఉండగా.. పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు.మెట్టుగూడలో తల్లి అనసూయతో కలసి నివాసం ఉంటున్న రేణుక, శేఖర్ దంపతులకు ముగ్గురు కుమారులు. యశ్వంత్, యశ్‌పాల్, వినయ్. వీరిలో వినయ్ ప్రేమ వివాహం చేసుకొని అదే ప్రాంతంలో వేరేగా ఉంటున్నారు. శేఖర్ మూడేళ్ల క్రితమే మరణించాడు. ప్రస్తుతం రేణుక ఇద్దరు కుమారులు కలసి ఉంటున్నారు. గురువారం ఉదయం 11 గంటల సమయంలో వీరి ఇంట్లోకి ఐదుగురు గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి రేణుక, యశ్వంత్‌పై కత్తులతో దాడికి పాల్పడటంతో తీవ్రంగా గాయపడ్డారని స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు రక్తపుమడుగులో పడివున్న ఆ ఇద్దర్నీ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన మెట్టుగూడలో కలకలం రేపింది. ఘటనా స్థలంలో కత్తి, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బాధితులు స్పృహలోకి వచ్చిన తర్వాత అసలు విషయం బయటపడింది. తాను కత్తితో పొడుచుకుని ఆత్మహత్యకు ప్రయత్నించగా.. తల్లి అడ్డుకోవడంతో ఆమెపై కూడా కత్తితో దాడి చేసినట్టు యశ్వంత్ పోలీసులకు తెలిపాడు. ఆర్థిక ఇబ్బందుల కారణంగానే యశ్వంత్ ఆత్మహత్యకు యత్నించాడని పోలీసులు తెలిపారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**విశ్వంభర, మహబూబ్ నగర్:** భూత్పూర్ మండలం పోతులమడగు, గ్రామాల పలు అభివృద్ధి కార్యక్రమాలకు (సీసీ రోడ్లు, డ్రైనేజీలు తదితర) నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కే సి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు ఎల్లప్పుడూ కృషి చేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పోతులమడుగు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటిపన్నులు, నల్లా బిల్లులు, లైసెన్స్ ఫీజులు వెంటనే చెల్లించండి

*** నల్లా డిస్ కనక్షన్, ఇల్లు జప్తు కాకుండా చూసుకోండి**

**- మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్**



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట మున్సిపాలిటీ కి చెల్లించ వలసిన ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్స్ లు బకాయిగలవాటిని వెంటనే చెల్లించి నల్లా డిస్ కనక్షన్ కాకుండా, ఇళ్ళు జప్తు కాకుండా చూసుకోవలసినదిగా మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ తెలిపారు. పట్టణంలో పన్ను బకాయిల వసూలు నిమిత్తము ప్రత్యేక టీం లను వేయడం జరిగింది అన్నారు. ఇట్టి టీం లు మొండి బకాయి దారుల ఇండ్లకు వెళ్లి ట్యాక్స్ వసూలు చేయడం తో పాటు బకాయి చెల్లించనిచో మున్సిపల్ చట్టం ప్రకారం జప్తు నోటీసులు జారీ చేసి ఇంటిని జప్తు చేయడం జరుగుతుందన్నారు. అట్టి ఇంటి నల్లాలను శాశ్వతంగా తొలిగించడం జరుగుతుందన్నారు.

# జానపద సాహిత్యానికి రారాజు బిరుదురాజు



## నేడు బిరుదురాజు రామరాజు వర్ధంతి

**తెలుగు జానపద విజ్ఞాన రంగంలో విశేషమైన కృషి చేసిన వ్యక్తి ఆచార్య బిరుదు రాజు రామరాజు. పరిశోధకుడిగా, పండితుడిగా, ఆచార్యుడిగా, జాతీయ వక్తగా ప్రసిద్ధి పొందారు. ఒక ప్రాంతం యొక్క భాష, చరిత్ర, సంస్కృతి కళావైశిష్ట్యమంతా జానపద సాహిత్యంలో ప్రతిబింబిస్తుంది. అటువంటి జానపద సాహిత్యంపైన తెలుగులో అంతేకాకుండా దక్షిణ భారతదేశంలో మొదటగా పి హెచ్ డి పట్టా పొందినవాడు, విశ్వవిద్యాలయ స్థాయిలో జానపద సాహిత్యానికి సముచిత స్థానం కల్పించినవాడు ఆచార్య బిరుదురాజు రామరాజు.**

తెల్ల ధోవతి లాల్చీ కండువా ధరించి నుదుటన నులువు తిలకం బొట్టుతో అచ్చమైన,స్వచ్ఛమైన పల్లెదనానికి ప్రతీకగా కనిపించే రామరాజు 1925 ఏప్రిల్ 16న హనుమకొండ జిల్లా దేవనురు గ్రామంలో లక్ష్మీ దేవమ్మ, నారాయణ రాజు దంపతులకు జన్మించారు. దేవనురు, మణికొండ, వరంగల్లులో ప్రాథమిక , మాధ్యమిక విద్యను హైదరాబాదులోని నిజాం కళాశాలలో గ్రాడ్యుయేషన్, ఉస్మానియా విశవవిద్యాలయంలో మాస్టర్ డిగ్రీ పూర్తిచేశారు. న్యాయశాస్త్రాన్ని అభ్యసించి 'లా, పట్టా పొందాడు.1952 లో ఉస్మానియా తెలుగు శాఖలో అధ్యాపకుడిగా చేరి రీడర్ గా, ప్రొఫెసర్ గా పదోన్నతి పొందాడు. 1973 నుంచి 1983 వరకు తెలుగు శాఖ అధ్యక్షులుగా కొనసాగాడు.1967 నుంచి 1974 వరకు వరంగల్ స్నాత కోత్తర కేంద్రంలో పనిచేసిన బిరుదరాజు రామరాజు 1983లో పదవి విరమణ పొందాడు.

హైస్కూల్ స్థాయి నుంచి సాహిత్యంపై మక్కువ బిరుదు రాజు రామరాజు హై స్కూల్ విద్యార్థిగా ఉన్న నాటి నుండి, "భారతి" మొదలైన పత్రికలలో మానవల్లి, వేటూరి, నిడదవోలు, మల్లంపల్లి, వంటి పరిశోధకుల వ్యాసాలు, వారు సంపాదించిన గ్రంథములు పీఠికలు చదివాడు. వారిలాగే సాహిత్య లోకానికి తెలియని క్రొత్త విషయాలు తాను కూడా చెప్పాలని నిశ్చయంతో పరిశోధన రంగంలో అడుగు పెట్టాడు. జానపద విజ్ఞానంలో విశ్వవిద్యాలయాల పరిశోధనల్లో దక్షిణ దేశభాషలన్నింటిలోనూ, బిరుదు రాజు రామరాజు యొక్క "తెలుగు జానపద గేయ సాహిత్యం" మొదటి సిద్ధాంత గ్రంథం అయింది. జానపద గేయ రంగంలో అనేక జానపద గేయాలు సంకలనాలు బిరుదరాజు రామరాజు ప్రకటించాడు. తెలుగులో, ఇంగ్లీషులో, జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పరిశోధనాత్మక పత్రాలు, రామరాజు చదివాడు. ఇంగ్లీషులో "ఫోక్ టేల్స్ ఆఫ్ ఏ పి." ఫోక్ లోరు ఆఫ్ ఏ పి. సౌత్ ఇండియన్ ఫోక్ సాంగ్స్, గ్లింప్సెస్ ఇన్ టూ, తెలుగు ఫ్లోక్ లోర్,అనే గ్రంథాలు బిరుదు రాజు ప్రకటించాడు. బిరుదు రాజు తెలంగాణ అంతా తిరిగి వందల కొద్ది తెలుగు, సంస్కృతంలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, పదులకొద్దీ, శిలా శాసనాలను, సేకరించాడు. అచ్చు కాకుండా పడి ఉన్న తెలుగు, సంస్కృత కావ్యాలను దాదాపుగా నూరింటిని సాహిత్య ప్రపంచానికి తెలియజేశాడు. మరుగున పడిన మాణిక్యాలు, చరిత్రకి ఎక్కనీ చరితార్థులు, అనే పేరుతో అనేక వ్యాసాలు పత్రికల్లో బిరుదు రాజు రాశాడు.

ఎం.ఎ.చదివే సమయంలో సి.నారాయణరెడ్డితో కలిసి కొంతకాలం రామనారాయణకవులు అనే పేరుతో జంటకవులుగా కవిత్వం చెప్పాడు. మాడపాటి హనుమంతరావు ఆంధ్రసంఘం నెలకొల్పి దానికి బిరుదురాజు రామరాజును అధ్యక్షుడిగా నియమించాడు. తెలంగాణా రచయితల సంఘం ఇతడు మొదటి కార్యదర్శిగా ప్రారంభమైంది.

సివిల్ సర్వీసులో ఉత్తీర్ణుడై పంచాయతీ ఆఫీసరుగా ఎంపికయ్యాడు. సురవరం గారి సలహా మేరకు ఆ ఉద్యోగంలో చేరకుండా సాహిత్య పరిశోధన వైపు అడుగులు వేసాడు. జానపద సాహిత్యంపై తన పరిశోధనలు కొనసాగించాడు. పల్లెల్లో పామరజనం పాడుకునే లల్లాయి పదాలు పరిశోధనాంశంగా తగదని విశ్వవిద్యాలయ పెద్దలు, పండితులు అభ్యంతరం చెప్పారు. అయితే ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, సురవరం గార్ల చొరవతో రామరాజు పరిశోధనకు అనుమతి లభించింది.

**జానపద సాహిత్యంపై విశేష కృషి..**

జానపద సాహిత్యం అచ్చమైన పల్లె సంస్కృతికి, ప్రజా జీవనానికి మూలమని భావించిన రామరాజు రవాణా సౌకర్యాలు బొత్తిగా లేని ఆ రోజుల్లో కాలి నడకన మైళ్ల కొద్ది ప్రయాణించాడు. అనేక మారుమూల పల్లెల్లో తిరుగుతూ ఎందరినో కలుసుకుని వారు పాడే పాటలను విని రాసుకునేవారు. సుదీర్ఘంగా సాగిన ప్రయాణంలో కొన్నిసార్లు జబ్బు పడ్డాడు. తిండికి ఇబ్బంది పడ్డాడు, పస్తులున్నాడు. అలసటతో స్పృహ తప్పి పడిపోయేవాడు అయినా పట్టువదలక ఎంతో శ్రమపడి ఎన్నో ప్రాంతాలు తిరిగి అజ్ఞాతంలో ఉండిపోయిన పాటలను సేకరించాడు. ఆ పాటలను పరిశీలించి, అధ్యయనం చేసి, పరిశోధించి వాటికి సమగ్ర రూపాన్ని ఇచ్చి లక్ష్మీరంజనం గారి పర్యవేక్షణలో తెలుగు జానపద గేయ సాహిత్యంగా అందించి పి హెచ్ డి పట్టా పొందాడు. రామరాజు కృషి భవిష్యత్తు తరాల వారికి మార్గదర్శకమైంది. రామరాజు అందించిన ఆ జానపద విజ్ఞాన భాండాగారం నేడు ఎంతో మందికి పరిశోధనాంశం అయ్యింది. తెలుగు జానపద గేయ సాహిత్యం పై పిహెచ్ డి చేసి ఆ రంగంలో ఎందరికో మార్గదర్శకుడయ్యాడు. జానపద సాహిత్య పరిశోధన దక్షిణ భారతదేశ భాషల్లో నే మొదటి పరిశోధనగా గుర్తింపు పొందింది. బిరుదు రాజు రామరాజు వందల కొద్ది జానపద గేయాలను, అనేక తాళపత్ర గ్రంథాలను, శిలాశాసులను సేకరించాడు. ప్రాచీన కావ్యాలను పరిష్కరించాడు. ఆంధ్రదేశంలోని యోగుల చరిత్రను సేకరించి పుస్తకాలను నిలవరించాడు. ఈయన చేసిన సాంస్కృతిక సేవగాను జాతీయా చార్య పదవి లభించింది.

పరిష్కరించిన గ్రంథాలు:- సంస్కృతంలో కాళహస్తి కవి రచించిన 'వసు చరిత్రం' మధురవాణి రచించిన రామాయణ సార తిలకం, వెల్లలా ఉమామహేశ్వర్లు 'శృంగార శేఖర బాణం' శ్రీకృష్ణదేవరాయల జాంబవతి పరిణాయ నాటకం, మొదటిసారిగా పరిష్కరించిన బిరుదు రాజు అనంత రామయ్య, సీతా విజయ చంపు వంటి సంస్కృత కృతులను బిరుద రాజు రామరాజు పరిష్కరించాడు.

తెలుగు గ్రంథాల పరిష్కరణ :- తెలుగులో బొడ్డు చర్ల చీన తిమ్మ కవి 'ప్రసన్న రాఘవ నాట్య ప్రబంధం' చింతపల్లి ఛాయాపతి రాఘవాభ్యుదయం, వెంకటాద్రి నాయకుని సకల జీవసంజీవనం, పాల్కురికి సోమనాథుని, పండిత రాధ్యోదాదహరణం, అనే కావ్యాలను మొదటగా సేకరించి ప్రకటించారు. బిరుదు రాజు రామరాజు, "ఉర్దూ తెలుగు నిఘంటువు"ను కూర్చారు. ఇంగ్లీష్ హిందీల నుండి నాలుగు గ్రంథాలు అనువదించాడు. బిరుదు రాజు పర్యవేక్షణలో 38 మంది ఎంఫిల్, పి హెచ్ డీలు సంపాదించారు.

**నిజాం వ్యతిరేక రాజకీయోద్యమాలలో చురుకుగా...**

మెట్రిక్ చదివేటప్పుడు 11వ ఆంధ్రమహాసభల సందర్భంగా మహాత్మాగాంధీ వరంగల్ వచ్చినప్పుడు ఇతడు ఆ సభలలో వాలంటీర్‌గా పాల్గొన్నాడు. మహాత్మాగాంధీతో కలిసి పాదయాత్ర చేశాడు. వరంగల్‌లో చదువుకునే రోజుల్లో ఇతనిపై ఆర్యసమాజం ప్రభావం ఎక్కువగా ఉండేది. నిజాం వ్యతిరేక రాజకీయోద్యమాలలో చురుకుగా పాల్గొన్నాడు. కాళోజీ నారాయణరావు, టి.హయగ్రీవాచారి, ముదిగొండ సిద్ధ రాజలింగం, జమలాపురం కేశవరావు మొదలైన యువనాయకులతో కలిసి రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, స్టేట్ కాంగ్రెస్ ఉద్యమాలలో పాల్గొని 1947లో మూడు నెలలపాటు కారాగారశిక్ష అనుభవించాడు. 1947-50ల మధ్యకాలంలో నిజాం కళాశాలలో తెలంగాణా విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా ఉన్నాడు.

ఆంధ్రయోగులు, చరిత్రకెక్కని చరితార్థులు, మరుగున పడిన మాణిక్యాలు, తెలంగాణా పిల్లల పాటలు,తెలంగాణా పల్లెపాటలు వీరగాథలు, తెలు జానపద రామాయణం మొదలగు ఎన్నో రచనలు చేశాడు. 1994 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారిచే గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది అలాగే 1995 లో భారత ప్రభుత్వం రామరాజుకు నేషనల్ ప్రొఫెషనల్ షిప్ ఇచ్చి గౌరవించింది. 20062007 లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం వారే 'విశిష్ట పురస్కారం, అందించారు. బిరుదురాజు రామరాజు, అస్వస్థత కారణంగా 2010, ఫిబ్రవరి 8 న హైదరాబాదులో మరణించాడు.. జానపద సాహిత్యాన్ని, అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన బిరుదు రాజు రామరాజు, తెలుగు జానపద సాహిత్యం అంటేనే బిరుదు రాజు రామరాజు అని చెప్పుకోవచ్చు.



- దేవులపల్లి రమేశ్,
నంగునూర్, సిద్దిపేట
9963701294

# 657 పద్యాల ఖండకావ్యం నీరాజనం


తెలుగు పద్యం ఆధునిక భావజాలంతో ప్రవహిస్తుంది, శతకాలు, ఖండ కావ్యాలు కోకొల్లలుగా వస్తున్నాయి.

ఎన్ని అద్భుత ప్రక్రియలున్నగాని
నన్నయ మొదలు నేటికే నాటికైన
శ్రుతిలయాత్మక ఛందో విశేషగరిమ
చందన సుగంధ పద్యమే శాశ్వతమ్ము.

స్వరార్చనమనే పద్యకావంలో శ్రీమతి చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ వ్రాసిన పద్యమిది. అభినవ మొల్ల బిరుదాంచితురాలైన కవయిత్రి భావమిది.చదువ పద్య మరయ చాలదా ఒక్కటి (చాటు పద్యమొకటి చదువుగా చాటడా') అన్నాడు యోగివేమన.

మరి ఈనాడు పద్యకవిగా ప్రసిద్ధి చెందిన శ్రీ మహ్మద్ షరీఫ్ 54 ఖండికల్లో 2018-23 మధ్యలో అప్పుడప్పుడు వ్రాసుకొన్న 657 పద్యాలను 'నీరాజనం' ఖండకావ్యంగా అందిస్తున్నారు.ఇందులో అల్లాహ్, వందే వినాయకమ్, శ్రీ నరసింహ, శ్రీ వేంకటేశ్వరా, ముక్కంటి, శ్రీరాముడు, దుర్గమ్మ, సమ్మక్క- సారలమ్మ, రామప్పగుడి, బతుకమ్మ, దసరా పండుగ, దీపావళి వంటి దేవతా సంబంధిత ఖండికలున్నాయి. ఇవన్నీ మానవీకరింపబడి ఖండకావ్యాలుగా అవతరించాయి.

స్వాతంత్ర్య సమరయోధులు, మహాత్మాగాంధీ, అంబేద్కర్, జయశంకర్ పూలే,పాపన్నగౌడు, ఘంటసాల, ఎన్.టి. రామారావు, అక్కినేని, కృష్ణ వంటి దేశభక్తులు, కళాకారులూ ఉన్నారు. వారి వారి వ్యక్తిత్వాలు హత్తుకొనేట్లు చిత్రింపబడ్డాయి. ఇక కవులుగా ప్రసిద్ధి గాంచిన శ్రీనాథుడు, వేమన, కాళోజి, వరకవి సిద్ధప్ప, సురవరం, జాషువా, దాశరథి, సినారె, శ్రీశ్రీ, గిడుగు, అష్టకాల, కందికొండ, జయలక్ష్మి, తదితరులూ ఉన్నారు, వారి అక్షర సందేశాలను పద్యాల్లో ప్రస్తావించారు. తెలుగు భాష, అమ్మా- నాన్న, గురువు, తెలంగాణ, భారతమాత, రైతు, సైనికులు, చెట్లు, ఉస్మానియా విశ్వవిద్యాలయం, రేపటి పౌరులు, పల్లెటూరు, రక్తదానము, అవినీతి, కరోన, మనోవేదన, తొలిరాత్రి మొదలైనవన్నీ వ్యక్తి, కుటుంబం,




సమాజం, ప్రాంతం, దేశం తదితర విషయాల క్రిందికి వస్తాయి. ఇందులో ప్రేమ, సేవ, త్యాగం, సంబంధం, ఆత్మీయత, అనురాగం, ఉపకారం, సహకారం, సౌజన్యం, సౌశీల్యం, గౌరవం... ఇలా ఎన్నెన్నో విషయాలు ఈ అన్నిటిలో అల్లుకుపోయినై. ఇవన్నీ ఎందుకంటే కృష్ణశాస్త్రి గారి ఈ క్రింది పద్యమే అందుకు సమాధానం. సౌరభములేల చిమ్ము పుష్ప వ్రజంబు చంద్రికలనేల వెదజల్లు చందమామ ఏల సలిలంబు పారు, గాడ్పేల విసరు ఏల నా హృదయంబు ప్రేమించు నిన్ను.

ఈ పుష్పాలు సువాసనలు వెదజల్లడానికి, చంద్రుడు వెన్నెలలు ప్రసరించ డానికి, నీరు పారడానికి, గాలి వీయడానికి ప్రేమ కారణం. అర్ధ అష్టోత్తర శత ఖండికలలో ఇన్ని పద్యాలు వెల్వరించడానికి కూడా ఆ ప్రేమే కారణం.భాషమీద, పద్యం మీద, ఆయా అంశాలలోని అంతర్గత గుణశీలాల మీద ఉన్న ఆసక్తే ఇన్ని ఖండికలు వ్రాయడానికి కారణమైంది. అమ్మ కమ్మని పలుకుల యటుల నుండు తెనుగు భాషలో తేనెల తియ్యదనము పలుకు పలుకున కోయిల కులుకునుండు విరియు నందాలు చందన మరులు గొలుపు.

**(తెలుగు భాష)**

బాగుంది; మాతృభాషకన్న మాధుర్యమేలేదు... ఇందులో మరో పద్య పాదంతీయని పద్యాలన్నారు కవి ఒకచోట, భాష తీయనిదే: పద్యాలు తీయనివే. అమ్మ పాలవోలె కమ్మని రుచి కల్గినవే... కాని భారతీయులకున్నంత పరభాషా వ్యామోహం (ముఖ్యంగా తెలుగువారికి) మరెవ్వరికీలేదు.

మాతృ భాషయన్న మాతృదేశమన్న / మమత లేనివాడు మనుజుడగునె... అన్నారొక కవి. మనుషులు మనుషులుగా మెలగానే తపనతో వచ్చినదే భాషాభిమానం. అదే ఈ ఖండికలో కనిపిస్తుంది.

ఇక అమ్మ-నాన్న ఖండికలోని 16 పద్యాలు మాతృ పితృ భక్తికి (మాతృ దేవోభవ, పితృదేవోభవ) తార్కాణాలుగా నిలుస్తాయి.

ఎల్లలోక జనుల నేలెడి ప్రభువుకు తల్లి దీవెనుండు తరచిచూడ ! అమ్మచెంతనున్న నానందముప్పొంగు నమ్మ ప్రేమ యిచ్చు నాత్మబలము

అందుకే ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్న సామెత పుట్టింది. ఇక ఇందులోని నాన్నపై వ్రాసిన మత్తకోకిల పద్యం (ఆట నేర్పును పాట నేర్పును అన్ని నేర్పును నాన్నరా!) మనసులో నిలిచిపోతుంది. నాన్నపై ఇన్ని మంచి పద్యాలు ఇంతవరకెవరూ వ్రాయలేదేమో!

అంతా బాగుంది! అందరికీ నీరాజనం (ఆరతి--హారతి) అంటే మంగళహారతి పట్టె శుభం పలికిన పద్య ఖండకావ్య సంపుటికి ఇదే ఆహ్వానం. కవికి అభినందన పూర్వక ఆశీస్సులు.



- ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి
తెలుగుశాఖ పూర్వాధ్యక్షులు
ఉస్మానియా విశ్వవిద్యాలయం

# విలువలను పాదుకొల్పిన శతకం

తెలుగు సాహిత్యంలో విశిష్టమైన ప్రక్రియ శతకం. తెలుగు సాహితీ కేదారంలో శతకం వేయేళ్ల పంట. పండిత పామర జన రంజకంగా శతక ప్రక్రియ వర్ధిల్లుతున్నది. 'శతేన ప్రోక్తం శతకం' అన్నారు అమృతానంద యోగి తన అలంకార సంగ్రహంలో. నూరు పద్యములు కలిగినది శతకం. సంఖ్యా మకుట ఛందో ముక్తకాది నియమాలు కలిగినది. సాధారణంగా కవులు తమ సాహిత్యారంభంలో శతకాలను రాస్తూ ఉండడం గమనించవచ్చు. మరి కొంతమంది సాహితీ సంద్రపు లోతులను తరచి చూసిన తదుపరి పరిపూర్ణతను సంతరించుకున్న అనంతరం మళ్లీ శతకాలను రాయడం గమనించవచ్చు. ఈ రెండవ కోవకు చెందిన శతకమే డాక్టర్ తూర్పు మల్లారెడ్డి గారి యాదగిరి నరసింహ శతకం. ఇది భక్తి శతకం. భక్తి మార్గం ద్వారా సామాజిక స్పృహను తట్టి లేపిన శతకం. పాఠకులలో జీవన విలువలను పాదుకొల్పడానికి ఈ శతకం ఇతోధికంగా తోడ్పడుతుంది.




**'స్వార్ధ బుద్ధిని తొలగించి సరసిజాక్ష**
ప్రజల హితము కొరకు నేను పాటుపడెడి
బుద్ధినివ్వుము ' అని యాదగిరి లక్ష్మీనరసింహస్వామి నీ ప్రార్థించడం కవి స్వార్థరహితమైన సమాజాన్ని కాంక్షిస్తున్న వైనాన్ని తెలియపరుస్తున్నది.

అహం ఈ భూమండలంపై అనేక అనర్థాలకు కారణం. నరసింహ స్వామి నామస్మరణమే అహం అణచివేయుటకు మార్గమని చెప్తూ

'అహము పెరుగంగ జనులెల్ల అవని మీద
చేయరానట్టి పనులెల్ల చేయగలరు' అంటూ కవి ఆవేదన చెందారు. ఈ అహం పెరగడానికి కారణం దైవ భావన క్షీణించడమే ( 47వ పద్యం) అని తేల్చి చెప్పారు. డబ్బుకు ఈ లోకం దాసోహం అవుతున్న వేళ విలువలను వీడి మనిషి పతనమవుతున్న వైనాన్ని కవి ఈ శతకంలో చక్కగా ఆవిష్కరించారు.

'నీతి నియమాలు విడిచియు నిజము నణచి
ధర్మసత్యాలు వీడి దుష్కర్మ చేసి
ధనము పొందుటే ఘనమయ్యె ధరణి లోన '
అంటూ లోక రీతిని కుండ బద్దలు కొట్టారు.

రోజురోజుకు సమాజంలో అవినీతి లంచగొండితనం తీవ్ర రూపం దాల్చుతున్నాయి. దీని పట్ల కవి నిరసన ఈ పద్యాల్లో వ్యక్తం అయింది.

'పనులు ఏవైన లంచాలు పంచవలయు
ప్రతి పనికి ఇంత అనుచును పరువు విడిచి
సంతలో నమ్ముచుండిరి సంతకముల ' అంటూ అవినీతిపరుల బండారాన్ని బట్ట బయలు చేశారు. విలువలన్నీ వదిలేసి లంచాలు స్వీకరించడం, రాజీ పడడం, లౌక్యంగా వ్యవహరించడమే ఈరోజు మనిషి బ్రతుకుగా మారిందని ( 51వ పద్యం ) ఆవేదన వ్యక్తం చేశారు.

రోజురోజుకు స్త్రీలకు రక్షణ లేని భయంకరమైన పరిస్థితులు దాపురిస్తున్నాయి. స్త్రీల పట్ల అమానుషంగా ప్రవర్తించే రాక్షసులకు కఠిన శిక్షలు వేసే చట్టాలు ఉండాలని కవి ఈ శతకం ద్వారా కాంక్షించారు.

'వావి వరుసలు మరచియు వయసు గనక
మానభంగాలు చేసెడి దానవులకు
కఠిన శిక్షల చట్టాలు కనగవలయు ' అని స్త్రీల రక్షణ కొరకై నినదించారు. అలాగే వరకట్నాలపై నిరసన కూడా ఈ శతకంలో కనిపిస్తుంది.

'కన్యలందచందమ్ముల గణన లేదు
చదువు సంస్కార గుణముల శ్రద్ధ లేదు
భూరి కట్నం ఉన్న జరుగు నారి పెండ్లి'
అనే పద్యంలో అమ్మాయి అందచందాల కన్నా, చదువు కన్నా, గుణం కన్నా వరకట్నమే ప్రధానమైపోయిన దుస్థితిని కళ్ళ ముందు ఉంచారు.

ఎంత ఐశ్వర్యం ఉన్నా దాన గుణం లేకపోతే అది వ్యర్థమే అని అంటారు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి గారు.

' ఎంత ఐశ్వర్యమున్నను నేమి ఫలము
దానధర్మము చేయని ద్రవ్య మేల?
పార లేనట్టి నీరెల్ల పాచి పట్టు ' అంటూ చక్కని ఉపమానంతో దానధర్మాలు చేయవలసిన ఆవశ్యకతను తెలియజేశారు.

ఇట్లా చెప్పుకుంటూ పోతే ఈ శతకంలోని ప్రతి పద్యం ఊటంకించదగినదే. శ్రీమహావిష్ణువు పట్ల తన అపార మైన భక్తిని చాటుతూనే మరోవైపు సమాజంలోని అపసవ్యాలను ఎత్తిచూపారు కవి. పద్యాలన్నీ సరళ సుందరంగా ఉన్నాయి.

పెరుగుతున్న టెక్నాలజీ, విపరీతపు పోకడల సామాజిక మాధ్యమాల ప్రభావంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నేటి తరం విద్యార్థులకు తప్పక నేర్పించవలసిన పద్యాలు ఇవి. విలువలను పాదుకొలిపే యాదగిరి నరసింహ శతకానికి స్వాగతం పలుకుతూ గురుతుల్యులు డాక్టర్ తూర్పు మల్లారెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



- డాక్టర్ సాగర్ల సత్తయ్య
7989117415

# పక్కా ప్రణాళికతో జాతీయ నులిపురుగుల దినోత్సవం నిర్వహించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం ( నట్టల నివారణ) 10-02-2025, మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి పీహెచ్సీ, మండల స్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ ఇ ఓ నరేష్ మాట్లాడుతూ ఆరు నెలలకు ఒకసారి ప్రతి సంవత్సరం రెండుసార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్ వేయడం జరుగుతుందని, ఒకటి నుంచి రెండు సంవత్సరాల వరకు సగం టాబ్లెట్ ని రెండు చెంచాల మధ్య సగం మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, రెండు నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు పూర్తిగా ఆల్బెండజోలు మాత్ర పొడి చేసి కొద్దిగా నీరు కలిపి ఇవ్వాలని, మూడు నుంచి 19 సంవత్సరాలలో పిల్లలకి ఆల్బెండజోల్ టాబ్లెట్ మొత్తము నమలి మింగే లాగా చూడాలని అన్ని లైన్ డిపార్ట్మెంట్స్ అన్నీ కూడా సహాయ సహకారాలతో ఈ ప్రోగ్రాం విజయవంతం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఆరుబయట వట్టికాలతో ఆడుకొనుట, చేతులు కడుక్కోకుండా ఆహారం భుజించుట బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయుట అపరిశుభ్ర పరిసరాల వల్ల ఇది సంక్రమిస్తాయని పేర్కొంటూ, నులిపురుగుల ప్రభావం వల్ల పిల్లలు రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, విరేచనాలు బరువు తగ్గడం గ్రహించవచ్చని కావున ఆల్బెండజోల్ మాత్ర నులిపురుగుల సంక్రమణ నియంత్రంచటంలో సహాయపడుతోందని, రక్తహీనతను నియంత్రిస్తుందని పోషకాలను మెరుగుపరుస్తుందని, ఏకాగ్రత నేర్చు కోగల సామర్థ్యం, కళాశాలలో, పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో హాజరును మెరుగుపరుస్తుందని, నులిపురుగుల వ్యాప్తిని తగ్గించి సమాజానికి మేలు చేస్తుందని పేర్కొన్నారు.

## 16న యోషిత హౌసింగ్ ఇన్ఫ్రా ప్రారంభం



**విశ్వంభర, హైదరాబాద్:** కె పీ హెచ్ బీ యోషితా ఇన్ఫ్రా కార్యాలయంలో ప్రెసిడెంట్ కె వీ లోకేశ్వర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కమలాకర్ మాట్లాడుతూ ఈ నెల 16/02/25 నాడు 250 ఎకరాలలో యేషిత ఇన్ఫ్రా నూతన వెంచేర్ షాద్ నగర్ బెంగళూరు హైవే యందు లాంఛ్ చేయడం జరుగుతుందని అన్నారు. కావున కస్టమర్‌లు తొందరగా ఓపెన్ ప్లాట్‌లు బుక్ చేస్కోగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు.

## వివాహానికి హాజరైన కొండూరు శంకర్



**విశ్వంభర, రామన్నపేట:** హైదరాబాదులో జరిగిన రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ కుమార్తె వివాహానికి యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల రజక సంఘం అధ్యక్షులు కొండూరు శంకర్, జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్యలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా మల్లు అనంతములు వర్ధంతి



**విశ్వంభర, హైదరాబాద్:** దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత (లెట్) మల్లు అనంత శ్రీరములు 36వ వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారి కుమారుడు మల్లు శివరాం, డాక్టర్ దేవసేన, బాలకృష్ణ, నాగేందర్ గుప్త, కళ్యాణ్, కాంగ్రెస్ సీనియర్ మహిళా నేత లలిత, పుష్పాంజలి, వందనం రాజు, నవీన, రాణి పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన సిఎన్ రెడ్డి

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువ



నగిరి జిల్లా, వలిగొండ మండలం, ఆరూరు గ్రామస్తులైన తుమ్మల మురళి – సుజనా దంపతుల కూతురి వివాహానికి ప్రముఖ పారిశ్రామికవేత్త బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సి.ఎన్.రెడ్డి హాజరై నూతన వధూవరులని ఆశీర్వదించారు. ఆవుల బిక్షపతి, బాయి కాడి గణేష్, ఇక్బాల్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేసిన గుండు సుధాకర్



**విశ్వంభర, జనగామ జిల్లా:** దేవరుప్పుల మండలం, కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన రెడ్డిరాజుల శివమ్మ(80) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా వారి ఇంటికి వెళ్ళి వారి భౌతిక దేహాన్ని సందర్శించి వారి కుమారులు రెడ్డిరాజుల కృష్ణ,యాకన్న లను పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసిన జర్నలిస్ట్ గుండు సుధాకర్. కామారెడ్డి గూడెంమ్రిపెల్లి వెంకటేశ్వర్లు, కల్లూరి చంద్రశేఖర్,రెడ్డి రాజుల లాలయ్య, కొండ య్య,లాలయ్య, అంజయ్య, తదితరులున్నారు.

## పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధిస్తాం రామన్నపేట ఎంపీడీవో, ఎంఈఓ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రామన్నపేట మండల కేంద్రానికి చెందిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన విద్యార్థినిల స్పెషల్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా రామన్నపేట ఎంపీడీవో యాకూబ్ నాయక్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, రామన్నపేట ఎంఈఓ జ్యోతి చదువులో వెనుకబడిన విద్యార్థుల యొక్క వివరాలు తెలుసుకొని వారిని దత్తత తీసుకొని పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా 06.02.2025, గురువారం రోజున ఉదయం 05:30 నిమిషాలకు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి యొక్క స్టడీ అవర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చదువుకు అనుకూలంగా వారి పరిసరాలను ఉంచాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఎవరైతే పాఠశాలలో మొదటి ర్యాంకు తెచ్చుకుంటారో వారికి 5000 రూపాయలు బహుమతిగా ఇస్తానని ఎంపీడీవో యాకూబ్ నాయక్ తెలిపారు. నేటి విద్యార్థినిలు దేశం యొక్క ఆర్థిక స్థితిగతులను మార్చగలరని, దేశానికి ఆదర్శంగా విద్యార్థులు నిరవాలని సూచించారు. ఎంఈఓ జ్యోతి మాట్లాడుతూ, పాఠశాల హెడ్మాస్టర్‌గా 100% ఫలితాలు తీసుకురావడమే లక్ష్యంగా తోటి ఉపాధ్యాయులతో కలిసి పనిచేస్తానని తెలిపారు. పాఠశాల ఉపాధ్యా యులు సుజనా కుమారి, లక్ష్మీ సామ్రాజ్యం, స్వరూప రాణి, లక్ష్మి, ఎక్సిబా, ఎస్తేరు రాణి విద్యార్థుల యొక్క ఇండ్లకు వెళ్లి వారి యొక్క స్టడీ కార్యక్రమాన్ని పరిశీలించారు.

## ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణన ఆమోదం సందర్భంగా సంబరాలు

### సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం -షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**విశ్వంభర, రంగారెడ్డి జిల్లా :** ఫరూఖ్ నగర్ మండలంలోని నాగుల పల్లి గ్రామంలో ఎస్సీ వర్గీకరణ, బిసి కుల గణన అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా నిర్వహించిన సంబరాలలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అనంతరం షాద్ నగర్ నుండి ఈదులపల్లి వరకు బి.టి రోడ్డు వయా నాగులపల్లి 4.00 కి మీ (1.70 కోట్లు, నాగులపల్లి నుండి రాసమళ్ళ గూడ వరకు బీ.టీ రోడ్డు – 1.00 కి మీ (60 లక్షలు) పనులకు, గ్రామంలో ఎస్సీ ఎస్ డి ఎఫ్ 7.0 లక్షల నిధులతో ఎస్సీ కాలనీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీ తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారింది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మల్లు రవి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించినఅసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు. గతంలో సమగ్రకుటుంబ సర్వేచేసి ఫలితాలను కేవలం తమ రాజకీయ ప్రయోజనాలకు మాత్రమే వాడుకున్నారని మండిపడ్డారు. మండలపార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీఖాన్, అధ్యక్షుడు బాలరాజు గౌడ్, కొందుర్గ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు, రఘునాయక్, ఇబ్రహీం, అరుంధతి, రాజు, రాములుగౌడ్, యాదయ్య, బీరప్ప, పాల్గొన్నారు.

## ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా రూ.1.30 లక్షల మంజూరు



**విశ్వంభర, కడ్తాల్:** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, మండల పార్టీ అధ్యక్షుడు బీక్యా నాయక్ విలేకరుల సమావేశం నిర్వహించారు. నాయకులతో కలిసి మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గ కడ్తాల్ మండల్ వివిధ గ్రామాలకు ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం 28 పనులకు సిఆర్ఆర్ ఫండ్ ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 1.30 లక్షల నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా సంక్షేమ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని అన్నారు. శనివారం జరిగే కడ్తాల్ పట్టణంలో డ్రైనేజీ మరియు సీసీ రోడ్లకు 35 లక్షల నిధులు మంజూరైన అభివృద్ధి శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొంటారని, ప్రతి ఒక్కరు విచ్చేసి అభి వృద్ధి కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కిసాన్ సెల్ అధ్యక్షులు బాలరాజు, నాయకులు యాదగిరి రెడ్డి జంగీర్ అలి, సత్యం యాదవ్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, మండల యూత్ అధ్యక్షులు బోసురవి, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రోళ్ల శ్రీకాంత్, రమేష్ నాయక్, సెవ్యా, శ్రీను , తదితరులు ఉన్నారు.

## ఘనంగా గీతం ప్రమాణ - 2025 ప్రారంభం

### మూడు రోజుల పాటు కొనసాగనున్న విద్యార్థుల వేడుక



**విశ్వంభర, హైదరాబాదు:** గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వార్షిక ఉత్సవం ప్రమాణ-2025 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సాంకేతిక, సాంస్కృతిక, సంక్షేమ కార్యక్రమాల మేలు కలయిక అయిన ఈ వేడుక ప్రారంభోత్సవంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ సీహెచ్, రూపేష్ ముఖ్య అతిథిగా ఎస్ వైఎన్‌వైసిఎస్ గ్రూపు ముఖ్య కార్య నిర్వహణాధికారి, వ్యవస్థాపకుడు శ్రహంజ్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. విశేషమైన విజయాల కోసం కృషి చేయాలని, అత్యుత్తమ ప్రదర్శనకు తమను తాము సన్నద్ధం చేసుకోవాలంటూ విద్యార్థులను ఎస్పీ ప్రేరేపించారు. హద్దులను అధిగమించి ఆయా వ్యక్తుల అభిరుచులు, ఆసక్తులకు అనుగుణంగా జీవితంలో రాణించాలని శ్రహంజ్ సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, ప్రమాణ – 2025 అధ్యాపక సలహాదారు డాక్టర్ పి.త్రినాథరావు, డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ప్రతినిధులు, పలువురు అధ్యాపకులు, ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు. విద్యార్థులంతా క్రమశిక్షణతో ఆయా కార్యక్రమాలలో పాల్గొని, ఈమూడు రోజుల వేడుకను విజయవంతం చేయాలనికోరారు.

## అక్రమ సంబంధం పెట్టుకుందని భార్యపై హత్యాయత్నం

**విశ్వంభర, ఎల్బీనగర్:** అక్రమ సంబంధం పెట్టుకుందనే విషయంలో గొడవపడి భార్యపై హత్యాయత్నం చేసిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ తాటి కోలుకు చెందిన పబ్బ వెంకటేష్ (36), సునీత (33)లకు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుతెరువు కోసం నగరానికి వచ్చి ఆర్కేపురంలో నివసిస్తున్నారు. వెంకటేష్ ఆటో డ్రైవర్‌గా చేస్తుండగా సునిత ఇండ్లలో పనులు చేస్తుంది. వీరికి ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉంది. సునీత వేరే వ్యక్తులతో అక్రమ సంబంధం పెట్టుకుందని వెంకటేష్‌కు అనుమానం. ఇదే విషయంలో అనేకసార్లు వీరిద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఎంత చెప్పినా భార్య వినటం లేదని శుక్రవారం ఉదయం గొడవపడి ఆమె తలను గోడకేసి కొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడి రక్తం రావడంతో చనిపోయిందని భయపడ్డ వెంకటేష్ ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చైతన్యపురి స్టేషన్ పరిధిలో కావడంతో సమాచారం ఇచ్చారు. చైతన్యపురి ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడ్డ సునీతను చికిత్స నిమిత్తం ఓమ్ని ఆసుపత్రిలో చేర్పించారు. సునీత కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో బాధితురాలు సోదరులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.

## పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్‌లో యువకుల చేరికలు



**విశ్వంభర,ఎల్బీనగర్:** పారా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్స్‌లో యువకులు చేరారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని తగరం సైదులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పి.వీరయ్య సమక్షంలో, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీగా నాగెల్లి మధు ను, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జాయింట్ సెక్రెటరీ సూర కమలాకర్ లను నాయకులుగా ఎన్నుకున్నారు.రాష్ట్ర జనరల్ సెక్రెటరీ దార్ల అజయ్ నూతనంగా ఎన్నుకోబడిన వారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు దాసరపు చిరంజీవి, సుమన్, ఎస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలి



**విశ్వంభర, హైదరాబాద్:** బోయిన్‌పల్లిలోని ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ దగ్గర జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని, ప్రతి ఉదయం, వందలాది మంది పిల్లలు, ఉద్యోగస్థులు ఎమ్ఎమ్ఆర్ గార్డెన్ నుండి అవతలి వైపుకు రోడ్డు దాటుతున్నారని, కానీ ఇక్కడ జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో వేగంగా వెళ్లే వాహనాల కారణంగా గణనీయమైన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. ప్రస్తుత పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా ఉందని. ఈ ప్రాంతంలోని విద్యార్థులు, ఉద్యోగస్థుల భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు తగ్గి పాదచారులకు సురక్షితమైన వాతావరణం లభిస్తుందని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకుని ప్రమాదాలను అరికట్టాలని కోరారు. వీఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నవీన్ వల్లం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆ పరిసర ప్రాంతాలను పరిశీలించి వివరాలు తెలియజేశారు.

## కుంకుడుపాముల వాసికి డాక్టరేట్



**విశ్వంభర, రామన్నపేట:** కుంకుడుపాముల గ్రామానికి చెందిన నిమ్మరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆంధ్ర యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందారు. డాక్టర్ ఎల్.కృష్ణకాంత్ రెడ్డి, డాక్టర్.హిమబిందు పర్యవేక్షణలో రసాయన శాస్త్రంలో "టోటల్ సింతసిస్ ఆఫ్ లాక్టోన్ కంటైనింగ్ నేచురల్ ప్రొడక్ట్స్ సుమాల్యాక్టిన్ ఏ. పాండన్ గోలైడ్ 1 అండ్ విట్టరీలైడ్ ఏ" అనే క్యాన్సర్ పరిశోధనకు గాను డాక్టరేట్ పట్టా లభించింది. నిమ్మరెడ్డి రాజశేఖర్ రెడ్డి తల్లిదండ్రులు బాల్ రెడ్డి-లక్ష్మమ్మలు. ప్రస్తుతం అరజెన్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్‌లో అసిస్టెంట్ సైంటిస్ట్‌గా పని చేస్తు న్నారు. డాక్టరేట్‌ను సాధించిన రాజశేఖర్ రెడ్డిని కుంకుడు పాముల గ్రామస్తులు అభినందించారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులకు డప్పులు బహుకరణ



**విశ్వంభర, రామన్నపేట:** మంద కృష్ణ మాదిగ లక్ష డప్పులు – వేల గొంతులు నినాదంతో హైదరాబాదులో నిర్వహించే బహిరంగ సభకు మద్దతు తెలుపుతూ యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, పల్లివాడ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులకు, రామన్నపేట మార్కెట్ కమిటీ మాజీ వైస్-చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ 10 డప్పులను, టిఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి కళ్ళెం స్వామి 3 డప్పులను తమ మద్దతు తెలుపుతూ ఎమ్మార్పీఎస్ నాయకులకు బహుమతిగా అందజేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలోని, మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులకు తమ మద్దతు తెలిపారు.

## కబడ్డీ పోటీలు ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ మౌనిక



**విశ్వంభర, చింతపల్లి :** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు దేవరకొండ అడిషనల్ ఎస్పీ మౌనిక తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆమె ప్రారంభించారు. మండల స్థాయిలో మొత్తం 25 టీమ్స్ వచ్చినట్లు వారు తెలిపారు. మండల స్థాయిలో గెలుపొందిన టీమ్స్ ను డివిజన్ స్థాయిలో ఆడించి, డివిజన్ స్థాయిలో గెలుపొందిన అభ్యర్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంచడానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ నవీన్ కుమార్, ఎమ్మార్వో రవికాంత్ శర్మ, ఎంపిడిఓ సుజాత, ఎస్సై యాదయ్య, ఎంఈఓ అంజయ్య, వివిధ పాఠశాలల పీఈటిలు, వివిధ గ్రామాల యువకులు, క్రీడా అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు




**విశ్వంభర, మహబూబాబాద్ :** మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రామ దేవత బొడ్రాయి ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ చేతులమీదుగా చేసారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ ఈనెల 12వ.తేదీన జరిగే బొడ్రాయి ఉత్సవానికి పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. నిత్యం మానుకోట ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకొంటూ అందరూ ఐక్యతతో ముందుకెళ్లే విధంగా ఆశీస్సులు అందజేస్తున్న బొడ్రాయి తల్లి సర్వ శ్రేష్టశుభప్రదం అని అన్నారు. కుల మత బేధాలు లేకుండా ప్రతిఒక్కరూ ఈ ఉత్సవంలో పాల్గొని తల్లి ఆశీస్సులు అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి కమిటీ సభ్యులు మదన్ లోయ, పిల్లి సుధాకర్, ఎడ్ల రమేష్, ఆకుల హరిప్రసాద్, శంతన్ రామరాజు, గోనె శ్యామ్, పద్మం ప్రవీణ్, సిరిపురం వీరన్న, జంగాల నరసింహారావు, మురళీ తదితరులు పాల్గొన్నారు.

విశ్వంభర V3 NEWS

## త్యాగానికి ప్రతిరూపం రమాబాయి అంబేద్కర్



**విశ్వంభర, రామన్నపేట:** రమాబాయి అంబేద్కర్ 128వ జయంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, కక్కిరేణి గ్రామంలో అంబేద్కర్ సెంటర్‌లో జయంతి నిర్వహించారు. రమాబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక కార్యకర్త వేముల సైదులు పాల్గొని మాట్లాడుతూ, డా.బి.ఆర్.అంబేద్కర్ ఎదుగుదలలో ఆమె అందించిన సహకారం , త్యాగం వెలకట్టలేనిదని, అలాగే ఒక వ్యక్తి లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ లక్ష్య సాధనకు కష్టపడుతున్న సమయంలో జీవిత భాగస్వామి నుంచి పూర్తి సహకారం అందినట్లైతే ఎంతటి కష్టమైన లక్ష్యాన్నైనా సునాయాసంగా చేదించవచ్చునని, దానికి చక్కటి ఉదాహరణ శ్రీమతి రమాబాయి అంబేద్కర్ కు ఇచ్చిన సహకారమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కన్నేబోయిన జగన్, యాదయ్య, ముప్పిడి దయాకర్, అంకిరెడ్డి యాదయ్య, నల్ల ప్రసాద్, కళ్లెం లక్ష్మణ్, కొంపెల్లి నరసింహ, నరేష్, గూడపూరి విష్ణు, బాసాని సత్తయ్య, కట్ట సుశీల, యశోద, భద్రమ్మ, కొన్నే రాజు, సైదులు, సోములు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలి



**విశ్వంభర, షాద్ నగర్:** నియోజకవర్గ ముఖ్య కూడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ మాట్లాడుతూ హైదరాబాద్ లో ఫిబ్రవరి 9,10, సమావేశాలు ఉంటుందని 9వ తేదీన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెమినార్‌కు ముఖ్యఅతిథిగా విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరువుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయ త్నిస్తుందని, విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. అంబేద్కర్, భగత్ సింగ్,పెరియర్‌మహనీయుల జీవితచరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగిస్తున్నారని అన్నారు.

## బీసీల పక్షపాతి రేవంత్ రెడ్డి : హనుమంతరావు



**విశ్వంభర, హైదరాబాదు :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల పక్షపాతి అని శుక్రవారం నాడు హైదరాబాద్ గాంధీ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అన్నారు. కులగణన చేసి బీసీలకు మేము న్యాయం చేస్తున్నామని సూర్యాపేట లో రాహుల్ గాంధీ తో సభ పెడుతున్నామని ఎస్సి రిజర్వేషన్ చేసినందుకు గజ్వేల్ లో మలికార్జున ఖర్గే తో సభ పెడుతున్నాం సూర్యాపేట, గజ్వేల్ సభకు నా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన జరగాలని అసెంబ్లీ లో బిల్ పెట్టారు విజయ భాస్కర్ రెడ్డి తో సూర్యాపేటలో సభ పెడితే 2లక్షల మంది వచ్చారు. బీజేపీ మీద పోరాటం చేయాలి ,బిజేపి కి రిజర్వేషన్ ఇవ్వాలని లేదు అమిత్ షా అంబేద్కర్ ను అవమానించాడు స్వతంత్ర్యాన్ని అవమానిస్తున్నారు. ఎక్కడ ఎవరికి అన్యాయం జరిగినా నేను అక్కడికి పోయి న్యాయ పోరాటం చేస్తున్న అని అన్నారు. విలేకరుల సమావేశంలో హనుమంతరావు తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ యాదవ్ పాల్గొన్నారు.

## నైనాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ రాష్ట్ర ఆరోగ్య డైరెక్టర్ విసిట్



**విశ్వంభర, నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల పీహెచ్సీ పరిధిలోని నైనాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్‌ను రాష్ట్ర ఆరోగ్య డైరెక్టర్ బి.రవీంద్ర నాయక్ ,జిల్లా ఆరోగ్య అధికారి జి.మురళీధర్ తో కలిసి శుక్రవారం ఆకస్మిక విసిట్ చేశారు.ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు.12 ప్యాకేజీల సేవల పై ఆరా తీశారు. దీర్ఘకాలిక బిపి,షుగర్ తదితర వ్యాధిగ్రస్తులు ఎంతమంది ఉన్నారని,వారికం దుతున్న సర్వీస్ లపై స్థానిక వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డి. హెచ్ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ..మందిర్ లో స్టాఫ్, రోగులకు అవసరమైన మెడిసిన్ సరిగా లేనిపక్షంలో సంబంధిత జిల్లా వైద్యాధికారి ద్వారా తనకు సమాచారమందించాలన్నారు.సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్స్ డా.శారద, డా.రమ్య,సిహెచ్ఓ శాంతమ్మ,హెచ్ ఇ ఓ యాకయ్య,పి హెచ్ ఎన్ రజిని,సూపర్వైజర్లు వసంతకుమారి,షాహిన్ సుల్తాన,ఎంఎల్ హెచ్ పి వినీత్,ఏఎన్ఎం రమ,ఆశా వర్కర్లు మహేశ్వరి, శారద పాల్గొన్నారు.

## మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి




**విశ్వంభర, దోమ:** మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో శుక్రవారం ఫిషరీస్ సిడిపి, డిఎం 12 .25 లక్షల నిధుల ద్వారా నూతన మత్స్యకారుల సంఘం భవనాన్ని దోమ మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. మత్స్యకారుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మత్స్యకారులను లక్షాధికారులుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమీకృ మత్స్య అభివృద్ధి పథకం చేపట్టిందన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నివసించే వారికి చేపల పెంపకం ద్వారా జీవనోపాధి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, గుండాల్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అంజిలయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రమేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిరెడ్డి , యాదయ్య సాగర్, శేఖర్, మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ అధికారి సమీక్షా సమావేశం



**విశ్వంభర, మహబూబాబాద్:** విద్యాశాఖ పై ప్రధానోపాధ్యాయులు, ప్రోగ్రాం ఆఫీసర్స్, ఎంఈఓ లతో జూమ్ ద్వారా సమీక్ష సమావేశం జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రవీందర్ రెడ్డి నిర్వహించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నుండి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఎంఈఓ లతో విద్యా శాఖ ప్రోగ్రాం అధికారులతో పదవ తరగతి లో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం పూర్తిగా వినియోగించుకోవాలి ఐఎఫ్బి ప్యానల్స్ ని పూర్తిగా వినియోగించుకోవాలి అదేవిధంగా ఎనిమిదో తరగతి 9వ తరగతి విద్యార్థులతో బెస్ట్ విషెస్ ఆర్ ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నటువంటి ప్రదర్శించాలి తక్కువ మార్కులు వస్తున్నటువంటి విద్యార్థులు కృంగిపోకుండా తల్లిదండ్రులతో మాట్లాడి కౌన్సిలింగ్ ద్వారా వారి ప్రదర్శన మెరుగుపడే విధంగా ప్రయత్నం చేయాలి. ఎఫ్ ఎల్ ఎన్, ఎల్ఐపి లలో విద్యార్థుల యొక్క బేస్ లైన్ మరియు మిడ్లైన్ ఫలితాలను నమోదు చేయడం త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్స్ కోఆర్డినేటర్ గా మైదానం చంద్రశేఖర్ ఆజాద్, క్వాలిటీ కోఆర్డినేటర్ అదేవిధంగా అప్పారావు, డిస్టిక్ సైన్స్ ఆఫీసర్ హాజరయ్యారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు పట్టణ కేంద్రంలోనిప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు స్వయంపరిపాలన దినోత్సవము ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల విద్యార్థినులు ఏటీడీవో గా శిరీష, డిటిడిఓగా నందిని, హెచ్ ఎంగా గీతాంజలి, హెచ్ డబ్ల్యుఓగా, రేణుక బాధ్యతలు నిర్వర్తించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధన చేయడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ గోపాల్ ఉపాధ్యాయులు విమల, జ్యోతి, కవిత, కీర్తి, శంభవి, సంతోషి లక్షిణ, సంచిత, స్వాతి, తదితరలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి



**విశ్వంభర, హైదరాబాదు :** హైదరాబాద్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ పంచాయతీ కార్య దర్శుల సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ పంచాయతీ కార్యదర్శిల సమస్త సమస్యల పరిష్కార సాధనకై జరిగిన రాష్ట్ర సదస్సు . ఫోరం అధ్యక్షుడు సందిళ్ళ బలరాం అధ్యక్షతన కొనసాగిన సదస్సులో మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల యొక్క సర్వీససుని వారి నియామక తేదీ నుండి పరిగణిస్తూ ప్రోబేషన్ కాలాన్ని నాలుగు సంవత్సరాల నుండి రెండు సంవత్సరాలకు కుదించాలని వారందరికీ ఒకే క్రమ వర్గీకరణ తేదీ ఉండే విధంగా చూడాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న 12769 గ్రామ పంచాయతీలను వెంటనే జనాభా ప్రాతిపదికన పునర్వ్యవస్థీకరణ చేసి క్యాడర్ స్ట్రెంత్ నిర్ధారణ చేయాలని ఔట్ సోర్సింగ్ పంచాయితీ సెక్రటరీ లను జూనియర్ పంచాయతీ సెక్రెటరీలుగా గుర్తించి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని గ్రామ పంచాయతీలను గ్రేడ్‌ల వారీగా విభజించాలి. అంతేకాకుండా రాష్ట్రంలో ఎంతోకాలంగా పదోన్నతులు పొందని వారిని వివిధ గ్రేడ్ లలో ఖాళీగా ఉన్న పోస్టులలో భర్తీ చేయాలని గత ప్రభుత్వం తెచ్చిన జీవో నెంబర్ 317 వలన స్థానికత కోల్పోయి సుదూర ప్రాంతాలకు బదిలీ అయి వెళ్లి పంచాయతీ కార్యదర్శులను వెంటనే వారి సొంత జిల్లాలకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. బిల్ కలెక్టర్ల, కారోబార్‌ల సమస్యలను పరిష్కరించాలని మంచి గౌరవ వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాడు. కార్యక్రమానికి అతిథులుగా విచ్చేసిన టీఎన్జీవో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, ముజీబ్‌లు నూతన సంవత్సరం డైలీ క్యాలెండర్ ఆవిష్కరించారు. అతిథులను ఫోరం అధ్యక్షుడు బలరాం ఉపాధ్యక్షులు కల్పన రమాదేవిలు సత్కరించారు. పర్వతాలు ఫోరం నేతలు వెంకటరమణ శ్రావణ్ కుమార్, రంజిత్ కుమార్, సదానందం, రఫీ, నిరంజన్ శశి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం



**విశ్వంభర, దోమ :** తెలంగాణ శాసనసభలో ఈనెల 4న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్‌లో ఉన్న బీసీ కుల గణన, అలాగే ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం దోమ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. రేవంత్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల పిఎసిఎస్ చైర్మన్ యాదవరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బీసీ కులాల చేసి బీసీలకు 42 శాతం వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషకరమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేయడంతో వారికి రిజర్వేషన్‌లతో న్యాయం జరుగుతుందన్నారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధ్య క్షులు బందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ రెడ్డి, అంతిరెడ్డి, రమేష్ గౌడ్, శేఖర్, యాదయ్య సాగర్, ఎమ్మార్పీఎస్ నాయకులు దస్తయ్య, శ్రీను, పాల్గొన్నారు.

## బీసి కులగణన పేరుతో బీసీల నెత్తిన బస్మాసుర హస్తం

### బీసీల సామాజిక, రాజకీయ చైతన్యం పై ఉక్కుపాదం మోపుతున్న కాంగ్రెస్ సర్కాం



**విశ్వంభర, బోడుప్పల్:** రాష్ట్ర శాసనసభ సాక్షిగా బీసీ కుల గణన వివరాలు తెలిపిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ల పట్ల వారి చిత్తశుద్ధి ఏరకంగా ఉందో తెలుస్తుంది అని బిజెపి రాష్ట్ర నాయకులు సిలివేరు శంకర్ ప్రజాపతి అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గానీ, గత ప్రభుత్వం 2014లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం గానీ బీసీల జనాభా 51 శాతం కన్నా ఎక్కువ. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కుల గణన తరువాత కేవలం 56 శాతం అంటే కుల గణన ఎంత అశాస్త్రీయమైన పద్ధతిలో జరిగిందో తెలుస్తుంది. బీసీ ల గణనలో ముస్లిం బీసీ లు కూడా ఉన్నారని చెప్పడం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. బీసీ కుల గణన పేరుతో బీసీ ల జనాభా గణనీయంగా తగ్గిందని ఓసీ ల జనాభా పెరిగిందని వెల్లడించడం కాంగ్రెస్ కుటిల రాజకీయాలకు నిదర్శనం. సమగ్ర బీసీ ల లెక్కలే ఇంత దారుణంగా వెల్లడించిన వారు రేపు కులాల వారీగా వెల్లడించే లెక్కలు కూడా తప్పుల తడకగానే వెల్లడిస్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ తమ వైఖరి ఖచ్చితంగా చెప్పకుండా దొంకతిరుగుడుగా వ్యవహరిస్తోంది. ప్రకించించిన ప్రతి హామీని నెరవేర్చకపోగా బీసీ, ఎస్సి, ఎస్టి, ఓసీ, మైనారిటీ పేర్లతో వివాదాలుకు తెరదీసి ప్రజలను అయోమయంలో పడేస్తున్నారు. మంత్రి పదవులు మొదలుకొని కమీషన్ల చైర్మన్ల పదవులదాకా బీసీల పట్ల వివక్ష చూపి కాంగ్రెస్ కపట ప్రేమను నటిస్తుంది. ఆరు గ్యారెంటీల అమలులో గోరంగా విఫలమైన కాంగ్రెస్, రాష్ట్ర ప్రజలను అయోమయంలోకి నెట్టింది. రాజకీయంగా ఎన్ని ఎత్తుగడలేసినా, ఎన్ని అవాంతరాలు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న బీసీలు తమ కులాల ఆత్మగౌరవం కోసం, సామాజిక తెలంగాణ కోసం, రాజకీయ క్షేత్రంలో తమ వాటా కోసం, ప్రాతినిధ్యం కోసం పోరాటం చేస్తూనే తగిన గుణపాఠం నేర్పిస్తారు.

## కేజీబీవీ పాఠశాలను అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, తొర్రూరు:** ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో తనిఖీ చేశారు. తొర్రూర్ మున్సిపల్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్ కేజీబీవీ పాఠశాలను శుక్రవారం, అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డిఓ గణేష్ ఎమ్మార్వో శ్రీనివాస్. మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపల్ ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందించుటకు కృషి చేస్తుందని కావున ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం కేజీబీవీ పరిసర ప్రాంతాలను కలియ తిరుగుతూ డైనింగ్ హాల్ నీట్‌గా ఉండడం చూసి ఉపాధ్యాయులను అభినందించారు. ఆహార నియమాలు పిల్లలకు ఇస్తున్న మెనూ పరిశీలించి పిల్లలకిస్తున్న ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. భోజన రుచికరంగా ఉంటుందా అని పిల్లల్ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టాక్ ఎంత ఉంది పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. టాయిలెట్స్‌ని క్షుణ్ణంగా పరిశీలించారు. మున్సిపల్ వాహనం వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టాస్వామి . కేజీబీవీ ప్రిన్సిపల్ శైలజ. హెల్త్ అసిస్టెంట్ రాజు. శానిటరీ ఇన్స్పెక్టర్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి ఎక్స్ లెంట్ స్కూల్‌లో యోగా శిక్షణ తరగతులు ప్రారంభం



**విశ్వంభర, జూలూరుపాడు :** పాపకొల్లు రోడ్ లోగల సాయి ఎక్స్ లెంట్ స్కూల్ నందు శుక్రవారం ఆయుష్ వారి ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ యోగ ట్రైనర్ ప్రమీల మాట్లాడుతూ పిల్లలు మరియు పెద్దలు ప్రతిరోజు యోగా చేయడం వల్ల మెరుగైన ఏకాగ్రత ఏర్పడుతుందని అన్నారు. ధ్యానం వలన మానసిక ఒత్తిడి తగ్గటంతో పాటు ప్రశాంతంగా ఉండడానికి సహాయ పడుతుందని తెలిపారు. అదే విధంగా మానసిక దృఢత్వానికి, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అంతేకాకుండా రోజువారి యోగా వలన మెదడు పనితీరు మెరుగుపడుతుందని, రక్త రక్తపోటు తగ్గటం, ఊపిరితిత్తులు సామర్థ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. యోగా మానసిక ఆందోళనను తగ్గించడంతోపాటు దీర్ఘకాలిక వెన్నునొప్పిని తగ్గిస్తుందని, మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెరను తగ్గిస్తుందని తెలిపారు. బరువు తగ్గడం, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గించడానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ నేటి తరానికి యోగా ఎంతో అవసరం అన్నారు. యాంత్రిక జీవితంలాగా ప్రతి విద్యార్థిపై చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపి స్తూ వ్యాయామానికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని,చిన్నతనం నుంచే గ్యాస్ ట్రబుల్, అనారోగ్య సమస్యలకు ఎక్కువ గురవుతున్నారని, యోగా కార్యక్ర మాలు సాయి ఎక్స్‌లెంట్‌నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ 8వ వార్షిక బ్రహ్మోత్సవాలు



**విశ్వంభర, హైదరాబాద్:** కరీంనగర్ పట్టణంలో శ్రీలక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఎనిమిదో వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో మంత్రి పొన్నం ప్రభాకర్. స్వామి వారి కళ్యాణంలో సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో రూ.10 లక్షల నిధులు మంజూరు



**విశ్వంభర, ఆమనగల్లు:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామపంచాయతీకి ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుంచి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు కావడం జరిగిందని మాజీ వైస్ ఎంపీపీ తెలిపారు. అందులో భాగంగా ఎస్సి కాలనీలో ఆమనగల్లు మండల మాజీ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ రెడ్డి పర్యటించి ఎస్సీ కాలనిలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని వెంటనే ఎమ్మెల్యే సహకారంతో పరిష్కరిస్తామని కాలనీవాసులకు తెలియజేశారు.

## మెసెంజర్ల సమస్యలు పరిష్కరించాలి



**విశ్వంభర, మహబూబాబాద్:** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా కోరుతూ మెసెంజర్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి, రాష్ట్ర భాద్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సొంత గ్రామం అర్పణపల్లి ఇంటి వద్ద కలిసి వినతి పత్రం అందజేశారు. మెసెంజర్లు ఎదుర్కొంటున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా ఎమ్మార్సీలో పని చేస్తూ..చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదిస్తున్న మెసెంజర్లకు వేతన సవరణలో న్యాయం చేయాలని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ మెసెంజర్ల రాష్ట్ర వ్యాప్తంగా 467 మంది తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్ ను గుర్తిస్తామని అన్నారు, అదేవిధంగా వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబడటానికి కృషి చేస్తామని, రెగ్యులరైజ్ చేయుటకు సీఎంకి విన్నవిస్తామని హామీ ఇచ్చారని భిక్షపతి తెలియచేసారు.

# పంచాయితీ ఎన్నికలకు శరవేగంగా ఏర్పాట్లు



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో పంచాయితీ ఎన్నికలకు శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది ఎన్నికల సంఘం. ఎన్నికలకు సంబంధించి నేడు మూడు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్, రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందికి శిక్షణ, పోలింగ్ కేంద్రాల ఫైనల్ వంటి కీలక పనులకు కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది.

**ఫ్రీ సింబల్స్ ప్రకటన..**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఫ్రీ సింబల్స్‌ను ప్రకటిస్తూ.. జిల్లా ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ, ప్రాంతీయ పార్టీల సింబల్స్‌తో పాటుగా మరో 30 ఫ్రీ సింబల్స్‌ను కేటాయించింది. ఈ ఇండిపెండెంట్‌గా పోటీచేసే వారు ఈ గుర్తుల్లో వేటినైనా ఎంపిక చేసుకోవచ్చు. వారికి ఈ గుర్తులనుకేటాయిస్తారు. ఒకే గుర్తును ఇద్దరు ఎంపిక చేసుకుంటే డ్రా విధానంలో ఎంపిక చేసి వారికి కేటాయిస్తారు. నాలుగు జాతీయ పార్టీలు ఉన్నాయి. వాటిలో కాంగ్రెస్‌కు చేయి గుర్తు, బీజేపీకి కమలం పువ్వు, ఆమ్ ఆద్మీ కి చీపురు, సీపీఎంకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు, గుర్తింపు పొందిన కేటగిరిలో ఎంఐఎంకు పతంగి, బీఆర్ఎస్‌కు కారు, టీడీపీకి సైకిల్, వైఎస్ఆర్‌సీపీకి ఫ్యాన్‌గుర్తులు కేటాయించారు. రిజిస్టర్డ్ పార్టీల గుర్తుల్లో జనసేకు గాజు గ్లాసు, సీపీఐకి కంకి కొడవలి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌పార్టీకి సింహం గుర్తులు ఉన్నాయి. రాష్ట్రంలో రిజిస్ట్రర్డ్ పార్టీలుగా నమోదు అయి సింబల్ కేటాయించని పార్టీలు 66 ఉన్నాయి.

**ఫ్రీ సింబల్స్ఇవే...**

ఎయిర్ కండిషనర్, ఆపిల్, పండ్ల బుట్ట, బెల్ట్, బైనాక్యులర్స్, కెమెరా, క్యారమ్ బోర్డు, చపాతీ రోలర్, కోటు, ఫుట్ బాల్ ఆటగాడు ఇలా మొత్తం 30 సింబల్స్?ను ఫ్రీ సింబల్స్?గా ఎన్నికల సంఘం ప్రకటించింది.

**15 వరకు ఆర్వోలకు శిక్షణ..**

ఎన్నికల నిర్వహణలో కీలకమైన రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఈనెల 10వ తేదీ కల్లా ఖరారు చేయాలని ఎన్నికల సంఘం జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. వీరికి శిక్షణ ఇచ్చేందుకు టీవోటీ (ట్రైనర్స్ఆఫ్‌ట్రైనీస్)ల, మాస్టర్ ట్రైనీస్‌లకు శిక్షణ పూర్తి చేసింది. జిల్లాల్లో రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇస్తారు. ఆ తరువాత అసిస్టెంట్‌రిటర్నింగ్‌అధికారులకు శిక్షణ ఇస్తారు. ఈనెల 12వ తేదీల్లో రిట ర్నింగ్ అధికారులకు, ఈనెల 15 కల్లా పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.

**15 వరకు పోలింగ్? కేంద్రాలు ఫైనల్..?**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించింది. దీనిలో భాగంగా ఈనెల 15కల్లా పోలింగ్ కేంద్రాల తుది జాబితాను ప్రకటించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించింది. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల ఖరారుకు షెడ్యూల్‌ను శుక్రవారం విడుదల చేసింది. పోలింగ్ ప్రతిపాదిక పోలింగ్ కేంద్రాల జాబితాను స్వయంగా మండల స్థాయి అధికారులు పరిశీలించి ఆ భవనాలు ఎన్నికల నిర్వహణకు అనువుగా ఉంటాయో లేదో పరిశీలించాలని సూచించింది. ఈ తరువాత ముసాయిదా జాబితాను ప్రకటించాలని సూచించింది.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, మహబూబాబాద్:** జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోని, కురవి మండలం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఆకస్మిక తనిఖీలు, చేసి పిల్లలకు వడ్డించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా రుచి చూశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని పరిశుభ్రంగా అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని డైనింగ్ హాల్, క్లాస్ రూమ్లు, పరిసరాలు, స్టోర్స్, వంట గదులను స్వయంగా తనిఖీ చేశారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా పిల్లలకు స్వచ్ఛమైన, రుచికరమైన ఆహారం అందించాలని వంటచేసే సిబ్బంది పరిశుభ్రంగా చేతులు కడుక్కొని ఆహార పదార్థాలను సిద్ధం చేయాలన్నారు. విద్యార్థులకు వండిన వంటలను స్వయంగా తిని పరిశీలించారు. స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, నిరంతరం విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, ప్రతి విద్యార్థినీ, విద్యార్థుల వ్యక్తిగత, పరిశుభ్రత, మానసిక వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని గమనిస్తూ అవగాహన కల్పించాలన్నారు. షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రతి సబ్జెక్టు పై ఎలాంటి సందేహాలు ఉన్న సమాధానాలు చెబుతూ విద్య బోధనలు అందించాలని సూచించారు. వసతి గృహాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డెన్లు, ప్రిన్సిపాల్ ,ఆర్సిఓ లు, నిత్యం గమనిస్తూ ఉండాలని అన్నారు.

## సబ్సేబడాబి' ప్రచారాన్ని ప్రారంభించిన న్యూరోబియాన్




**విశ్వంభర, బషీర్‌బాగ్ :** భారతీయపెద్దవారిలో దాదాపు సగంమంది జలదరింపు, తిమ్మిరి, బలహీనత వంటి విటమిన్-బి లోపం లక్షణాలతో బాధపడుతున్నారు. ఇది నరాలోపం ఆరోగ్య పరిస్థితి వల్ల సంభవించవచ్చు. ఈ పరిస్థితిని పెరిఫెరల్ న్యూరోపతి అని పిలుస్తారు. ముఖ్యంగా ఈ చిన్నచిన్న లక్షణాలు తరచుగా గుర్తించబడవు. ఫలితం గా లక్షలాది మంది నరాల దెబ్బతినే అకాశం ఉంది. చికిత్స చేయకుండా వదిలేస్తే, విట మిన్-బిలోపం తీవ్రమైన పరిణామాలకుదారితీస్తుందనీ పేర్కొంది రోజువారీ జీవితంలో ఇబ్బంది. శారీరక సామర్థ్యాలలో లోపం నిద్ర నాణ్యతను గణనీయంగా ప్రభావితం చేస్తుంది. చివరికి నరాల దెబ్బతినడం కదలిక బలహీన పడటానికి దారితీస్తుంది. నరాల ఆరోగ్యానికి సంబంధించిన ప్రాముఖ్యత పై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో భారతదేశంలో నంబర్ 1 నెర్వ్బ్రాండ్ అయిన న్యూరోబియాన్, 'సబ్సేబడాబి'. అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది.

## మతసామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు
## సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలంలో జీడిపల్లి హజ్రత్ ఖాజాబందే నవాబ్ ఉర్సు జాతరకు టాస్క్-సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరై దర్గావద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్ గౌడ్,మండల అధ్యక్షులు బాలరాజు,స్థానిక నాయకులు అంజి,కిష్టారెడ్డి,రమేష్ గౌడ్,కె.రఘు, దండిగయ్య, శ్రీశైలం,కెంచే శ్రీశైలం, రాములు, యాదయ్య, యాదిరెడ్డి,గణేష్ చారి,భాస్కర్,వెంకటయ్యలతో పాటు ఐక్యత ఫౌండేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన్న స్థితిలో పాఠశాల వంటగది




**విశ్వంభర, తలకొండపల్లి:** మండల కేంద్రంలో మూడు, నాలుగు సంవత్సరాల నుండి ఉన్నత పాఠశాల వంటగది అధ్వానంగా తయారయింది పరిస్థితిని అధికారుల, నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ఎన్ని సార్లు వినతి పత్రాలు, ఇచ్చిన పట్టించుకున్న వారు లేదని వంటగదిపైన రేకులు మరియు నేలపై బెద్దు(బండలు) లేకపోవడంతో కూరగాయలు కోయడం వల్ల వంటలో ఇసుక, రావడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. తలుపులు, కిటికీలు లేకపోవడంతో పంది కొక్కులు, ఎలుకల రంధ్రాలు చేస్తున్నాయని. వర్షాకాలం వర్షాలతో ఇబ్బంది, వేసవి కాలం ఎండలతో ఇబ్బంది, విద్యార్థులు, వంట చేసేవారు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని శుక్రవారం బిజెపి నాయకులు పాఠశాలలో పర్యటించి అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ అనిల్, పద్మ గణేష్, రాజ్ కుమార్, మధుకర్, సంపత్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ ప్రతి ఒక్కరిని ఉన్నత స్థితికి చేరుస్తుంది
### ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ జి. చెన్నకిషన్ రెడ్డి

**విశ్వంభర, కడ్తాల్:** ప్రతి విద్యార్థి భవిష్యత్తు కలలను ఎంచుకోవాలని అందుకు తగ్గ కృషి సాధనతో ఆ కలలను సాకారం చేసుకోవాలని ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ జి చెన్న కిషన్ రెడ్డి అన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య ప్రతి ఒక్కరిని ఉన్నత స్థితికి చేరుస్తుందని అప్పుడు సమాజం నుండి మన్ననలు పొందుతారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. కడ్తాల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్స్ క్రేయాన్స్‌లను అందజేశారు. ఎంపీటీసీ చేగూరి వెంకటేష్ మానవతా దృక్పథంతో విద్యార్థులకు ఈ సామాగ్రి సమ కూర్చారు.

## నిరుద్యోగ ఫోరమ్ పనితీరును
## ప్రశంసించిన జస్టిస్ ఎన్వి రమణ



**విశ్వంభర, బషీర్ బాగ్:** నిరుద్యోగుల ఫోరమ్ డైరీ (2025) ను భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు నిరుద్యోగుల ఫోరమ్ అధ్యక్షుడు అనూజ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ నిరుద్యోగ ఫోరమ్ పనితీరును ప్రశంసించారు. నిరుద్యోగుల సమస్యలపై చర్చించారు. అనంతరం నిరుద్యోగుల ఫోరమ్ అధ్యక్షుడు అనూజ్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యను రాజకీయ తంత్రంగా చూస్తే నిరుద్యోగం అలాగే ఉంటుందని రాజకీయ మద్దతుతో నిరుద్యోగుల సమ్మె వల్ల నిరుద్యోగుల సమస్యలు తీరవు అని అన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. బ్యాక్‌లాగ్ ఖాళీలు లేకుండా రిక్రూట్‌మెంట్ చేయాలని అనూజ్ కుమార్ అన్నారు.

## చిన్నంపారం గౌడ సంఘం ఎన్నిక అధ్యక్షులుగా సుమన్ గౌడ్

**విశ్వంభర, ఇనుగుర్తి:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం గ్రామ గౌడ సంఘం కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కారుపోతుల సుమన్ గౌడ్, ఉపాధ్యక్షులు గుండ్ల రామచంద్రు,ప్రధాన కార్యదర్శిగా కదిర అశోక్ గౌడ్,కార్యవర్గ సభ్యులుగా గాడి పెల్లి బుచ్చయ్య,కారుపోతుల విటల్,కారుపోతుల రాకేష్,సుదగాని వెంకట రాములు,రథం ముత్తయ్య,చిర్ర మల్లికార్జున్ సుదగాని రాజు,కొండ సంపత్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్ గౌడ్ మాట్లాడుతూ..గౌడ కులస్తుల సమస్యల పరిష్కారం కోసం అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన గౌడ సంఘం నాయకులకు,కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కమిటీ సభ్యులను
## సన్మానించిన కాట దంపతులు



**విశ్వంభర, సంగారెడ్డి:** పటాన్ చేరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయ నూతనంగా ఏర్పాటైన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ ఛైర్మన్ బి.సుధాకర్ యాదవ్‌కి, డైరెక్టర్స్ అరుణ దేవి, నిమ్మలదండు శ్రీలత, ఆశగారి లక్ష్మణ్, చెన్నపల్లి చంద్రశేఖర్, గోక మైపాల్ రెడ్డి, కుమ్మరి మహేష్ కుమార్, కుంచం ఎల్లయ్య, అల్వర్తి మల్లేష్, తొర్తి లక్ష్మీకాంత్ రావు, బోయిని పెద్దులు, జనుముల శ్రీనివాస్, దీపక్ గౌడ్, గొల్ల మల్లేష్ కు పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ , వారి సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ లుశుభాకాంక్షలు తెలిపి వారిని సన్మా నించారు.

## విశ్వంభర దినపత్రిక
## క్యాలెండర్ ఆవిష్కరించిన
## సీఐ వెంకటేశ్వర్లు
### ప్రజల సమస్యలను పరిష్కరించడంలో
### పత్రికలది కీలకపాత్ర



**విశ్వంభర, మహేశ్వరం :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పత్రికలది కీలక పాత్ర అని మహేశ్వరం విశ్వంభర 2025 క్యాలెండర్ సీఐ. వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పత్రికలు ఎప్పటికప్పుడు కీలకపాత్ర పోషిస్తుందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవలసిన అవసరం ఉందని అన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న ఎలాంటి పరిస్థితులైన పత్రికలు ధైర్యంగా పనిచేస్తూ ప్రజల నాయకులు పేరు ప్రత్యేకతలు సంపాదిస్తూ అందరికీ మంచి జరిగే విధంగా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రెడ్డి, రిపోర్టర్స్ తడక నరసింహ, నాగేష్, చంద్రశేఖర్, శివ పాల్గొన్నారు.

## వాహనదారులు రోడ్డు భద్రత
## నియమాలు పాటించాలి



**విశ్వంభర, ఆమనగలు:** భద్రత నియ మాలు పాటించాలని, నెంబర్లు ప్లేట్ లేకుండా తిరిగితే చర్యలు తీసుకుంటామని సీఐ ప్రమోద్ కుమార్ ,ఎస్సై వెంకటేష్ పేర్కొన్నారు. ఆమనగల్లు చౌరస్తా వద్ద శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేటు సరిగాలేని, ధ్రువీకరణ పత్రాలులేని వాహ నాలకు జరిమానాలు విధించారు. సీఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించా లన్నారు. విధంగా సెల్ఫోన్ దొంగతనాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు 30 నామినేషన్లు

- గ్రాడ్యుయేట్స్ స్థానానికి 28
- టీచర్ ఎమ్మెల్సీకి 2
- ఇప్పటివరకు మొత్తం నామినేషన్లు 58
- పట్టభద్రుల స్థానానికి 49
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 9



**విశ్వంభర, కరీంనగర్:** మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలకు శుక్రవారం మొత్తం 30 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో గ్రాడ్యుయేట్ స్థానానికి 28 మంది, ఉపాధ్యాయ స్థానానికి ఇద్దరు నామినేషన్లు సమర్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి నామినేషన్లు స్వీకరించారు.

**పట్టభద్రుల ఎమ్మెల్సీకి స్థానానికి..**

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన దయ్యాల ఓం ప్రకాష్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన డాక్టర్ బండారి రాజ్ కుమార్, కరీంనగర్ క్రిస్టియన్ కాలనీకి చెందిన వి.నరేందర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా జన్నారం మండలం శ్రీరామ్ నగర్ కు చెందిన డాక్టర్ రాపాల రాజు, కరీంనగర్ కోతిరాంపూర్ కు చెందిన న్యాంతాబాద్ జనార్ధన్ పట్టపద్రుల ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ వేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం రామచంద్రపూర్ కు చెందిన చిన్నమైల్ అంజిరెడ్డి, కరీంనగర్ భగత్ నగర్‌కు చెందిన సంకినేని మధుసూదన్ రావు, ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడకు చెందిన బక్వాడ బాలాజీ, కరీంనగర్ విద్యానగర్‌కు చెందిన మెక్కు హేమలత పటేల్, జగిత్యాల జిల్లా కండ్లపల్లి కి చెందిన చందా సాయికుమార్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి నామినేషన్లు సమర్పించారు. మెదక్ జిల్లా తుఫ్రాన్ కు చెందిన ఎనరెల్లి సాయిబాబా, కరీంనగర్ నగరానికి చెందిన సర్దార్ రవీందర్ సింగ్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ మండలం అమరావరంనకు చెందిన దార మనోహర్, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన లింగం కృష్ణ, హనుమకొండ జిల్లా కమలాపూర్‌కు చెందిన శనిగరపు రమేష్ బాబు పట్టభద్రుల స్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. పెద్దపెల్లి జిల్లా మంథని మండలం పుట్టపాక కు చెందిన సిహెచ్ పురుషోత్తం, కరీంనగర్ నగరానికి చెందిన ప్రసన్న హరి కృష్ణ, నిర్మల్ పట్టణానికి చెందిన ఎన్. శ్రీనివాస్, వరంగల్ జిల్లా కాజీపేట మండలం మడికొండకు చెందిన జంక్షన్ బక్క, సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ కు చెందిన సోమగాని నరేందర్ గ్రాడ్యుయేట్ స్థానానికి నామినేషన్లు సమర్పించారు. మంచిర్యాల జిల్లా గౌతమి నగర్ కు చెందిన జావిద్ అహ్మద్, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కేతవారిగూడెంనకు చెందిన బడే నరసయ్య, మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం మల్లంపేటకు చెందిన అంగ సంపత్ యాదవ్, కరీంనగర్ నగరానికి చెందిన మహమ్మద్ ముస్తాక్ అలీ, మెదక్ జిల్లా పల్లికోటానుకు చెందిన నాచారం చంద్రశేఖర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి నామినేషన్లు దాఖలు చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణానికి చెందిన మధనం గంగాధర్, సిద్దిపేటకు చెందిన దేవునూరు రవీందర్, మంచిర్యాల జిల్లా మందమర్రికి చెందినసత్యనా రాయణ పట్టభద్రుల ఎమ్మెల్సీకి నామినేషన్ వేశారు.

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు..**

సిద్దిపేటకు చెందిన వంగ మహేందర్ రెడ్డి, నిజామాబాద్ నగరానికి చెందిన ముత్తారం నరసింహస్వామి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు.

**మరో సెట్ నామినేషన్లు..**

ఇదివరకే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి యాదగిరి శేఖర్ రావు తరపున రంగు శ్రీనివాస్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇది వరకే నామినేషన్ సమర్పించిన జమ్మికుంటకు చెందిన సిలివేరి శ్రీకాంత్, జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన వేముల కరుణాకర్ రెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. జగిత్యాల జిల్లా ధర్మపురికి చెందిన వేముల విక్రం రెడ్డి, నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం చిట్టాపూర్ కు చెందిన అబ్బగోని అశోక్ గౌడ్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీకి మరోసెట్ నామినేషన్ సమర్పించారు. రాపాల రాజు, బక్వాడ బాలాజీ, సాయిబాబా రెండు సెట్ల నామినేషన్ వేశారు. ఉపాధ్యాయ స్థానానికి ఇదివరకే నామినేషన్ వేసిన మల్కా కొమురయ్య తరఫున మల్కా నవీన్ మరో సెట్ నామినేషన్ సమర్పించారు. ఇదివరకే నామినేషన్ వేసిన వై. అశోక్ కుమార్ మరో సెట్ దాఖలు చేశారు. వంగ మహేందర్‌రెడ్డి రెండు సెట్లనామి నేషన్ సమర్పించారు. శుక్రవారం నాటికి మొత్తం 58 మంది నామినేషన్లు వేశారు. ఇం దులో 49 మంది పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానా నికి నామినేషన్ సమర్పించగా 9 మంది ఉపా ధ్యాయ ఎమ్మెల్సీకి నామినేషన్లు దాఖలు చేశారు.

# నవాబ్ పేట రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే యశస్విని



**విశ్వంభర, జనగామ జిల్లా:** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి లింగాల ఘనపురం మండలం,నవాబుపేట రిజర్వాయర్‌ను సందర్శించి,రిజర్వాయర్ నుండి పాలకుర్తి నియోజకవర్గంలోని దేవరుప్పల, పాలకుర్తి మండలాలకు సంబంధించిన గ్రామాలకు సాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని చరవాణిలో అధికారులను ఆదేశించారు. అదేవిధంగా సింగరాజుపల్లి,పెద్దమడూరుచిన్నమడూరు 4ఎల్ కెనాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కెనాల్‌లలో నిర్వహణ పనులు త్వరగా పూర్తి చేయడం ద్వారా రైతులకు సాగు నీరు సకాలంలో అందుతుందని,ఇది పంటల ఉత్పాదకతను పెంపొందించడంలో సహాయపడుతుందని,అదనంగా కెనాల్స్ నిర్వహణతో నీటి నష్టం తగ్గి,నీటి వనరుల సమర్థవంతమైన వినియోగం సాధ్యమవుతుందని,రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ చర్యలు ఆదిశలో ముందడుగు అని, అధికా రులు సమర్థవంతంగా పనిచేయాలని, రైతులు తమ సమ స్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిని పరిష్కరించడానికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, రైతులున్నారు.

# ఎంఆర్‌పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్



**విశ్వంభర, డిండి:** మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎం ఆర్ పి ఎస్ కామదేను గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఎం జె ఎఫ్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన ముదిగొండ వెంకట్ మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ కోసం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై, మాదిగ జాతి హక్కులకై పోరాడుతూ, త్వరలోనే మంద కృష్ణ మాదిగ నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమ విజయవంతానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. నా నియామకానికి సహకరించిన ఎంఆర్ పిఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఎం జె ఎఫ్ జిల్లా జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, ఎం ఆర్ పి ఎస్ డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్యలకు ధన్యవాదములు తెలిపారు.

## మల్లు అనంతరాములుకు నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్:** ఢిల్లీ లో పీసీసీ మాజీ అధ్యక్షుడు మల్లు అనంతరాములు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పూలమాలల వేసి నివాళులర్పించారు. నాగర్ కర్నూల్ ఎంపీగా రెండు సార్లు ఎన్నికైన మల్లు అనంత రాములు ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీప్‌దాస్ మున్షీ, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు.

## ఫిబ్రవరి 8న మత్స్యకార మహిళల జాతీయ సదస్సు

**విశ్వంభర, హైదరాబాదు:** తెలంగాణ మత్స్యకారులు,మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో మత్స్య మహిళల జాతీయ సదస్సు మరియు అఖిల భారత మత్స్యకారులు మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ కార్యవర్గ సమావేశాలు 2025 ఫిబ్రవరి 8,9 తేదీలలో హైదరాబాద్ నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నామని, సుందరయ్య విజ్ఞాన కేంద్రం టిపిఎస్‌కె హాల్ లో పత్రిక విలేకరులతో సమావేశం జరిగింది. జాతీయ కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతు మొదటిరోజు దేశంలోని మత్స్య మహిళల సమస్యలపై చర్చించడానికి జాతీయ సదస్సు నిర్వహణకు హైదరాబాద్ వేదిక కావడం చాలా సంతోషకరమైన విషయమన్నారు.

## ప్రభుత్వానికి విద్యపై చిత్తశుద్ధి లేదు

**విశ్వంభర, వెల్దండ:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చొక్కన్నపల్లి లో గురువారం బాలానగర్ గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న పదవ తరగతి విద్యార్థిని ఆరాధ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబాని పరామర్శించి ప్రవీణ్ కుమార్ ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మిషన్ భగీరధ, మాజీ వైస్ ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగాన్ని గురుకుల పాఠశాలలను నీరుగారుస్తున్నారని విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వారి చిత్తశుద్ధికి నిదర్శనం అని ఎద్దేవా చేశారు.

## ఈనెల ఎనిమిదో తేదీన నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి



**విశ్వంభర, త్రిపురారం:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం రోజున ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ యొక్క సమావేశంలో ఈనెల 10వ తారీఖున జరిగేటటువంటి ఎన్ డి డి నేషనల్ డి వార్మింగ్ డే మండల వ్యాప్తంగా ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నట్టల నివారణ మందులు మింగించే విషయమై ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఈనెల 8వ తేదీన త్రిపురారం దుబ్బ యందు మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగుతున్నది. దీనిలో టిబి, హెచ్ఐవి, మరియు దీర్ఘకాలిక రోగరస్తులు అనగా బీపీ షుగర్,థైరాయిడ్, మరియు జ్వరం వచ్చినవారు ఏమైనా ఉంటే అక్కడికి వచ్చినట్లయితే వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమానికి మన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శంకర్ మరియు జిల్లా టీవీ కంట్రోల్ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అందరూ హాజరవుతున్నారు. కాబట్టి ఇట్టి కార్యక్రమాన్ని త్రిపురారం ప్రజానీకం సద్వినియోగం చేసుకొగలరని త్రిపురారం మెడికల్ ఆఫీసర్ తెలిపారు.

## కబడ్డీ టోర్నమెంట్ విజేతల బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న సిఐ జనార్ధన్ గౌడ్



**విశ్వంభర, త్రిపురారం:** మిషన్ పరివర్తన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా త్రిపురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలను నిర్వహించి న అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సిఐ జనార్దన్ గౌడ్ పాల్గొని కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి మరియు శరీర దారుఢ్యాని పెంచుకోవడంలో ఎంతో ఉపయోగపడతాయి, ఆర్మీ పోలీస్ లాంటి పలు శాఖల్లో ఉద్యోగాలు పొందడంలో క్రీడల పాత్ర కీలకమైనది. అని తెలిపారు. ఎంఈఓ రవి నాయక్ ,ఎస్ఐ ప్రసాద్మరియు ఉపాధ్యాయులు, విష్ణు, పీఈటీలు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామలకు ఘన సన్మానం



**విశ్వంభర, మిర్యాలగూడ:** మున్సిపల్ కౌన్సిలర్‌గా 5 సంవత్సరాలు విజయ వంతముగా పూర్తి చేసుకొని మిర్యాల గూడ మున్సిపాలిటీలో హనుమాన్ పేటను అన్నిరకాల అభివృద్ధి చేసి మిర్యాలగూడ పట్టణంలో ఆదర్శంగా నిలిపి హనుమాన్ పేటకు గుర్తింపు తెచ్చిన కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్ లను సాయిబాబా గుడి కమిటీ సభ్యులు, వార్డు పెద్దలు పద్మశెట్టి కోటేశ్వరరావు, ఘనంగా సన్మానించారు. సాయిబాబా గుడి కమిటీ సభ్యు లు కూరపాటి సాంబాశివారావు, గోబ్బురి పద్మ, పెండ్యాల పద్మ, పాపి రెడ్డి, సైదులు,రామారావు సాయి, మహేష్‌లు పాల్గొన్నారు.

## మోడీ వైఖరిని నిరసిస్తూ గాంధీభవన్ వద్ద నిరసన




**విశ్వంభర, హైదరాబాద్:** అమెరికా నుంచి భారత పౌరులను నిర్దాక్షిణ్యంగా బేడీలు వేసి బలవంతంగా తరలిస్తుండడంతో విదేశంగా మంత్రిత్వ శాఖ వైఫల్యం కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ హైదరాబాదు గాంధీ భవన్ వద్ద నిరసన తెలిపారు. ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, నాంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఫిరోజ్ ఖాన్, మాజీ ఎంపీ విహెచ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావులు నిరసన చేసారు. చేతులకు బేడీలు వేసుకొని వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు. భారత పౌరులకు బేడీలు వేసి అమెరికా నుంచి పంపిస్తున్న చలనం లేనట్లు కేంద్రం వ్యహరిస్తుందని మోదీ, బీజేపీ సిగ్గు పడాలని అన్నారు. అమెరికాకు గులాంగిరి బంద్ ఖరో అంటూ నినాదాలు చేసిన కాంగ్రెస్ నేతలు. సరైన పత్రాలు లేని 104 మంది భారతీయులను అమెరికా ప్రభుత్వం గుర్తించి ఇండియాకి పంపింది ఛార్జ్ తీసుకున్నాక ట్రంప్ ఆయన ఫారిన్ పాలసీ క్లియర్ గా చెప్పాడు 104 మందిని టెర్రరిస్టుల లాగా తీసుకువచ్చింది .కుంభమేళాను చూపిస్తున్న మోదీ మీడియా 104 మంది పరిస్థితిపై మాట్లాడడం లేదు మోదీకి ప్రపంచమంతా బయపడుతని బీజేపీ వాళ్లు డబ్బా కొడతారు ఇజ్రాయెల్ యుద్ధం అపగలిగిన మోదీ అమెరికాలో ఇబ్బంది పడుతున్న వాళ్ళని క్షేమంగా తీసుకురాలేకపోతున్నారు ఉమ్మడి రాష్ట్రం లో ఉన్నప్పుడు విదేశాల్లో ఉన్న జైళ్ల నుండి 44,000 మందిని తెలుగు రాష్ట్రానికి తీసుకువచ్చాం, కేంద్రంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఇబ్బంది లేకుండా చూసుకున్నాం, మా హిస్టరీ చూసి కేంద్ర ప్రభుత్వం నేర్చు కోవాలని కాంగ్రెస్ నేతలు మోడీ ప్రభుత్వం పై విరుచుకుపడి మాట్లాడారు.

## విశ్వంభర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

- ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పత్రికలది కీలకపాత్ర
- విశ్వంభర క్యాలెండర్ ఆవిష్కరించిన మహేశ్వరం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్



**విశ్వంభర, మహేశ్వరం:** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పత్రికలది కీలక పాత్ర అని మహేశ్వరం విశ్వంభర 2025 క్యాలెం డర్ ఆవిష్కరించిన చంద్రయ్య ముదిరాజ్ వారు మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరి ష్కరించ దంలో పత్రికలు ఎప్పటికప్పుడు కీలకపాత్ర పోషిస్తుందని, రానున్న రోజుల్లో ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల సమస్యలు ప్రభుత్వానికి చేరవలసిన అవసరం ఉందని అన్నారు. ఎలాంటి పరిస్థితులైన పత్రికలు ధైర్యంగా పనిచేస్తూ ప్రజల నాయకులు పేరు ప్రత్యేకతలు సంపాదిస్తూ అందరికీ మంచి జరిగే విధంగా చూడాలని తెలిపారు. లకార్తీక్ ముది రాజ్, పి.భూషన్, మహేందర్, రిపోర్టర్స్, నాగేష్. చంద్రశేఖర్, శివ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో బీజేపీ సీనియర్ నాయకుడు మృతి



**విశ్వంభర, హైదరాబాదు :** బిజెపి సీనియర్ నాయకుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముషీరాబాద్ నియోజకవర్గం భాజపా సీనియర్ నాయకుడు రంగరాజు గౌడ్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించాడు. శుక్రవారం నాడు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆటో ఢీకొనడంతో కిందపడిన రంగరాజు గౌడ్ మరణించాడు. కవాడిగూడ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకుడు రంగ రాజు గౌడ్ చనిపోవడం దిగ్భ్రాంతి ని కలిగించింది. పార్టీ లో కింది స్థాయి నుండి కష్టపడి నగర నాయకుడిగా ఎదిగిన రాజా గౌడ్ ప్రస్థానం అందరికీ ఆదర్శనీయమైనది. కవాడిగూడ డివిజన్ అలాగే ముషీరాబాద్ నియోజకవర్గం లో బి జె పి బలోపేతం కావడం లో రాజా గౌడ్ కృషి ఎనలేనిది. అలాంటి సీనియర్ నాయకుడి మరణం పట్ల నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఆయన మరణం జాతీయ భావ సంస్థలకు ప్రత్యేకించి బిజేపీ పార్టీ కి తీరని లోటు అని, ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆ భగవంతుడు శక్తిని ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు హర్యాన గవర్నర్ బండారు దత్తాత్రేయ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ లు సంతాపం తెలిపారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మూడవ మహాసభ విజయంవంతం చేయాలి



**విశ్వంభర, కోరుట్ల:** జగిత్యాల జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ ఫిబ్రవరి 22న జగిత్యాలలో సేవా సంఘం క్రాంతి భవన్ ఎదురుగా ద్వారక నగర్ జగిత్యాల జిల్లా ఏ ఐ టి యు సి జగిత్యాల జిల్లాలో కడిపత్రము ఆవిష్కరణ చేపట్టారు. ఈ కరపత్ర ఆవిష్కరణకు జగిత్యాల జిల్లాలో టీ.ఎస్. బిల్డింగ్ , కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామిల్ల రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం డి. ముక్రం, ఏఐటీయూసీ జగిత్యాల టౌన్ ఇంచార్జ్ వెన్న మహేష్,ఏఐటీయూసీ నాయకులు ఎండి. అలీ, ఎండి. సమీర్, మాడిశెట్టి కిరణ్, సాంబార్ మహేష్, రాజేందర్, ధర్మయ్య, వెంకట్,హతిక్, ఈ యొక్క సభకు తాపీ మేస్త్రి ప్లంబర్ ఎలక్ట్రీషన్ వడ్రంగి టైల్స్ మార్బల్స్ సెంట్రింగ్ పెయింటర్స్ సీలింగ్ కార్మికులు వడ్డెర బండ కొట్టేవాళ్ళు పునాది తీసేవాళ్లు పిఓపి వాళ్లు కూలి ఇటుక బట్టి కార్మికులు వెల్డింగ్ డాక్టర్ డ్రైవర్స్, ఇసుక కూలీలు, డెకరేషన్, సిమెంట్ ఐరన్ డిపోలో పనిచేసేవాళ్లు, హమాలీలు, కూలీలు ,ఇలా అనేక కార్మిక రంగంలో ఉన్నవారు బిల్డింగ్ కనెక్షన్ పనిచేయవారు. విజయవంతం చేయగలరని కోరుచున్నాము.

## ఇండో అమెరికన్ నాయకురాలు క్షమా సావంత్‌కు భారత్ వీసా తిరస్కరణ.. కాన్సులేట్ ఎదుట నిరసన



**ముంబాయి:** ఇండో అమెరికన్ నాయకురాలు క్షమా సావంత్‌కు భారత్ అత్యవసర వీసాను నిరాకరించింది. ఈ నేపథ్యంలో క్షమా సావంత్ మద్దతుదారులు అమెరికాలోని సియాటెల్ లో ఉన్న భారత కాన్సులేట్ ఎదుట నిరసన చేపట్టారు. పలువురు ఆందోళనకారులు గుమికూడటంతో శాంతి భద్రతల సమస్య ఏర్పడిందని, స్థానిక అధికారులను పిలవాల్సి వచ్చిందని భారత కాన్సులేట్ వర్గాలు వెల్లడించాయి. ఆఫీస్ సమయం ముగిసిన తర్వాత కొంతమంది వ్యక్తులు కాన్సులేట్ ప్రాంగణంలోకి వచ్చే ప్రయత్నం చేశారని, వారిని ఎందుకు వచ్చారో తెలుసుకునే ప్రయత్నం చేస్తూనే, వారిని అక్కడి నుంచి వెళ్లిపోవాలని సూచించామని భారత కాన్సులేట్ తెలిపింది. అయితే వారు వెళ్లడానికి నిరాకరించారని తెలిపింది. సిబ్బందితో దురుసుగా ప్రవర్తించారని, బెదిరింపులకు దిగారని పేర్కొంది. శాంతిభద్రతల సమస్య తలెత్తడంతో పోలీసులను పిలిపించినట్లు వెల్లడించింది. ఈ ఆందోళనకు ఎవరు దిగారు, ఎందుకు దిగారనే విషయమై మాత్రం ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. అదే సమయంలో, సియాటెల్ సిటీ కౌన్సిల్ మాజీ సభ్యురాలు క్షమా సావంత్ సామాజిక మాధ్యమంలో స్పందించారు. భారత్ వీసా తిరస్కరణకు గురైన వారిలో తన పేరు కూడా ఉందని, అందుకే తన మద్దతుదారులతో కలిసి కాన్సులేట్ ఎదుట నిరసన చేపట్టామని పేర్కొన్నారు. తాము శాంతియుతంగా నిరసన తెలిపామని ఆమె పేర్కొన్నారు.

## ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



**విశ్వంభర, ఇనుగుర్తి:** మండల కేంద్రం ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ బి.రవీంద్ర నాయక్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి విభాగాలను చూశారు. రిజిస్టర్లు, రికార్డులు, రిపోర్టులు పరిశీలించారు.అన్ని నేషనల్,స్టేట్ హెల్త్ ప్రోగ్రామ్స్ పై స్థానిక మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ తో కలిసి రివ్యూ నిర్వహించారు. వైద్య సిబ్బందికి తగిన సూచనలిచ్చారు. నిరంతరం రోగులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు ఇస్తూ చికిత్స చేయాలన్నారు. అంతకుముందు రవీంద్ర నాయక్ కు ఉద్యోగులు సిబ్బంది ఘన స్వాగతం పలికి బొకే అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ మురళీధర్, డిప్యూటీ జిల్లా వైద్యాధికారి ప్రమీల రావు, మెడికల్ ఆఫీసర్ డా.సురేష్,డిస్టిక్ పీవోస్, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

**విశ్వంభర, త్రిపురారం:** ఆశ వర్కర్లకు రివ్యూ మీటింగ్ కల్పించారు. ఈ రివ్యూ మీటింగ్ కి (సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రసి) నుండి పడిశల సైదులు, రావులపాటి రమాదేవి కౌన్సిలర్‌లు మాట్లాడుతూ ఖాతా తీసుకోవడం వల్ల ఉపయోగాలు, ఖాతాను ఎలా వాడాలి, కుటుంబ బడ్జెట్, వ్యక్తిగత బడ్జెట్, బ్యాంకు ఖాతా రకాలు, ఈ కేవైసీ, నామిని ప్రాముఖ్యత, భీమా రకాలు, ఉజ్వల, ఆయుష్మాన్ భారత్, విశ్వకర్మ యోజన, పలు బీమా రకాలు, వ్యక్తిగత రుణాలు, పంట రుణాలు, ముద్రా రుణాలు, విద్య రుణాలు, డిజిటల్ లావాదేవీలు, సైబర్ క్రైమ్స్ గురించి, రూపే ఏటీఎం కార్డు యుటీలియస్ గురించి వివరిస్తూ అంబుడ్స్ మెన్ ప్రాముఖ్యత రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక అక్షరాస్యత శిబిరం ప్రాముఖ్యత మొదలైన బ్యాంకింగ్ సేవల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల డాక్టర్ శంకర్ నాయక్ గారు ఏ ఎన్ యంలు, ఆశ వర్కర్లు, పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ అత్యవసర సమావేశం

విశ్వంభర, హైదరాబాదు : తెలంగాణ ఉద్యమకారుల జె.ఏ.సి ల అత్యవసర సమావేశం హైదరబాదు చిక్కడపల్లి లో జరిగింది. ఈ సమావేశం లో ఉప్పల్ ప్రాంతంలో ఆదివారం నాడు జరగనున్న తెలంగాణ మహిళా ఉద్యమకారుల శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉద్యమకారుల జేఏసీ నేతలు తెలిపారు. వందలాది మహిళా ఉద్యమకారులు ఈశిక్షణా శిబిరంలో పాల్గొంటారన్నారు. ఈ శిబిరం లో 10 ఏండ్ల ప్రభుత్వా దుర్మార్గ పాలనను ఎండకడతామని అన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమకారుల పాత్ర గురించి రాజకీయ, ఆర్థిక, రాజ్యాంగ రక్షణ, మూడ, మత విశ్వాసాల గుర్చి, కులాల కుంపటి గూర్చి, ఉద్యమకారుల హక్కుల గురించి చర్చిస్తామని, అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా తరగతుల పోస్టర్ ను విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకారుల జె.ఏ.సి ఛైర్మన్ పల్తాన్ యాదగిరి, ప్రధాన కార్య దర్శి తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి, కొగాది కాలో చంద్రన్నప్రసాద్, ఉద్యమ కళాకారుల వేదిక పెద్ద యాదగిరి, డొలక్ యాదగిరి, రాష్ట్ర నాయకులు గంగిరాజు కార్య దర్శి జి కొమ్ము వంకర్, వెల్లే సరిష్ ఉమేష్‌లు పాల్గొన్నారు.

## సుభాష్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన కాంగ్రెస్

**విశ్వంభర, ఎల్లారెడ్డి :** ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ సీనియర్ నేత వడ్డేపల్లి సుభాష్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ షాక్ ఇచ్చింది. ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో, దీంతో సస్పెన్షన్ వేటు వేసినట్లు టీపీసీసీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి ఈరోజు ఆదేశాలు జారీ చేశారు. సుభాష్ రెడ్డి కొన్ని నెలల క్రితం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును, పార్టీని దుర్భాషలాడినట్లు ఫిర్యాదు అందింది. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో ఆయన దుర్భాషలాడినట్లు వెల్లడి కావడంతో అధిష్ఠానం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించింది. దీనికి సంబంధించి వివరణ ఇవ్వాలంటూ చిన్నారెడ్డి గత ఏడాది నోటీసులు జారీ చేశారు. 2024 నవంబర్ 21 నాటికి వివరణ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. 2024 నవంబర్ 20 నాటికి సుభాష్ రెడ్డి సమాధానం ఇచ్చారు. అయితే, ఆయన సమాధానంపై సంతృప్తి చెందని అధిష్ఠానం ఈరోజు సస్పెన్షన్ వేటు వేస్తూ నిర్ణయం తీసుకుంది. నేటి నుండి బహిష్కరణ అమల్లోకి వస్తుందని పేర్కొంది.

## ఫుడ్ ఆప్షన్ ఎంచుకోకపోయినా వందే భారత్‌లో మీల్స్!



**ఢిల్లీ:** వందే భారత్ రైళ్లలో ప్రయాణీకులకు భారతీయ రైల్వే కొత్త సదుపాయం అందుబాటులోకి తెచ్చింది. ఎవరైనా టికెట్ బుకింగ్ సమయంలో ఫుడ్ ఆప్షన్ ఎంచుకోకపోయినా.. ప్రయాణ సమయంలో కొనుగోలు చేసుకునే వెసులుబాటు కల్పించింది. ఆహారం అందుబాటును బట్టి సిబ్బంది ఆహారాన్ని అందజేస్తారని రైల్వే బోర్డు శుక్రవారం తెలిపింది. ఈ మేరకు ఐఆర్‌సీటీసీకి లేఖ రాసింది. టికెట్ బుక్ చేసుకున్నప్పుడు ఫుడ్‌ను ఎంచుకోని వారికి, కరెంట్ బుకింగ్ ప్రయాణికులకు ఈ సదుపాయం ప్రయోజనకరంగా ఉండనుంది.


వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు టికెట్ బుక్ చేసుకునేటప్పుడు మీల్స్ అనేది ఆప్షనల్‌గా ఉంటుంది. కొందరు ప్రత్యామ్నాయాలు చూసుకోవచ్చన్న ఉద్దేశంతో ఫుడ్ ఆప్షన్‌ను తొలగిస్తుంటారు. అనుకోని కారణాల వల్ల అలా ఏర్పాటు చేసుకోవడంలో విఫలమైన సందర్భంలో రైళ్లలోనే డబ్బులిచ్చి కొందామన్నా.. ఆహారాన్ని ఇచ్చేందుకు సిబ్బంది నిరాకరిస్తున్నారు. డబ్బులు చెల్లించేందుకు ముందుకొచ్చినా తమకు ఆహారం ఇవ్వడం లేదంటూ ఐఆర్‌సీటీసీకి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలోనే కొత్త సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే బోర్డు తెలిపింది. అలాగే, రైళ్లలో అందించే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐఆర్‌సీటీసీకి సూచించింది. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రాత్రి 9 గంటల తర్వాత ట్రాలీల రూపంలో విక్రయాలు జరగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని లేఖలో ప్రస్తావించింది.

## రాహుల్ గాంధీ ఆరోపణలపై రాతపూర్వకంగా స్పందిస్తాం: ఈసీ




**ముంబయి:** మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటుచేసుకున్నాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను తాము గౌరవిస్తున్నామని.. త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని పేర్కొంది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించి పూర్తి వాస్తవాలు, విధానపరమైన అంశాలతో కమిషన్ సమాధానం ఇస్తుందని తెలిపింది.ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ లిస్ట్ నుంచి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నా అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలు తమకు ఇవ్వాలని ఈసీని కోరామని.. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా అర్థమవుతుందని తెలిపారు. అలాగే, ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఒక బూత్‌నుంచి మరొక బూత్‌కు ఎందుకు బదిలీ చేశారో తెలుస్తుందని పేర్కొన్నారు. అయితే ఈ విషయంపై ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదన్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా లేదు గనకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఎన్నికల సంఘం ఆసక్తి చూపడంలేదని రాహుల్ ఆరోపించారు.

## విజయవాడ రైల్వే డివిజన్‌లో ట్రాక్‌ల ఆధునికీకరణ..



**విశ్వంభర, విజయవాడ:** ట్రాక్ మౌలిక సదుపాయాలను ఆధునికీకరించడంలో విజయవాడ రైల్వే డివిజన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా 1,287.76 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను గంటకు 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా అప్‌గ్రేడ్ చేసే పనులను ముమ్మరం చేసింది. గంటకు 130 కిలోమీటర్ల వేగంతో రైళ్లు ప్రయాణించేలా డివిజన్ పరిధిలోని 58 శాతం ట్రాక్ ప్రస్తుతం అందుబాటులోకి వచ్చినట్లు రైల్వే అధికారులు తెలిపారు. నిడదవోలుభీమవరం, నరసాపూర్‌గుడివాడమచిలీపట్నం, కాకినాడ పోర్టు సామర్లకోట మార్గంలో 473.4 కిలోమీటర్ల మేర ట్రాక్‌ను అప్‌గ్రేడ్ చేసినట్లు సీనియర్ డివిజనల్ ఇంజినీరు వరుణ్‌బాబు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరంలో 129 కిలోమీటర్ల మేర స్లీపర్ రెన్యువల్, 164 కి.మీ. మేర రైల్ రెన్యువల్ సాధించినట్లు వరుణ్‌బాబు తెలిపారు. పీక్యూఆర్ఎస్, టీఆర్‌టీ మెషీన్లను ఉపయోగించి త్వరితగతిన ఆధునికీకరణ పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. కీలకంగా పనిచేసిన సిబ్బందిని ఈ సందర్భంగా విజయవాడ డీఆర్ఎం నరేంద్ర పాటిల్ అభినందించారు.

## ఏపీలో ప్రతి పౌరుడికి డిజిలాకర్.. అన్ని పత్రాలు వాట్సప్‌లోనే

**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇకపై అన్ని ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేయనున్నట్లు ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ తెలిపారు. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పిస్తామని.. అన్ని పత్రాలను వాట్సప్‌లోనే డౌన్‌లోడ్ చేసుకొనే సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. శుక్రవారం వాట్సప్ గవర్నెన్స్‌పై ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ సమీక్ష నిర్వహించారు. "డేటా అనుసంధానంతో పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. డేటా అనుసంధాన ప్రక్రియను వెంటనే పూర్తి చేస్తున్నాం. తద్వారా వాట్సప్ ద్వారానే ప్రభుత్వానికి అర్జీలు, ఫిర్యాదులు చేసే అవకాశం ఉంటుంది. చదువురాని వాళ్లు వాయిస్ మెసేజ్ ద్వారా అర్జీలు, ఫిర్యాదులు చేసేందుకు అవకాశం కల్పిస్తాం. ప్రతి శాఖలో చీఫ్ డేటా టెక్నికల్ అధికారిని నియమించేలా చర్యలు తీసుకుంటాం. నిరంతరాయ సేవల కోసం ఆర్టీజీఎస్ ద్వారా డేటా లేక్ ఏర్పాటు చేస్తాం" అని భాస్కర్ తెలిపారు.

### కుంభమేళాలో 6 లక్షల మంది యాత్రికులకు

# 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' అన్నదానం

**ప్రయాగ్‌రాజ్:** ప్రపంచ ప్రఖ్యాత మానవతావాది, ఆధ్యాత్మికవేత్త గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్ఫూర్తితో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ కార్యకర్తలు ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో భక్తులకు విశేష సేవలందిస్తున్నారు. లక్షలాది మంది యాత్రికులకు ఆరోగ్యకరమైన భోజనం, వసతి, వైద్యసేవలను సమకూరుస్తున్నట్లు ఆ సంస్థ తెలిపింది. ఆర్ట్ ఆఫ్ లివింగ్‌కు చెందిన శ్రీశ్రీ తత్వ సంస్థ కుంభమేళాకు విచ్చేసిన యాత్రికులు, భక్తులు, అఖాడాలు, కల్పవాసీలకు ఇప్పటివరకూ 250 టన్నుల ఆహారాన్ని అందించింది. రోజూ రెండు సార్లు వెయ్యి కిలోల చొప్పున కిచిడీ ప్రసాదాన్ని అక్కడి సెక్టార్ 8లో ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ క్యాంపులో భక్తులకు అందిస్తున్నారు. ఇప్పటివరకు 6 లక్షల బిస్కెట్ ప్యాకెట్లు, 40 వేల లీటర్ల నెయ్యి, 70 వేల ప్యాకెట్ల సోయా చిరుతిళ్లను భక్తులకు పంపిణీ చేశారు. ఇవే కాకుండా ఎనిమిది మంది ఆయుర్వేద వైద్యులతో కూడిన బృందం ఇప్పటివరకూ 5000 మందికి పైగా భక్తులకు నాడీ పరీక్షలు జరిపి వైద్య సహాయం అందించినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సేవా కార్యక్రమాలు ఫిబ్రవరి 26 వరకూ కొనసాగనున్నాయి.గురుదేవ్ సూచన మేరకు మహాకుంభ్ ప్రాంతంలోని 25 సెక్టార్లలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కోసం నవచేతనా శిబిరాలు నిర్వహించి, వారందరికీ అధిక పని ఒత్తిడిని తగ్గించేందుకు, భావావేశాలను అదుపుచేసేందుకు అవసరమైన ధ్యాన శిక్షణ ఇచ్చారు. తద్వారా వారు తక్కువ సమయంలోనే అధిక విశ్రాంతిని పొంది తిరిగి విధులను సమర్థంగా నిర్వహించే వీలు కలిగింది. సెక్టర్ 8లోని భజరంగ్ దాస్ మార్గ్‌లో ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ క్యాంపులో రోజూ సత్సంగాలు, ప్రవచనాలు, రుద్రపూజ, హోమాలు నిర్వహిస్తున్నారు. ఈ వారం మొదట్లో గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ కుంభమేళాకు విచ్చేసి, ప్రపంచం నలుమూలల నుంచి విచ్చేసిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ భక్తులతో కలసి నాగవాసుకి ఘాట్ వద్ద స్నానం ఆచరించారు. అనంతరం సతువాబాబా ఆశ్రమంలో ఆధ్యాత్మిక చర్చలు జరిపిన అనంతరం స్వామి అవధేశానంద గిరీజీని కలుసుకున్నారు. వసంత పంచమి రోజున త్రివేణి సంగమంలో పుణ్యస్నానమాచరించిన అనంతరం ఆయన దిగంబర అఖాడా సాధువుల్ని కలుసుకున్నారు.



ఫిబ్రవరి 4న గురుదేవ్ కుంభమేళా ప్రాంగణంలో జరిగిన సత్సంగానికి హాజరైన వేలాది భక్తులచే ఆనందకరంగా ధ్యానం చేయించారు. ప్రపంచవ్యాప్తంగా 180 దేశాలలో ప్రత్యక్షప్రసారమైన ఈ సత్సంగం, ధ్యానంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. "అశాశ్వతమైన వాటి నుంచి శాశ్వతత్వానికీ, వ్యక్తిగత చేతన నుంచి బ్రహ్మ చైతన్యానికి మరలే అద్భుతమైన సమయం ఈ మహా కుంభమేళా. ప్రతి ఒక్కరూ తమలోని సత్యాన్ని కేవలం బుద్ధితో కాకుండా అనుభవపూర్వకంగా తెలుసుకునేందుకు ఇది సరైన సమయం. భిన్నత్వంలో ఏకత్వాన్ని ఒక ఉత్సవంగా జరిపేందుకు లక్షలాది భక్తులు ఈ కుంభమేళాకు తరలివచ్చారు" అని గురుదేవ్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 5 నుంచి గురుదేవ్ ఇక్కడి ఏకాత్మధామ్‌లో ఆది శంకరాచార్యుల జీవితగాథకు అంకితమిచ్చిన మ్యూజియాన్ని సందర్శించారు. అనంతరం కార్ష్ణి ఆశ్రమానికి చెందిన స్వామి శరణానందజీ, గీతా మనీషి, స్వామి జ్ఞానానంద మహరాజ్, సాధ్వి రితంభరజీ, శ్రీ మలుక్ పీఠాధీశ్వర స్వామి రాజేంద్రదాస్‌జీలతో పాటు పలువురు ప్రభుత్వ అధికారులు, ఛార్టెడ్ అకౌంటెంట్ల సంఘం సభ్యులు, హైకోర్టు జడ్జిలు, అశుతోష్ మహరాజ్ శిష్యులను కలుసుకున్నారు.

## అమెరికా బహిష్కరణ జాబితాలో 487 మంది భారతీయులు: విదేశాంగశాఖ




**ఢిల్లీ:** అక్రమ వలసదారులను తరలింపు ప్రక్రియను జోరుగా కొనసాగిస్తున్న అమెరికా .. 104 మంది భారతీయులను వెనక్కి పంపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అమెరికా బహిష్కరణ తుది జాబితాలో 487 మంది భారతీయులు ఉన్నట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని అమెరికా ప్రభుత్వం భారత్‌కు తెలియజేసినట్లు పేర్కొంది.

వలసదారులను సంకెళ్లు వేసి తరలిస్తున్నారని వస్తోన్న ఆరోపణలపై స్పందిస్తూ.. వీటికి సంబంధించి అమెరికా వద్ద తమ ఆందోళన తెలియజేశామని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా అమెరికాతో సంప్రదింపులు జరుపుతామన్నారు. అక్రమంగా అమెరికా వెళ్లినట్లు గుర్తించిన భారతీయులను సురక్షితంగా తీసుకువస్తామన్నారు.

సైనిక విమానాల్లో తరలిస్తోన్న ప్రక్రియపై మిస్రీ స్పందిస్తూ.. తాజా బహిష్కరణ ప్రక్రియ మునుపటి విమానాలతో పోలిస్తే భిన్నంగా ఉందన్నారు. అయినప్పటికీ.. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమని అమెరికా ప్రభుత్వ విధానంలోనే పేర్కొన్న ఈ సందర్భంగా విషయాన్ని గుర్తుచేశారు.

**ఇప్పటివరకు 15 వేల మంది..**

అక్రమ వలసదారులను తిరిగి స్వదేశాలకు పంపించే ప్రక్రియ కొత్తదేమీ కాదని భారత ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. గడిచిన 15 ఏళ్లలో 15,756 మంది భారతీయులను వెనక్కి పంపించినట్లు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. 2009లో ఈ సంఖ్య 734గా ఉండగా.. 2019లో గరిష్ఠంగా 2042 మందిని తిరిగి పంపించిందన్నారు. విదేశాంగ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం.. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వచ్చిన వలసదారుల సంఖ్య ఇలా ఉంది..

2009లో734 మంది కాగా.. 2010799, 2011597, 2012530, 2013515, 2014591, 2015708, 20181180, 20192042, 20201889, 2021805, 2022862, 2023617, 2024లో 1368 మంది భారతీయులను అమెరికా వెనక్కి పంపించింది. 2025లో ఇప్పటివరకు 104 మందిని పంపినట్లు విదేశాంగ మంత్రి వెల్లడించారు.

## మరో వివాదంలో తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**విశ్వంభర, విజయవాడ:** తిరువూరు తెదేపా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరో వివాదంలో చిక్కుకున్నారు. ఎమ్మెల్యే వేధింపులు తాళలేక తెలుగుదేశం కార్యకర్త డేవిడ్ గురువారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పార్టీ కోసం కష్టపడిన తనను అక్రమ కేసులతో వేధిస్తున్నారని.. ఆత్మహత్యాయత్నానికి ముందు డేవిడ్ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. ప్రస్తుతం అతను విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. డేవిడ్ సెల్ఫీ వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వీడియో బయటకు రాకుండా కొలికపూడి నిన్న అందరినీ బెదిరించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీకి ఈడీ షాక్.. రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు




**విశ్వంభర, విశాఖపట్నం:** వైసీపీ మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, ఆడిటర్ జీవీకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాకిచ్చింది. హయగ్రీవ ఫామ్స్‌కు చెందిన రూ.44.74 కోట్ల ఆస్తులు జప్తు చేసింది. హయాగ్రీవ భూముల అమ్మకాల్లో ఎంవీవీ, ఆయన ఆడిటర్ జీవీ, మేనేజింగ్ పార్టనర్ గద్దె బ్రహ్మాజీలు సూత్రధారులుగా ఈడీ తేల్చింది. ప్లాట్లు అమ్మి దాదాపు రూ.150 కోట్లు ఆర్జించినట్లు వెల్లడించింది. ఎంవీవీ, జీవీ ఇళ్లు, కార్యాలయాల్లో గతేడాది అక్టోబరులో సోదాలు నిర్వహించింది. నకిలీ పత్రాలు సృష్టించే డిజిటల్ పరికరాలు సహా, వివిధ పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది.విశాఖ హయగ్రీవ భూముల్లో జరిగిన కుంభకోణాన్ని ఈడీ బట్టబయలు చేసింది. వృద్ధులు, అనాథలకు సేవ చేయడానికి కేటాయించిన భూముల్ని వైకాపా నేతలు అన్యాక్రాంతం చేసినట్టు దర్యాప్తులో తేల్చింది. ఎండాడలోని హయగ్రీవ ప్రాజెక్టుకు సంబంధించిన 12.51 ఎకరాల భూమిని మోసపూరితంగా లాక్కున్నారని గతేడాది జూన్ 22న చిలుకూరు జగదీశ్వరుడు, ఆయన భార్య రాధారాణి.. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అక్కడ నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ దర్యాప్తు చేపట్టింది.

## పాక్ చొరబాటు కుట్ర భగ్నం..

**ఏడుగురిని హతమార్చిన సైన్యం!**



**శ్రీనగర్:** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించాలన్న పాక్ ఉగ్రవాదుల కుట్రలను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. నియంత్రణ రేఖను దాటేందుకు యత్నిస్తుండగా ఏడుగురు చొరబాటుదారులను హతమార్చాయి. మృతుల్లో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది కూడా ఉన్నట్లు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గల కృష్ణ ఘాటి సెక్టార్‌లో ఫిబ్రవరి 4 5 మధ్యరాత్రి వేళ ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. నియంత్రణ రేఖ (LOC)ను దాటి భారత ఫార్వర్డ్ పోస్ట్‌పై దాడికి యత్నిస్తున్న పాకిస్థాన్ బోర్డర్ యాక్షన్ టీమ్‌పై సైన్యం మెరుపుదాడికి పాల్పడింది. ఈ క్రమంలో జరిగిన కాల్పుల్లో ఏడుగురు చొరబాటుదారులు హతమైనట్లు ఆర్మీ వర్గాలు తెలిపాయి. మృతుల్లో 23 పాకిస్థానీ ఆర్మీ రెగ్యులర్స్ ఉన్నట్లు పేర్కొన్నాయి. మిగతా వారు ఉగ్రవాదులని, వారు అల్‌బదర్ గ్రూప్‌నకు చెందిన వారై ఉంటారని సదరు వర్గాలు తెలిపాయి.

పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ శాంతి మంత్రం వల్లెవేసిన కొద్ది రోజులకే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. కశ్మీర్ సహా అన్ని సమస్యలన్నింటినీ భారత్‌తో సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవాలని కోరుకుంటున్నట్లు ఇటీవల ఆయన ఓ కార్యక్రమంలో వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్ర సంస్థలు తాజాగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కశ్మీర్ సంఘీభావ దినం పేరుతో సంయుక్త సదస్సు నిర్వహించినట్లు తెలిసింది. దీనికి హమాస్ కూడా హాజరైనట్లు ప్రచారం జరిగింది. దీంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమయ్యాయి.

## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు




**విశ్వంభర, అమరావతి:** ఈనెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నారు. 24న ఉదయం ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 28న 202526 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశముంది. 15 పనిదినాలు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ తర్వాత సభ ఎన్ని రోజులు జరపాలనేదానిపై నిర్ణయం తీసుకోనున్నారు. అసెంబ్లీ సమావేశాలకు మంత్రులు పూర్తి స్థాయి సబ్జెక్టుతో హాజరు కావాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## కేజ్రీవాల్ 'ఆపరేషన్ లోటస్' ఆరోపణలు

- విచారణకు ఎల్‌జీ ఆదేశం

**ఢిల్లీ:** అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు ముందు దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. భాజపా 'ఆపరేషన్ లోటస్'కు కుట్రలు పన్నుతోందని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. దీనిపై కమలదళం తీవ్రంగా మండిపడింది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఆరోపణలపై విచారణకు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశించారు.బీజేపీ తమ పార్టీ అభ్యర్థులను వారి వైపు లాక్కోవాలని ప్రయత్నాలు చేస్తోందని, పలువురు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫోన్ కాల్స్ చేసి రూ.15 కోట్లు ఇస్తామని ఆశ పెట్టినట్లు కేజ్రీవాల్, ఇతర నేతలు గురువారం ఆరోపించారు. పార్టీ నేతలను భయపెట్టి బీజేపీలో చేర్చుకోవడానికి తప్పుడు ఎగ్జిట్ పోల్స్ సర్వేలు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ ఎన్ని కుట్రలు చేసినా తమ నేతలు మోసపోరని అన్నారు. భాజపాకు ఓటమి భయం పట్టుకుందని అందువల్లే తమ పార్టీ నేతలను ఆకర్షించడానికి విశ్వప్రయత్నాలు చేస్తోందని సీనియర్ నేత సంజయ్ సింగ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా ఆప్ నేతలు చేస్తున్న ఆరోపణలను భాజపా ఖండించింది. దేశ రాజధానిలో భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందనే భయంతో ఆప్ నేతలు ఏదేదో మాట్లాడుతున్నారని ఢిల్లీ భాజపా చీఫ్ విరేంద్ర సచ్‌దేవా అన్నారు. ఢిల్లీ భాజపా కార్యదర్శి విష్ణు మిట్టల్ ఈ విషయంపై లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాకు లేఖ రాశారు. తమ పార్టీపై అసంబద్ధమైన ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఏసీబీతో విచారణ చేయించాలని, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టాలని అధికారులను గవర్నర్ ఆదేశించారు. దీంతో పార్టీ అధినేత కేజ్రీవాల్, సీనియర్ నేత సంజయ్‌సింగ్ తదితరుల నివాసాలకు ఏసీబీ అధికారులు చేరుకొన్నారు.



**కేజ్రీవాల్ నివాసానికి ఎమ్మెల్యే అభ్యర్థులు..**

అంతకుముందు ఆమ్‌ఆద్మీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్నారు. పార్టీకి చెందిన 70 మంది అభ్యర్థులు, ముఖ్యమంత్రి ఆతిశీ , సీనియర్ నేతలు మనీష్‌సిసోదియా, సంజయ్ సింగ్, ఇమ్రాన్ హుస్సేన్ కేజ్రీవాల్‌తో సమావేశమయ్యారు.ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల పోలింగ్‌లో సాయంత్రం 5 గంటల వరకు 57.70 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఆప్‌భాజపాల మధ్య హోరాహోరీగా జరిగిన పోరులో భాజపా వైపే ఢిల్లీ ప్రజలు మొగ్గు చూపినట్లు ఎగ్జిట్ పోల్స్ అంచనా వేశాయి. శనివారం (ఫిబ్రవరి 8న) ఫలితాలు వెలువడనున్నాయి.

## కడప జైలులో ముగిసిన దస్తగిరి విచారణ



**విశ్వంభర, కడప:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి విచారణ ముగిసింది. కడప జైలులో విచారణ అధికారి రాహుల్.. దస్తగిరిని 3 గంటల పాటు ప్రశ్నించారు. గత ఏడాది జైలులో కలిగిన ఇబ్బందులను దస్తగిరి అధికారికి వివరించారు. విచారణ ముగిసిన అనంతరం దస్తగిరి పులివెందుల వెళ్లిపోయారు.

# విజయసాయిరెడ్డి చెప్పిన మాటలకు కన్నీళ్లు వచ్చాయి

## జగన్‌పై షర్మిల సంచలన వ్యాఖ్యలు



**విశ్వంభర, అమరావతి:** విజయ సాయిరెడ్డితో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం, వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన విజయ సాయిరెడ్డి కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు షర్మిలతో ఇటీవల భేటీ కావడం వైకాపాలో కలకలం రేపింది. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన ఆయన హైదరాబాద్‌లో షర్మిల ఇంటికి వెళ్లారని, దాదాపు 3 గంటలపాటు రాజకీయ అంశాలపై చర్చించారని మీడియాలో కథనాలు వచ్చాయి. తాజాగా స్పందించిన షర్మిల ఆ భేటీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు.

''విజయసాయిరెడ్డితో చాలా అంశాలు మాట్లాడాం. జగన్ వల్ల పడిన ఇబ్బందులను సాయిరెడ్డి చెప్పారు. నా పిల్లలకు సంబంధించిన విషయమే నేను చెబుతా. షేర్లు తనకే చెందాలంటూ నాపై, నా తల్లిపై జగన్ కేసు వేశారు. నా మాటలు అబద్ధాలని విజయసాయిరెడ్డితో జగనే చెప్పించారు. సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి మాటలు అసత్యమని విజయమ్మే చెప్పారు. ఆ తర్వాత కూడా విజయసాయిరెడ్డిపై జగన్ ఒత్తిడి తెచ్చారట. ఆయన అంగీకరించకుంటే సుబ్బారెడ్డితో మాట్లాడించారు. ఆ తర్వాత మళ్లీ విజయసాయిరెడ్డిని జగన్ పిలిపించి 40 నిమిషాల పాటు స్వయంగా డిక్టేట్ చేశారట! ఎలా చెప్పాలి, నాపై ఏం మాట్లాడాలో జగనే మొత్తం వివరించారట. తర్వాత ప్రెస్‌మీట్ పెట్టకపోవడంతో జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారట. ఈ విషయాలన్నీ విజయసాయిరెడ్డి నాకు స్వయంగా చెప్పారు. ఆయన చెప్పినవి విన్నాక కన్నీళ్లు వచ్చాయి''

క్యారెక్టర్ అంటే ఏమిటో జగన్ మరిచిపోయారు..

''జగన్ ఇటీవల క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారు. అసలు క్యారెక్టర్ అంటే ఏమిటో జగన్ మరిచిపోయారు. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి చేశారు. నా పరువు పోతుంది.. వదిలేయండి అన్నా.. అని చెప్పినా జగన్ ఊరుకోలేదు. ఏ అబద్ధం ఎలా చెప్పాలో జగన్ చెబితే.. విజయసాయిరెడ్డి రాసుకున్నారట. ఇది జగన్‌రెడ్డి మహోన్నతమైన క్యారెక్టర్. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని జగన్ ఇన్ని కుట్రలు చేశారు. జగన్, అతని భార్య ఎంత దిగజారిపోయారో బైబిల్ ముందు కూర్చుని ఆలోచన చేయాలి. నా పిల్లలకు మీ ముఖం చూపించే ధైర్యం ఉందా? సొంత చెల్లి, ఆమె బిడ్డలకే వెన్నుపోటు పొడిచారు. మీరా.. ఇంకొకరి గురించి మాట్లాడేది. దెయ్యాలు వేదాలు వల్లిస్తే ఎంత అసహ్యంగా ఉంటుందో.. జగన్ చెబితే అలా ఉంది. జగన్‌కు విశ్వసనీయత, విలువలు ఏ మాత్రం లేవు''

వైఎస్ ఆశయాలను కాలరాశారు..

''నీతులు చెప్పే జగన్.. ఆయన మాత్రం పాటించరు. వైఎస్ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్.. ఆయన ఆశయాలను కాలరాశారు. మద్య నిషేధం అన్న వ్యక్తి.. మద్యం ఏరులై పారించారు. నీకు ఏ మాత్రం విలువలు, విశ్వసనీయత లేదు. సొంత చిన్నాన్నను చంపారని సీబీఐ అవినాష్‌రెడ్డి పేరు చెప్పింది. అలాంటి వ్యక్తికి ఎంపీ సీటు ఇచ్చి పక్కన పెట్టుకున్నారు. ప్రాణం తీసే వరకు చిన్నాన్న నీతోనే ఉన్నారు కదా. సొంత చెల్లెలు క్యారెక్టర్ పై బురద చల్లారు. నా బిడ్డల ఆస్తుల కోసం ఇన్ని డ్రామాలా? కుట్రలా? విజయసాయి రెడ్డి ఈ విషయాలన్నీ నాకు చెప్పారు. జగన్ ఇంత నీచంగా వ్యవహరిస్తారని తెలిసి బాధ కలిగింది. విజయసాయి రెడ్డి ప్రయాణం ఏమిటో నాకు తెలియదు'' అని షర్మిల అన్నారు.

# బీసీలకు జరుగుతున్న అన్యాయంపై గులాబీ పార్టీ మరో యాక్షన్ ప్లాన్!




**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ బీసీ వర్గాలకు చేస్తున్న అన్యాయంపై క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ సమాయత్తం అవుతున్నది. ఇందులో భాగంగా శుక్రవారం అందుబాటులో ఉన్న బీసీ నేతలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమయ్యారు. ఎమ్మెల్సీ శాంబిపూర్ రాజు నివాసంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీకి చెందిన పలువురు సీనియర్ బీసీ నేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల మాదిరే బీసీలకు ఇచ్చిన హామీలను కూడా డొల్ల అన్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్న విషయంపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు హామీలు ఇచ్చి, మాట తప్పిన తీరుపై బీసీ వర్గాలను మరింత చైతన్యం చేయాలన్న దిశగా పార్టీ కార్యాచరణ రూపొందించేందుకు సిద్ధమైంది.తాజాగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ, కులగణన పేరుతో ప్రకటించిన గణాంకాల్లో బీసీ వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగిందన్న అభిప్రాయాన్ని నేతలు ఈ సమావేశంలో వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ కావాలనే బీసీ వర్గాల సంఖ్యను భారీగా తగ్గించిందని బీసీ నేతలు అభిప్రాయపడ్డారు. దీనిపై ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలన్న సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. పార్టీ తరఫున బీసీ వర్గాలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాజకీయ అవకాశాలను, ఇచ్చిన పార్లమెంట్ అసెంబ్లీ సీట్లకు సంబంధించిన అవకాశాలను కూలంకషంగా చర్చించారు. బీసీలకు అండగా నిలబడేందుకు బీఆర్ఎస్ తరఫున తీసుకోబోయే కార్యాచరణపైనా విస్తృతంగా చర్చించే ఉద్దేశంతో ఆదివారం తెలంగాణ భవన్‌లో సమావేశం నిర్వహించనున్నట్లు సమాచారం.

# తిరుమల అతిథిగృహంలో దంపతుల ఆత్మహత్య

**విశ్వంభర, తిరుమల :** ఆపద మొక్కులవాడు కొలువుదీరిన తిరుమల కొండపై దంపతులు బలవన్మరణానికి పాల్పడిన ఘటన కలకలం సృష్టించింది. తిరుమలలోని నందకం అతిథిగృహంలో దంపతులు ఆత్మహత్య చేసుకున్నారు. గెస్ట్‌హౌస్‌లోని రూమ్ నం. 203లో తిరుపతి అబ్బన్న కాలనీకి చెందిన భర్త శ్రీనివాసులు నాయుడు, భార్య అరుణ చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకున్నారు. ఈ దంపతులు నిన్న ఉదయం రూమ్ తీసుకున్నారు. అయితే, వారు రూమ్ నుంచి బయటకు రాకపోవడంతో టీటీడీ సిబ్బందికి అనుమానం వచ్చి కిటికీలు తెరిచి చూశారు. దాంతో వారు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించారు. దాంతో వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి మృతదేహాలను పోస్టుమార్టం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. కాగా, శ్రీనివాసులు దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రతన్ టాటా వీలునామాలో.. రహస్య వ్యక్తికి రూ. 500 కోట్లు!



**విశ్వంభర, ముంబాయి** : దేశం గర్వించదగ్గ ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా ఇటీవల కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఆయన మృతితో యావత్ దేశం కంటతడి పెట్టింది. గొప్ప మానవతామూర్తిగా, సమాజ సేవకుడిగా పేరుగాంచిన రతన్ టాటా తనకున్న వేల కోట్ల ఆస్తిని సోదరుడు జిమ్మీ టాటాకు, తన వద్ద పని చేస్తున్న వారికి, పెంపుడు శునకాలకు కూడా వీలునామా రాశారు. తాజాగా బయటకు వచ్చిన ఆయన వీలునామా చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఒక రహస్య వ్యక్తికి తన ఆస్తిలో రూ. 500 కోట్లు ఇవ్వాలని వీలునామాలో ఆయన పేర్కొన్నట్టు సమాచారం.

జంషెడ్ పూర్ కు చెందిన ట్రావెల్స్ వ్యాపారి మోహన్ దత్తానే ఆ రహస్య వ్యక్తి అని మీడియా వర్గాలు పేర్కొంటున్నాయి. టాటా వద్ద ఆరు దశాబ్దాలకు పైగా మోహన్ దత్తా నమ్మకంగా పని చేశారు. దత్తాకు చెందిన 'స్టాలియన్ ట్రావెల్ ఏజెన్సీ' 2013 నుంచి తాజ్ సర్వీసెస్ తో కలిసి పని చేస్తోంది.

టాటా గ్రూప్ అధికారులు చెపుతున్న వివరాల ప్రకారం... టాటా కుటుంబానికి దత్తా చాలా సన్నిహితంగా ఉండేవారు. రతన్ టాటా మరణించినప్పుడు ఆయనతో తనకున్న సాన్నిహిత్యం గురించి దత్తా మాట్లాడుతూ... టాటా తనకు 24 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి తెలుసని చెప్పారు. తాను జీవితంలో ఎదగడానికి టాటా ఎంతో సాయం చేశారని తెలిపారు.

# 30 ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**విశ్వంభర, దేవరకద్ర నియోజకవర్గం** : గతంలో ఎన్నడు లేని విధంగా స్వయంగా ఎమ్మెల్యే రైతుల ఇబ్బందులను గుర్తించి, టిఎస్ ఎస్ పి డి సి ఎల్ , సిఎండి తో సమావేశమై ఒకే విడతలో 100 ట్రాన్స్ ఫర్మ్స్ మంజూరు చేయించడం గొప్ప విషయం అన్నారు. తమ 30 ఏళ్ల సర్వీస్ లో ఎంతోమంది ఎమ్మెల్యేలను చూసామని, కానీ ఇంతలా రైతుల కోసం కష్టపడుతున్న జియంఆర్ లాంటి ఎమ్మెల్యే చూడటం మొదటిసారి అని పేర్కొన్నారు, రానున్న వేసవి కాల సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రైతులకు ఒకేసారి పెద్ద ఎత్తున ట్రాన్స్ఫార్మర్లు పంపిణీచేయడం చారిత్రాత్మకమన్నారు.

తదనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని... అందులో భాగంగా రైతులకు కరెంటు కష్టాలను తీర్చేందుకు సిఎండి తో చర్చించి, ఒకే విడతలో 100 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.నియోజకవర్గంలోని జడ్చర్ల సబ్ డివిజన్ పరిధిలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 3 కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ సంవత్సరం పాలనలో ఐదు కొత్తసబ్ స్టేషన్లు( అమిస్తాపూర్, పోల్కంపల్లి, గుడిబండ, తాటికొండ, ముత్యాలమ్మ పల్లి) ఏర్పాటు చేయడం జరిగిందని, అంతేకాక త్వరలో మూసాపేట్ మండలంలో 30 కోట్లనిధులతో 132/11 కె వి సబ్ స్టేషన్ ప్రారంభించ బోతున్నామని తెలియజేశారు. భూత్పూర్, అడ్డాకుల్, మూసాపేట్ మండలాలతో కలిపి సబ్ డివిజన్ ఏర్పాటు చెయ్యాలని, ట్రాన్స్ఫార్మర్ రిపేరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఇప్పటికే విద్యుత్ శాఖకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలియజేశారు. AB స్విచ్ లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇ కర్యక్రమ్ లో డి చెంద్రుమౌలి ఎ డి చంద్రశేకర్, ఎ ఇ రాములు, ఎల్ ఐ నరేందర్ రెడ్డి,JAC నల్లా తిరుపతియా గౌడ్ , మాజీ ఎంపీపీ బాగీ కృష్ణయ్య, సుధీ రెడ్డి లక్ష్మి కాంత్ రెడ్డి, బోయా రవి పాల్గోన్నారు.

# కొత్త ఆదాయపు పన్ను బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం




**ఢిల్లీ:** ప్రస్తుతం అమలులో ఉన్న దశాబ్దాల నాటి ఆదాయపు పన్ను చట్టం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురానున్నట్లు ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన బిల్లుకు ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ శుక్రవారం ఆమోదం తెలిపినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే వారం ఈ బిల్లు పార్లమెంటు ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. అనంతరం పార్లమెంటు స్టాండింగ్ కమిటీకి పంపించనున్నట్లు సమాచారం.

జనవరి 31న ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ తొలి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. రెండో విడతలో మార్చి 10న మొదలై, ఏప్రిల్ 4 వరకు కొనసాగనున్నాయి. ఫిబ్రవరి 1న 2025 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ.. ఐటీ చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ, నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నట్లు వెల్లడించారు.ఆదాయపు పన్ను చట్టం, 1961 అనేది ఆరు దశాబ్దాల క్రితం నాటిది. ప్రత్యక్ష పన్నులు, కార్పొరేట్ పన్ను, సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ పన్ను, గిఫ్ట్ అండ్ వెల్త్ ట్యాక్స్ ఇలా అన్నీ కలిపి 298 సెక్షన్లు, 23 అధ్యాయాలున్నాయి. ఈ చట్టాన్ని సంక్షిప్తంగా, స్పష్టంగా, సులభంగా అర్థం చేసుకొనేలా మార్చాలని భావిస్తోన్న కేంద్రం తగు చర్యలు చేపట్టింది. ఇందుకోసం సీబీడీటీ (CBDT) అంతర్గతంగా ఓ కమిటీ ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై ప్రజాభిప్రాయాలు, సలహాలను ఆహ్వానించింది. మొత్తంగా ఆదాయపు పన్ను శాఖకు 6,500 సూచనలు అందగా.. వీటిని పరిగణలోకి తీసుకొని కొత్త బిల్లును రూపొందించినట్లు తెలుస్తోంది.

# విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ..

## కేంద్ర కేబినెట్ ఆమోదం

**విశ్వంభర, విశాఖ:** విశాఖ రైల్వే జోన్ పరిధులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖపట్నం కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. వాల్తేర్ డివిజన్‌ను విశాఖపట్నం రైల్వే డివిజన్‌గా మారుస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్తగా రాయగడ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి..దీనిని ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ పరిధిలోకి తీసుకురానుంది. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. స్కిల్ ఇండియా కోసం రూ.8,800 కోట్లు, పీఎం కౌశల్ వికాస్ యోజన 4.0కి రూ.6000 కోట్లు, జన్ శిక్షణ్ సంస్థాన్‌కు రూ.858 కోట్లు విడుదలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు.

**విశాఖ రైల్వే డివిజన్.. ఈ స్టేషన్ల మధ్య భాగాలతో (దాదాపుగా)..!**

పలాస విశాఖపట్నం దువ్వాడ
కూనేరు విజయనగరం
నౌపాడ జంక్షన్ పర్లాకిమిడి
బొబ్బిలి జంక్షన్ సాలూరు
సింహాచలం నార్త్ దువ్వాడ బైపాస్
వడ్లపూడి దువ్వాడ
విశాఖ స్టీల్‌ప్లాంట్ జగ్గాయపాలెం (దాదాపు 410 కి.మీ పరిధిలో)

మరోవైపు, వాల్తేర్ డివిజన్‌లోని కొత్తవలస బచేలి, కూనేరు తెరువలి జంక్షన్, సింగాపుర రోడ్ కోరాపుట్ జంక్షన్, పర్లాకిమిడి గుణుపూర్ (దాదాపు 680 కి.మీల ) స్టేషన్ల పరిధిలో రాయగడ కేంద్రంగా కొత్త రేల్వే డివిజన్ ఏర్పాటు.



# టీటీడీ బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**ఢిల్లీ:** టీటీడీ బోర్డును రద్దు చేయాలన్న పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. తితిదే బోర్డు, తిరుపతి తొక్కిసలాట ఘటనపై రామచంద్ర యాదవ్ ఇటీవల పిటిషన్ దాఖలు చేశారు. సర్వోన్నత న్యాయస్థానం పర్యవేక్షణలో విచారణ జరగాలని, తొక్కిసలాట ఘటనలో పరిహారం పెంచాలని అందులో పేర్కొన్నారు.

ఈ క్రమంలో సీజే జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. పిటిషన్‌లో పేర్కొన్న అంశాలపై ఎలాంటి అభిప్రాయం వ్యక్తం చేయడంలేదని పేర్కొంది. పిటిషన్‌పై విచారణకు నిరాకరించింది.



# శ్రీవారిని దర్శించుకున్న కార్పొరేటర్ బన్నాల

**విశ్వంభర, సికింద్రాబాద్ :** బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తన జన్మదినాన ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని శుక్రవారం తిరుమలకి రావడం జరిగిందని తెలుపుతూ ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కేసీఆర్ ,కేటీఆర్, బండారి లక్ష్మారెడ్డిపై తెలంగాణ రాష్ట్ర ప్రజలందరిపై ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని కోరానని తెలిపారు. తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బన్నాల కుటుంబ సభ్యులు కార్పొరేటర్ గీతా ప్రవీణ్, సోదరి వాణి, వారి కుమారులు సాయిరామ కృష్ణ సాయి అక్షయ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై మరో కేసు నమోదు



**విశ్వంభర, హైదరాబాద్:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్ పై మరో కేసు నమోదు అయింది. మల్లన్న తమ కులాన్ని కించపరుస్తూ ప్రసంగం చేశాడని ఆరోపిస్తూ కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లోశుక్రవారం రెడ్డి సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు వాసన అశోక్ రెడ్డి మాట్లాడుతూ.. చింతపండు నవీన్ అలియాస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన స్వార్ధ రాజకీయ లబ్ధి కోసం రెడ్డిలపై ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి రెడ్డి సంఘ సభ్యలను దూషించడం సబబు కాదని, మల్లన్న పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటీవల వరంగల్ సభలో రెడ్డి కులస్తులపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.కాగా, ఫిబ్రవరి 28న వరంగల్ వేదికగా నిర్వహించిన 'బీసీ రాజకీయ యుద్ధభేరి' సభలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న సంచలన వ్యాఖ్యలు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కావటం ఖాయమని హాట్ కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డే చివరి ఓసీ సీఎం అని వ్యాఖ్యానించారు. తెలంగాణకు బీసీలే ఓనర్లు అని.. బీసీల ఆర్థికంగా వెనకబడ్డారని అంటున్నారని అదేదీ నిజం కాదన్నారు. అవసరమైతే బీఆర్ఎస్ పార్టీని కొనేంత డబ్బు బీసీల దగ్గర ఉందని అన్నారు.బీసీలకు బీ ఫారం ఇవ్వని వారితో బీసీలకు ఇక యుద్ధమేనని కీలక ప్రకటన చేశారు. అదే విధంగా రెడ్డి సామాజికవర్గాన్ని కుక్కలతో పోలుస్తూ దూషించడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపింది. మల్లన్న వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా రెడ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెడ్డి కులాన్ని కించపరిచేలా దూషించారని, అతనిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తున్నారు.

## కిసాన్ హైదరాబాద్ ఒక వినూత్న ప్రయత్నం

**కిసాన్ 2025 వ్యవసాయ ప్రదర్శనను ప్రారంభించిన మంత్రి తుమ్మల**

**విశ్వంభర, శేరిలింగంపల్లి :** మాదాపూర్ హైటెక్స్ ఎగ్జిబిషన్స్ సెంటర్ వేదికగా ఏర్పాటుచేసిన ప్రతిష్టాత్మక 3వ ఎడిషన్ కిసాన్ అగ్రి షో 2025 ను శుక్రవారం తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కిసాన్ ఫోరం ప్రైవేట్ లిమిటెడ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండేతో కలిసి ప్రారంభించారు. వ్యవసాయ రంగ ప్రముఖులు, నిపుణులు, మార్గదర్శకులు, రైతులందరిని ఒకే తాటిపైకి తీసుకురావడానికి కిసాన్ హైదరాబాద్ 2025 షో ను ఏర్పాటు చేశారు. వ్యవసాయంలో అత్యాధునిక పురోగతిపై సంభాషణ, సహకారం, పరిశోధనకు ప్రోత్సాహకరంగా పనిచేస్తుంది. కిసాన్ హైదరాబాద్ 2025 వ్యవసాయ పరిశ్రమలోని విభిన్న రంగాలకు చెందిన ప్రదర్శనకారులకు ప్రభావవంతమైన వేదికను అందిస్తోంది. ఈ ప్రదర్శనలో వ్యవసాయ యంత్రాలు, ట్రాక్టర్లు , పనిముట్లు, నీరు నీటిపారుదల పరిష్కారాలు, ప్లాస్టికల్చర్, వివిధ సాధనాలు వాటి పనిముట్లు, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, వ్యవసాయంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, కాంట్రాక్ట్ వ్యవసాయ పరిష్కారాలు, వ్యవసాయ ఇన్‌పుట్‌లు, రక్షిత సాగు సాంకేతికతలతో పాటు వ్యవసాయం కోసం మొబైల్ యాప్‌లు, అలాగే కస్టమ్ క్లియరెన్స్ సేవలు వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులు తదితర సేవలు ఉన్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కిసాన్ అగ్రి షో గురించి మాట్లాడుతూ.. కిసాన్ హైదరాబాద్ వ్యవసాయంలో విభిన్న వాటాదారులను విజయవంతంగా ఒకచోట చేర్చిన ఒక వినూత్న ప్రయత్నమని, ఈ కార్యక్రమంలో ఆవిష్కరణలను ప్రదర్శించడమే కాకుండా వ్యవసాయ రంగం స్థిరమైన వృద్ధికి అవసరమైన చర్చలను కూడా సులభతరం చేస్తుందన్నారు. కిసాన్ హైదరాబాద్ 2025 విజయాన్ని ప్రస్తావిస్తూ కిసాన్ ఫోరం ప్రైవేట్ లిమిటెడ్ కన్వీనర్ నిరంజన్ దేశ్‌పాండే సంతోషాన్ని వ్యక్తం చేశారు. కిసాన్ హైదరాబాద్ 2025కి లభిస్తున్న స్పందన చూసి సంతృప్తిగా ఉందన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్ విభాగం, రాష్ట్ర సహకార నూనెగింజల పెంపకందారుల సమాఖ్య, వ్యవసాయ విశ్వవిద్యాలయం తో పాటు సంస్థలు వ్యవసాయ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి.

# విద్య, పరిశోధనలకు సరిహద్దులు లేవు: ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** విద్య, పరిశోధనలకు సరిహద్దులు ఉండబోవని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి అన్నారు. శుక్రవారం ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ డి. శ్రీరాములు రచించిన మార్కెటింగ్ మేనేజ్ మెంట్ పుస్తకాన్ని, ఉస్మానియా విశ్వవిద్యాలయం, ప్రొఫెసర్ లక్ష్మీ నరసింహ సహకారంతో వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రముఖ విద్యావేత్తలు, ప్రముఖుల సమక్షంలో ఉన్నతవిద్యామండలి చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీజీసీహెచ్‌ఈ, వైస్‌ఛైర్మన్, ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్, జెఎన్ టీయూహెచ్, ప్రొఫెసర్ ఈ. పురుషోత్తం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వి. బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ....మార్కెటింగ్ మేనేజ్‌మెంట్, విద్యారంగంలో డాక్టర్ డి.శ్రీరాములు విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ పుస్తకం విద్యార్థులకు, పరిశోధకులకు, పరిశ్రమల నిపుణులకు విలువైన విద్యా వనరుగా ఉపయోగపడుతుందన్నారు. అకాడమిక్ ఎక్సలెన్స్ జ్ఞాన వ్యాప్తికి తెలంగాణలో ఉన్నత విద్యా సంస్థలకు ఇది ఎంతో ఉపయక్తంగా ఉంటుందన్నారు. ఉన్నత విద్యలో నిరంతర పరిశోధనలు చేసేవారికి ఉన్నత విద్యామండలి తోడ్పాటు ఉంటుందన్నారు. మార్కెటింగ్ మేనేజ్మెంట్ పుస్తకం విడుదలతో విద్యను మరింత సుసంపన్నం చేయడం, భవిష్యత్ నాయకులను శక్తివంతం చేయడంలో అధ్యాపకుల అంకిత భావానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమానికి టీజీసీహెచ్‌ఈ వైస్ చైర్మన్ ఎస్ కె, మహమూద్, సెక్రటరీ, ప్రొఫెసర్, శ్రీరామ్ వెంకటేష్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, ఎంజేయూ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అలువాలరవి, పాలమూరు విశ్వవిద్యాలయం, రిజిస్ట్రార్ ప్రొ. డి. చెన్నప్ప, డైరెక్టర్, చైర్ పర్సన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్, జెఎన్టీయూహెచ్, డాక్టర్ సింధు, కాకతీయ యూనివర్సిటీ, డీన్ ప్రొ. పసునూరి అమరవేణి, డా. బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ, డీన్, ప్రొఫెసర్ ఆనంద్ పవార్ పాల్గొన్నారు.



శ్రేయస్ కాన్ఫిడెన్స్ అదుర్స్..

# పక్కన పెట్టొద్దు

**: జహీర్ ఖాన్**

**ముంబయి:** ఇంగ్లండ్‌తో తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ హాఫ్ సెంచరీలు సాధించారు. విరాట్ కోహ్లీకి మోకాలి వాపు కారణంగా తుది జట్టులోకి శ్రేయస్ వచ్చాడు. ఈ విషయాన్ని అతడే మ్యాచ్ అనంతరం వెల్లడించాడు. అద్భుతమైన హాఫ్ సెంచరీతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. శ్రేయస్ ఆత్మవిశ్వాసం అద్భుతమని.. తదుపరి మ్యాచుల్లోనూ ఇలాగే కొనసాగిస్తే బాగుంటుందని భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ వ్యాఖ్యానించాడు. రెండో వన్డే నాటికి విరాట్ సిద్ధమవుతాడని ఇప్పటికే వైస్ కెప్టెన్ గిల్ వెల్లడించిన సంగతి తెలిసిందే.

''ప్రతిఒక్కరూ శ్రేయస్ ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతున్నారు. కానీ, అతడు ఎదురుదాడి చేసిన తీరు అద్భుతం. అప్పటికే భారత్ రెండు వికెట్లను కోల్పోయి ఉంది. ఆ సమయంలో ఎవరైనా సరే కాస్త నెమ్మదిగా ఆడేందుకు ప్రయత్నిస్తారు. కానీ, శ్రేయస్ కాన్ఫిడెన్స్ స్థాయి అద్భుతంగా ఉండటంతో ప్రత్యర్థిపై దూకుడు ప్రదర్శించాడు. పిచ్ నుంచి బౌలర్లకు కాస్త సహకారం లభిస్తోంది. అలాంటప్పుడు లక్ష్య ఛేదన విషయంలో మేం వెనకడుగు వేసేదే లేదంటూ శ్రేయస్ ముందుకుసాగాడు. శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్ పార్టనర్‌షిప్ జట్టు విజయంలో కీలకం. అందుకే, మంచి ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను పక్కనపెట్టడం సరైంది కాదు'' అని జహీర్ వెల్లడించాడు.

**ఎలా పక్కన పెడతారు?: చోప్రా**

''శ్రేయస్ అయ్యర్ తన స్థానంపై చేసిన వ్యాఖ్యలను తలకెక్కించుకోవడానికి ప్రయత్నిస్తున్నా. కోహ్లీ ఫిట్‌గా లేకపోవడంతో శ్రేయస్‌కు అవకాశం వచ్చింది. అయితే, వన్డే ప్రపంచకప్‌లో నాలుగో స్థానంలో వచ్చి 500+ పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్ శ్రేయస్. అలాంటి ప్లేయర్‌ను ఎలా బెంచ్‌కే పరిమితం చేస్తారు? అతడు లేకపోతే ఎవరు సెకండ్ డౌన్‌లో వస్తారు? విరాట్ కోహ్లీ ఆడతాడా? లేకపోతే గిల్‌ను నాలుగో ప్లేస్‌లోకి పంపిస్తారా?'' అని భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా పోస్టు చేశాడు.

## అదే జరిగితే.. హార్దిక్ పాండ్యనే

# తదుపరి కెప్టెన్!



**ముంబయి:** ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో భారత తలపడుతోంది. ఆ తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగనుంది. రోహిత్‌కు డిప్యూటీగా శుభ్‌మన్ గిల్‌ను మేనేజ్‌మెంట్ ఎంపిక చేసింది. ఒకవేళ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియాకు సానుకూల ఫలితాలు రాకపోతే జట్టులో పెద్ద మార్పులు ఉంటాయని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్ కథనం ప్రకారం.. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు పరాభవం ఎదురైతే హార్దిక్‌ను వన్డేలకు కెప్టెన్‌గా నియమిస్తారని తెలుస్తోంది.

''ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌కు హార్దిక్ పాండ్యను వైస్ కెప్టెన్‌గా నియమించాలని ఉంది. కానీ, రోహిత్ శర్మ, అజిత్ అగార్కర్ మాత్రం శుభ్‌మన్ గిల్ వైపే మొగ్గు చూపారు. ఇక టీ-20ల్లో సూర్యకుమార్ యాదవ్‌కు కెప్టెన్సీ ఉంది. అతడి ఫామ్ ఇబ్బందికరంగా మారింది. దీంతో ఆ జట్టు పగ్గాలను కూడా హార్దిక్ కు అప్పగించే అవకాశం లేకపోలేదు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ ఫలితం పైనే సారథ్య బాధ్యతలు ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ మెగా టోర్నీ తర్వాత వన్డేలకు గుడ్‌బై చెప్పినా ఆశ్చర్యపోనక్కర్లేదు. గిల్ డిప్యూటీగా ఉన్నప్పటికీ.. హార్దిక్ మంచి ప్రదర్శన చేస్తే అతడికే కెప్టెన్సీ దక్కనుంది. హార్దిక్‌కు చాలా అన్యాయం జరిగిందనే భావన బీసీసీఐలోని పలువురితోపాటు గంభీర్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే పాండ్యను పరిమిత ఓవర్ల క్రికెట్‌కు కెప్టెన్‌గా నియమిస్తారు'' అని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

**గిల్‌ను తప్పించమని ఎందుకు అంటున్నారో..?: చోప్రా**

ఇంగ్లండ్‌తో తొలి వన్డేలో యశస్వి జైస్వాల్ విఫలం కాగా.. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా ఆడాడు. మాజీ క్రికెటర్లు సునీల్ గావస్కర్, హర్భజన్ సింగ్ తదితరులు మాత్రం గిల్ కంటే యశస్వికే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు. ఈక్రమంలో గిల్‌ను వద్దన్న పలువురు క్రికెట్ విశ్లేషకులపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా విమర్శలు గుప్పించాడు. ''శుభ్‌మన్ గిల్‌ను అసలు జట్టులోనే ఉంచొద్దని కొందరు చేసిన వ్యాఖ్యలు విన్నా. వారేం ఆలోచిస్తున్నారో అర్థంకావడం లేదు. అతడు పరుగులు చేస్తూనే ఉన్నాడు. గత రెండేళ్లలో న్యూజిలాండ్‌పై పరుగులు చేశాడు. ఇక ఆసీస్ పర్యటనలో ఐదు ఇన్నింగ్స్‌లే ఆడాడు. ఆ తర్వాత రంజీల్లోకి వచ్చాడు. సెంచరీ బాదాడు. అతడి ప్లేస్ గురించి ప్రశ్నించే అవసరమే లేదు'' అని చోప్రా వెల్లడించాడు.



## జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో

# భారత్‌కే ఆందోళన

**పాక్ కోచ్ ఆకిబ్**

**ముంబయి:** భారత ప్రధాన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై అనుమానాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇంగ్లండ్‌తో మూడో వన్డే నాటికి జట్టుతోపాటు చేరతాడని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానున్న నేపథ్యంలో భారత్‌కు బుమ్రా అత్యంత కీలకం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్‌తో కూడిన గ్రూప్‌లో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈక్రమంలో పాక్ తాత్కాలిక కోచ్ ఆకిబ్ జావెద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ''బుమ్రా ఫిట్‌నెస్ విషయంలో భారత్ కాస్త ఆందోళనలో ఉన్నట్లు అనిపిస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ప్రతి జట్టును తేలిగ్గా తీసుకోకూడదు. అత్యుత్తమమైన ఎనిమిది టీమ్‌లు తలపడనున్నాయి. జస్‌ప్రీత్ బుమ్రా వంటి బౌలర్ జట్టులో ఉంటే ఎవరికైనా ప్లస్ పాయింటే. మేం మాత్రం అతడిని ఎదుర్కొనేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలేమీ సిద్ధం చేసుకోలేదు'' అని వెల్లడించాడు.

**అదే మంచి ఎంపిక..**

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన జట్టుపై మాజీల నుంచి వచ్చిన విమర్శలను ఆకిబ్ కొట్టిపడేశాడు. ''ఏదో రెండు మ్యాచుల్లో ప్రదర్శన ఆధారంగానే జట్టులో మార్పు చేశామనడం సరికాదు. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందునుంచి అనుకున్న జట్టునే ఎంపిక చేశాం. గ్రూప్ స్టేజ్‌లో మూడు మ్యాచ్‌లు ఆడాల్సిఉంది. ఏడుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, నలుగురు బౌలర్లు. ఇందులోనే ఇద్దరు ఆల్‌రౌండర్లు ఉన్నారు. ఫహీమ్, ఖుష్దిల్ మంచి ఎంపిక. ఎందుకంటే ఉపఖండ పిచ్‌లపై రాణిస్తారనే నమ్మకం ఉంది'' అని వెల్లడించాడు.

## మార్చి ఒకటిన బీసీసీఐ ప్రత్యేక

# సర్వసభ్య సమావేశం!

**ముంబయి:** దేవ్‌జిత్ సైకియా కార్యదర్శిగా ఎన్నికైన తర్వాత.. ఆయన స్థానంలో కొత్త జాయింట్ సెక్రెటరీని నియమించేందుకు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు మార్చి 1న ముంబైలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం (SGM)ను ఏర్పాటు చేసింది. గత నెలలో అసోం క్రికెట్ అసోసియేషన్ కి చెందిన సైకియా కార్యదర్శిగా నియమించింది. డిసెంబర్ 1న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా జై షా బాధ్యతలు స్వీకరించిన విషయం విధితమే. ఎస్‌జీఎం కోసం రాష్ట్ర సంఘాలకు బీసీసీఐ పంపిన నోటీసులో ఏకైక ఎజెండా 'జాయింట్ సెక్రటరీ నియామకం'గా పేర్కొంది. మార్చి 1న మధ్యాహ్నం 12 గంటలకు ముంబయిలోని బీసీసీఐ ప్రధాన కార్యాలయంలో జాయింట్ సెక్రటరీ ఎన్నిక, నియామకం కోసం జరగనుంది ఎంజీఎం జరుగుతుందని బీసీసీఐ ఒక ప్రకటనలో పేర్కొంది.బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అభిషేక్ దాల్మియా (తూర్పు జోన్), ఢిల్లీ అండ్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ చీఫ్ రోహన్ జైట్లీ (నార్త్ జోన్), ముంబయి క్రికెట్ అసోసియేషన్ సంజయ్ నాయక్ (వెస్ట్ జోన్) పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. బీసీసీఐ కార్యదర్శి, కోశాధికారి మాదిరిగానే.. బోర్డు కొత్త జాయింట్ సెక్రటరీ కోసం ఎన్నికలు నిర్వహించరు. నిబంధనల ప్రకారం.. ఎస్‌ఎంజీని పిలవాల్సి ఉంటుంది. బీసీసీఐ గతంలో జనవరి 12న ఎస్‌టీఎంని పిలిచి.. కార్యదర్శిగా సైకియాను.. కోశాధికారిగా ప్రభతేజ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంది.



## ఛాంపియన్స్ ట్రోఫీ వరకు ప్రయోగాలు

# చేయాలనుకుంటున్నాం: రోహిత్

**ముంబయి:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ప్రత్యేకంగా ఏమీ చేయాలనుకోవడం లేదని.. ఇంగ్లాండ్‌తో తొలి వన్డే తరహాలోనే వీలైనంత వరకు ఎక్కువగా ప్రయోగాలు చేయాలనుకుంటున్నట్లు కెప్టెన్ రోహిత్ శర్మ పేర్కొన్నారు. 249 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా.. 3 వికెట్ల నష్టానికి 221 పరుగులు చేసింది. స్కోర్ 235 వరకే ఆరు వికెట్లు కోల్పోయింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా నాలుగు వికెట్ల తేడాతో గెలుపొంది సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. మ్యాచ్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ.. నిర్దిష్టమైన ప్రణాళిక ఏమీ లేదని.. జట్టుగా సాధ్యమైనంత వరకు సరైన పనులు చేస్తూనే ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నాడు. బౌలింగ్, బ్యాటింగ్ పరంగా సాధ్యమైన ప్రతిదాన్ని ప్రయత్నించాలనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ క్రమంలోనే చాలా వరకు విజయం సాధించామని.. చివరి వరకు వికెట్లను కోల్పోకూడదని అనుకుంటున్నట్లు చెప్పాడు. దాదాపు ఆరు నెలల తర్వాత జట్టు వన్డే మ్యాచ్ ఆడుతున్నందున.. భారత జట్టు ప్రదర్శన పట్ల తాను సంతృప్తి చెందానని కెప్టెన్ పేర్కొన్నారు. చాలాకాలం తర్వాత ఈ ఫార్మాట్‌లో ఆడుతున్నామని అందరికీ తెలుసునని.. తాను చాలా సంతోషంగా ఉన్నానని.. వీలైనంత త్వరగా తిరిగి జట్టుగా కలిసి ఏం చేయాలో అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని రోహిత్ తెలిపాడు. ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను రోహిత్ అభినందించాడు. అక్షర్ 47 బంతుల్లో 52 పరుగులు చేశాడు. ఇంగ్లాండ్‌లో ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్‌కు బౌలింగ్ చేసే స్పిన్నర్లు ఉన్నారు.. మైదానంలోనూ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ కావాలని కోరుకుంటున్నట్లు రోహిత్ పేర్కొన్నాడు. గత కొన్ని సంవత్సరాలుగా అక్షర్ మెరుగయ్యాడని చెప్పారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి మొదలుకాన్నది. దుబాయి వేదికగా టీమిండియా మ్యాచులు జరుగుతాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తలపడుతుంది. 23న పాకిస్థాన్‌తో ఆడుతుంది.



# మెప్పించని ఆర్‌బీఐ నిర్ణయాలు.. మూడో రోజూ సూచీలకు నష్టాలే!

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటి షేర్లలో అమ్మకాలు సూచీలను పడేశాయి. అందరూ ఊహించినట్లుగా వృద్ధికి ఊతం ఇచ్చేందుకు ఆర్‌బీఐ రెపోరేటును 25 బేసిస్ పాయింట్లను తగ్గించినప్పటికీ.. 'తటస్థ' వైఖరిని కొనసాగించడం, బ్యాంకుల్లో లిక్విడిటీని పెంచేందుకు ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. దీంతో వరుసగా మూడో రోజూ సూచీలు నష్టాల్లో కొనసాగాయి. నిఫ్టీ 23,600 దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 78,119.60 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 78,058.16) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభం నుంచి ఒడుదొడుకులు ఎదుర్కొంటూ వచ్చింది. ఇంట్రాడేలో 77,475.74 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 197.97 పాయింట్ల నష్టంతో 77,860.19 వద్ద ముగిసింది. నిఫ్టీ 43.40 పాయింట్ల నష్టంతో 23,559.95 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 15 పైసలు బలపడి 87.42 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అదానీ పోర్ట్స్, టీసీఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.93 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2,888 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.





# రివార్డు పాయింట్ల లాస్ పేరిట రూ.4 లక్షలకు టోపీ..

**లక్నో వాసికి సైబర్ మోసగాళ్ల బురిడీ..!**

**ముంబయి:** స్మార్ట్ ఫోన్లతోపాటు రోజురోజుకు అధునాతన టెక్నాలజీ వస్తున్నా కొద్దీ ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. సైబర్ మోసగాళ్లు. స్కామర్లు అమాయకులను బురిడీ కొట్టించి రూ.లక్షల్లో స్వాహా చేయడం నిత్య కృత్యంగా మారింది.ఉత్తరప్రదేశ్ రాష్ట్ర రాజధాని లక్నోలో దినకర్ శుక్లా అనే వ్యక్తికి సైబర్ మోసగాళ్లు ఓ లింక్ పంపారు. దాంతోపాటు మీ క్రెడిట్ కార్డుకు సంబంధించి రూ.9,240 విలువైన రివార్డు పాయింట్లు కోల్పోతున్నారని మెసేజ్ పెట్టారు. క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్లు పోగొట్టుకోవడం ఇష్టం లేని దినకర్ శుక్లా తన ఫోన్‌కు వచ్చిన లింక్ క్లిక్ చేశాడు.. క్రెడిట్ కార్డ్ నంబర్, వన్ టైం పాస్‌వర్డ్ (ఓటీపీ) నమోదు చేశాడు. ఆ తర్వాత కొద్ది సేపటికే ఆయన క్రెడిట్ కార్డ్ ఖాతా నుంచి రూ.3.38 లక్షలు, రూ.91,730 డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది.అప్పుడు గానీ తాను మోసపోయానని దినకర్ శుక్లాకు అర్థమైంది. వెంటనే సంబంధిత క్రెడిట్ కార్డ్ హెల్ప్‌లైన్ ఫోన్ నంబర్‌కి ఫోన్ చేశాడు. కానీ, తమ వద్ద ఆయన ఫోన్ లేదని, తామేం చేయలేమని బ్యాంకు అధికారులు తేల్చి చెప్పారు. సైబర్ మోసగాళ్లు ఫేక్ లింక్ ద్వారా ఆయన వ్యక్తిగత డిటెయిల్స్ మార్చేసే అవకాశం ఉందని తెలిపారు.కనుక గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెసేజ్‌లు, లింక్‌లను క్లిక్ చేయొద్దని, ఆచితూచి స్పందించాలని పోలీసులు, సైబర్ నిపుణులు చెబుతున్నారు. ఏదైనా మెసేజ్‌పై సందేహం రాగానే నిర్ధారించుకోవడానికి సంబంధిత క్రెడిట్ కార్డు జారీ చేసిన బ్యాంకు వెబ్‌సైట్‌కు వెళ్లి చెక్ చేసుకోవాలని చెబుతున్నారు. వ్యక్తిగత సమాచారం ప్రొటెక్షన్ కోసం బ్యాంకు ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథంటికేషన్ పెట్టుకోవాలని అంటున్నారు.



# ఆర్‌బీఐ కీలక నిర్ణయం.. బ్యాంకుల డొమైన్ ఇక బ్యాంక్.ఇన్

**ముంబయి:** ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఇక భారత బ్యాంకున్నీ బ్యాంక్.ఇన్ ఇంటర్నెట్ డొమైన్ కలిగి ఉండాలని సూచించింది. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలకైతే ఫిన్.ఇన్ డొమైన్ ఉండాలని పేర్కొంది. ద్వైపాక్షిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాల వెల్లడి సందర్భంగా ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈవిషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి బ్యాంక్.ఇన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని, ఆపై ఫిన్.ఇన్ రిజిస్ట్రేషన్లు స్వీకరిస్తామని చెప్పారు. డిజిటల్ చెల్లింపుల్లో మోసాలు పెరుగుతున్న వేళ.. బ్యాంకులు, ఆర్థిక సంస్థలపై నమ్మకాన్ని పెంచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు గవర్నర్ తెలిపారు. ఇందులోభాగంగానే బ్యాంకు డొమైన్లు ప్రత్యేకంగా ఉండాలన్న ఉద్దేశంతో బ్యాంక్.ఇన్ ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. అసలు డొమైన్‌ను పోలిన వెబ్‌సైట్లతో సైబర్ నేరగాళ్లు ఫిషింగ్ మోసాలకు పాల్పడుతున్న వేళ ఆర్‌బీఐ దీన్ని తీసుకొస్తుండడం గమనార్హం. ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ దీనికి రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తుంది.అలాగే, దేశంలో జారీ అయిన కార్డుల ద్వారా ఇతర దేశాల్లో జరిగే లావాదేవీలకు అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథంటికేషన్‌ను జోడించనున్నట్లు గవర్నర్ చెప్పారు. ఇతర దేశాల్లో మర్చంట్ ఉన్నప్పుడు సురక్షిత లావాదేవీలు నిర్వహించాలన్న ఉద్దేశంతో దీన్ని తీసుకొస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలతో కూడిన ముసాయిదాను విడుదల చేస్తామన్నారు. భాగస్వామ్య పక్షాల నుంచి అభిప్రాయాలు సేకరిస్తామని గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు.

## పెరిగిన ఓలా ఎలక్ట్రిక్ నష్టం..

# దెబ్బకొట్టిన సర్వీసుల సమస్య!

**ఢిల్లీ:** ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికంలో రూ.564 కోట్ల నికర నష్టం వచ్చినట్లు శుక్రవారం కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ప్రకటించిన రూ.376 కోట్ల నష్టంతో పోలిస్తే నష్టాలు మరింత పెరగడం గమనార్హం. పెరిగిన పోటీ కారణంగా ఆదాయాలు తగ్గుముఖం పట్టడం, సేవా లోపాలను సరిదిద్దేందుకు పెద్ద మొత్తంలో ఖర్చు చేయడం వంటివి ఇందుకు కారణమయ్యాయి. సమీక్షా త్రైమాసికంలో కార్యకలపాల ద్వారా వచ్చే ఆదాయం రూ.1296 కోట్ల నుంచి రూ.1045 కోట్లకు తగ్గినట్లు కంపెనీ తెలిపింది. అదే సమయంలో ఖర్చులు రూ.1505 కోట్ల నుంచి రూ.1597 కోట్లకు పెరిగినట్లు పేర్కొంది.



''పండగ సీజన్ కారణంగా అక్టోబర్‌లో మెరుగైన అమ్మకాలు నమోదు చేసినప్పటికీ.. ఈవీ మార్కెట్‌లో పెరిగిన పోటీ, సర్వీసు సమస్యలను అధిగమించడం, నెట్‌వర్క్‌ను మరింత విస్తరించడం వంటి మార్కెట్ వాటా, మార్జిన్లపై ప్రభావం చూపాయి'' అని కంపెనీ షేర్ హోల్డర్లకు రాసిన లేఖలో పేర్కొంది. ఓలా కస్టమర్ల నుంచి ఫిర్యాదుల పరిష్కారం, వారెంటీ ఖర్చుల కోసం రూ.110 కోట్లు ఖర్చు చేసినట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. టెక్నాలజీ ఆధునికీకరణ, జనరేషన్ 3 వాహనాలు తీసుకురావడం వల్ల వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఆయా ఖర్చులు తగ్గుముఖం పడతాయని ఆశాభావం వ్యక్తంచేసింది. అలాగే, ఉద్యోగుల హేతుబద్ధీకరణ కోసం వన్‌టైమ్ పేమెంట్ కింద రూ. 13 కోట్లు ఖర్చయినప్పటికీ.. ఉద్యోగులకయ్యే ఖర్చు దాదాపు 17 శాతం మేర తగ్గినట్లు కంపెనీ తెలిపింది. నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు మరింత వెచ్చించనున్నట్లు తెలిపింది.

# పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణకు సత్కారం



తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ పి భరత్ భూషణ్, సెక్రటరీ కేఎల్ దామోదర్ ప్రసాద్, కోశాధికారి తుమ్మల ప్రసన్న కుమార్ అలాగే తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ ప్రెసిడెంట్ కేఎల్ దామోదర్ ప్రసాద్, సెక్రటరీ తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ వల్లభనేని అనిల్ కుమార్, సెక్రటరీ కె అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ సెక్రెటరీ ఉమర్జీ అనురాధ, తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ ప్రెసిడెంట్ కే అమ్మిరాజు, చిత్రపురి హిల్స్ ప్రెసిడెంట్ & తెలుగు సినీ, టీవీ జూనియర్ ఆర్టిస్ట్స్ యూనియన్ సెక్రటరీ వల్లభనేని అనిల్ కుమార్, తెలుగు సినీ,టీవీ అవుట్ డోర్ యూనిట్ టెక్నిషన్స్ యూనియన్ సెక్రటరీ వి సురేష్, తెలుగు సినీ స్టంట్ డైరెక్టర్స్ & స్టంట్ ఆర్టిస్ట్స్ యూనియన్ కోశాధికారి రమేష్ రాజా, మొత్తం ఇండస్ట్రీ నుంచి 10 అసోసియేషన్స్ అండ్ యూనియన్స్ కలిసి నందమూరి బాలకృష్ణని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారు అంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తునట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాదు, సినీ పరిశ్రమకు, సేవా కార్యక్రమాలకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు.

పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ... "ఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది" అని అన్నారు.

# లైలాగా మారిన మాస్ కా దాస్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకుడు. షైన్‌స్క్రీన్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సినిమాలోని కొన్ని ఎపిసోడ్స్‌లో విశ్వక్‌సేన్ లైలా అనే లేడీ గెటప్‌లో కనిపించనున్నారు. దీంతో ఈ సినిమా ప్రేక్షకుల్లో ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేస్తున్నది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. బ్యూటీపార్లర్ నడుపుతున్న సోనూ మోడల్ ఓ ఎమ్మెల్యే హత్య కేసులో ఇరుక్కుంటాడు. దీంతో అతని మనుషులు సోనూను చంపేందుకు ప్రయత్నాలు చేస్తుంటారు. వారి బారి నుంచి రక్షించుకోవడానికి సోనూ లైలాగా లేడీ గెటప్‌లోకి మారిపోతాడు. ఈ నేపథ్యంలో ట్రైలర్ ఆసాంతం నవ్వుల్ని పంచింది. విశ్వక్‌సేన్ మాట్లాడుతూ 'లైలా మీ అందరిని తప్పకుండా నవ్విస్తుంది. లైలా గెటప్ వేసుకోవడానికే రెండు గంటల సమయం పట్టేది. ఈ సినిమాలోని 'అటక్ పటక్' అనే పాటను త్వరలో విడుదల చేయబోతున్నాం. ఆ పాటను నేనే రాశా' అన్నారు. ఆకాంక్షశర్మ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్నందించారు.

# ప్రధాని మోడీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ



అక్కినేని కుటుంబం శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీని కలిసింది. ప్రధానిని కలవడానికి నాగార్జున, అమల, కొత్త జంట నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంట్‌కు వెళ్లారు. ఈ భేటీలో వారు అక్కినేని బయోగ్రఫీ పై వస్తున్న పుస్తకం గురించి చర్చించినట్లు సమాచారం.

అటు, అక్కినేని కుటుంబం పార్లమెంట్ కు కూడా వెళ్లింది. వారు పార్లమెంటులో దిగిన ఫొటోలు బయటకు రావడంతో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా అవుతున్నాయి. ఇక ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఇటీవల దివంగత నటుడు అక్కినేని నాగేశ్వర రావు గురించి మాట్లాడిన విషయం తెలిసిందే. భారతీయ సినిమాకు ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా ప్రధాని కొనియాడారు. దాంతో అక్కినేని ఫ్యామిలీ సోషల్ మీడియా వేదికగా మోదీకి ధన్యవాదాలు తెలుపుతూ పోస్టులు పెట్టిన సంగతి తెలిసిందే.

# తండేల్‌పై శోభిత ఆసక్తికర పోస్ట్



అక్కినేని యంగ్ హీరో నాగచైతన్య నటించిన లేటెస్ట్ మూవీ తండేల్. చందు మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. నిజజీవిత సంఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. కార్తికేయ 2తో పాన్ ఇండియా రేంజ్ లో ఫేమస్ అయిన డైరెక్టర్ చందూ మొండేటి ఈ సినిమానుఆసక్తికరంగా తెరకెక్కించాడు. బన్నీ వాస్, అల్లు అరవింద్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మించారు. ఇప్పటికే అన్ని హంగులు, కార్యక్రమాలు పూర్తి చేసుకున్న తండేల్ ఫిబ్రవరి 07న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. విడుదలకు ముందు రిలీజైన పోస్టర్స్, సాంగ్స్, గ్లింప్స్, ట్రైలర్ అభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దాంతో ఈ సినిమా పక్కా హిట్ అని ఫ్యాన్స్ ఫిక్స్ అయ్యారు.

ఇక సినిమా విడుదలైన తర్వాత మంచి టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. సినిమా చుసిన ప్రేక్షకులకు సినిమాపై ప్రశంసలు కురిపిస్తున్నారు. ముఖ్యంగా నాగచైతన్య, సాయి పల్లవి కెమిస్ట్రీకి ఫిదా అవుతున్నారు. అలాగే సినిమాకు దేవీ శ్రీ ఇచ్చిన సంగీతం ఆడియన్స్ ను విశేషంగా ఆకట్టుకుంటుంది. ఇదిలా ఉంటే తాజగా తండేల్ సినిమా పై శోభిత ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది.

తండేల్ సినిమా టీంకు ఆల్ ది బెస్ట్ చెప్పిన శోభిత. తండేల్ మూవీపై చైతూ చాలా నెలల నుంచి దృష్టి పెట్టారు., సినిమా షూట్ చేస్తున్నన్ని రోజులు పాజిటివ్‌గా ఉన్నారని చెప్పింది శోభిత. ఫైనల్లీ గడ్డం షేవ్ చేస్తావు. మొదటిసారి నీ ముఖం దర్శనం అవుతుంది సామీ అంటూ పోస్ట్ చేసింది శోభిత. ఈ పోస్ట్ కు చైతన్య ఆసక్తికర రిప్లే ఇచ్చారు. శోభిత పోస్ట్ షేర్ చేస్తూ థాంక్యూ మై బుజ్జి తల్లి అంటూ హార్ట్ ఎమోజీని షేర్ చేశారు నాగ చైతన్య. ఈ పోస్ట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# పెళ్లి వద్దంటున్న తమన్



టాలీవుడ్ లో సంగీత దర్శకుడు తమన్ దూసుకుపోతున్నారు. స్టార్ హీరోలందరి సినిమాలకు సంగీతాన్ని అందిస్తూ ఫుల్ బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో లైఫ్ స్టైల్, స్ట్రెస్ గురించి మాట్లాడుతూ... ఈ తరం యువత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

పెళ్లిళ్ల గురించి తమన్ మాట్లాడుతూ... ఇప్పుడు అమ్మాయిలు ఇండిపెండెంట్ అయ్యారని చెప్పారు. అబ్బాయిలతో సమానంగా చదువుకుని, ఉద్యోగాలు చేసుకుంటున్నారని... మరొకరి మీద ఆధారపడి జీవించాలనుకోలేదని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం, ఇన్స్టా వాడకం ఎక్కువయిందని చెప్పారు. జనాల మైండ్ సెట్ మారిపోయిందని... కలిసి ఉండాలనే ఆలోచనా ధోరణి కూడా మారిపోయిందని అన్నారు. పెళ్లి చేసుకున్నా కొన్నాళ్లకే విడిపోతున్నారని చెప్పారు. అందుకే పెళ్లి చేసుకోవడం వేస్ట్ అని తాను చెబుతున్నానని అన్నారు. పెళ్లి గురించి ఎవరైనా తనను సలహా అడిగితే... పెళ్లి వద్దనే చెపుతానని తెలిపారు.

# అరెస్ట్ వారెంట్‌పై సోనూ సూద్ క్లారిటీ



**విశ్వంభర, హైదరాబాద్:** తనపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందంటూ వచ్చిన వార్తలపై నటుడు సోనూ సూద్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా క్లారిటీ ఇచ్చారు. ఆ వార్తలు పూర్తిగా అబద్ధమని ఆయన చెప్పారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఈ అంశాన్ని కావాలని సెన్సేషనలైజ్ చేస్తున్నారని సోనూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు సంబంధం లేని వేరే అంశంలో సాక్ష్యం చెప్పేందుకు కోర్టు తనను పిలిచినట్లు ఆయన క్లారిటీ ఇచ్చారు."నాకు ఎటువంటి సంబంధం లేని మూడవ పక్షానికి సంబంధించిన కేసులో న్యాయస్థానం నన్ను సాక్షిగా సమన్లు జారీ చేసింది. అందుకు మా న్యాయవాదులు స్పందించారు. ఈ కేసులో దేనికీ నేను బ్రాండ్ అంబాసిడర్‌ను కాదు. మాకు ఏ విధంగానూ సంబంధం లేదు. సెలబ్రిటీలు ఇలా అనవసర విషయాలకు లక్ష్యాలుగా మారడం విచారకరం. పబ్లిసిటీ కోసం నా పేరును వాడుతున్నారు. ఆ విషయంలో కఠిన చర్యలు తీసుకుంటాం" అని సోనూ సూద్ ట్వీట్ చేశారు. కాగా, మోసం కేసులో వాంగ్మూలం ఇచ్చేందుకు హాజరుకాక పోవడంతో సోనూ సూద్‌పై పంజాబ్‌లోని లుధియానా కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసిందంటూ వార్తలు వెలువడిన విషయం తెలిసిందే.

# పండ్లను ఇలా తింటే షుగర్ వస్తుందట జాగ్రత్త!




పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. శరీరానికి కావాల్సిన విటమిన్లు, పోషకాలు అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయని నిపుణులు చెబుతుంటారు. చాలా కారణాలతో పండ్లను తమ రోజూవారీ ఆహారంలో భాగం చేసుకుంటారు. మరి ఆ ప్రయోజనాలు అందాలంటే సరైన పద్ధతిలో తినాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎలా తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

కొంతమందికి నేరుగా పండ్లను తినడం ఇష్టం ఉండదు. అందుకోసమే చాలా మంది జ్యూస్ తయారు చేసుకుని తాగుతుంటారు. అయితే, ఇవి ఆరోగ్యకరమైనవిగా కనిపించినా.. జ్యూసుల వల్ల ఫైబర్‌తోపాటు విటమిన్లు, మినరల్స్, ఎంజైములు పోతాయని నిపుణులు అంటున్నారు. ఇంకా జ్యూస్ ఎక్కువగా తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు కూడా పెరుగుతాయని వెల్లడిస్తున్నారు. నేరుగా తినేప్పుడు లాలాజలంలో సహజ చక్కెరలను విచ్ఛిన్నం చేయడానికి సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు ఉంటాయని.. అందుకే చక్కెర స్థాయులు పెరగవని వివరిస్తున్నారు. ఇందుకోసమే రసాలుగా కాకుండా నేరుగా పండుగానే తీసుకుంటే మేలని చెబుతున్నారు.

మనలో చాలా మంది సమయం లేదని పండ్లను ముక్కలుగా కోసుకొని డబ్బాల్లో సర్దుకుంటారు. ఇంకా ఇంట్లో వాళ్లకీ స్నాక్స్ రూపంలో పెట్టి పంపిస్తుంటారు. ఇలా చేయడం ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని నిపుణులు అంటున్నారు. పండ్లను అప్పటికప్పుడు తినాలని.. ఎక్కువసేపు అలా వదిలేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయని వివరిస్తున్నారు. ముక్కల రంగు మారి రుచినీ కోల్పోతాయని.. అప్పుడు తిన్నా పెద్ద ప్రయోజనం లేదనే తెలిపారు.

కొంత మందికి భోజనం చేయగానే పండ్లను తినే అలవాటు ఉంటుంది. అదీ మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణప్రక్రియ పూర్తవడానికి ఎక్కువ ఆమ్లాలు అవసరమవుతాయని.. దీనివల్లా శరీరానికి పోషకాలు అందవని అంటున్నారు. కాబట్టి, భోజనం అయ్యాక కనీసం గంట తర్వాత కానీ పండు జోలికి వెళ్లొద్దని సూచిస్తున్నారు. కొందరికి పండ్లు అంటే ఇష్టం ఉండదు. మరికొందరేమో పండ్లను చూస్తే ఆగలేకపోతుంటారు. అయితే, ఎంత మంచివైనా సరే పండ్లను అతిగా తింటే ఆరోగ్యానికి చేటని నిపుణులు చెబుతున్నారు. పండ్లు ఎక్కువగా తినడం వల్ల గ్లూకోజ్, కెలోరీలు రక్తంలో నిండిపోయి అధిక బరువుకు దారితీయొచ్చని వివరిస్తున్నారు. కొన్నిసార్లు గ్యాస్, అజీర్తికీ కారణమవుతాయని.. కాబట్టి తక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.




Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com